RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

17వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సపుటి:17 | సంచిక:57 | ఎడిటర్. బి. వెంకటేశం | ఆదివారం,జూన్15,2025 | పేజీలు:12 వెల: రూ.5/-

## విమాన ప్రమాద ఘటనపై
# ఐదుగురితో కమిటీ

- వివిధ రంగాల నిపుణులతో ఉన్నతస్థాయి దర్యాప్తు
- బ్లాక్‌బాక్స్ విశ్లేషించాక అసలు విషయాలు గుర్తింపు
- భవిష్యత్‌లో ప్రమాదాలు జరక్కుండా లోతుగా అధ్యయనం
- కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

**న్యూఢిల్లీ, జూన్14 తెలంగాణ పత్రిక :** అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన దుర్ఘటనను పౌర విమానయాన శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమానయాన భద్రతపై శనివారం ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం దిల్లీలో మీడియాతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలిలో సహాయచర్యలు చేపట్టినట్లు తెలిపారు. గుజరాత్ ప్రభుత్వం, పౌరవిమానయాన శాఖ సంయుక్తంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే మంటలార్పి.. మృతదేహాలను అక్కడి నుంచి తరలించాం. దుర్ఘటనపై విచారణకు తక్షణమే ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశాం. అవసరమైతే మరికొంత మంది సభ్యులనూ బృందంలో చేరుస్తాం. శుక్రవారం సాయంత్రం ఘటనాస్థలిలో బ్లాక్స్‌బాక్స్ దొరికింది. దానిని విశ్లేషించిన తర్వాత ఏం జరిగిందనేది పూర్తిగా తెలుస్తుందని అన్నారు. అందులో ఏముందో తెలుసుకునేందుకు మేమూ ఆతృతగా ఎదురుచూస్తున్నాం. దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాల బాధను అర్థం చేసుకోగలను. నా తండ్రి కూడా ప్రమాదంలోనే మరణించారు.




ఆ బాధ నాక్కూడా తెలుసు. హోంశాఖ సెక్రెటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాం. ప్రత్యేక అధికారులతో, వివిధ

➢ మిగతా 2వ పేజిలో..

## బనకచర్ల దోపిడీని
# అడ్డుకోవడంలో విఫలం

- ముఖ్యమంత్రి, నీటిపారుదల మంత్రుల నిర్లక్ష్యం
- కేంద్రం చేయూతనిస్తుంటే ఎంపిలు ఏం చేస్తున్నారు
- నిలదీసిన మాజీమంత్రి హరీష్ రావు

**హైదరాబాద్, జూన్14 తెలంగాణ పత్రిక :** గోదావరి జలదోపిడీ జరుగుతుంటే ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లుగా ఉందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. దీనిని తక్షణమే అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. కృష్ణా జలాలను అక్రమంగా తరలించడానికి పోతిరెడ్డిపాడు ఎలా మారిందో.. గోదావరి జలాలను



➢ మిగతా 2వ పేజిలో..

## విమాన ప్రమాద బాధితులకు 25లక్షల తక్షణ సాయం

**న్యూఢిల్లీ,జూన్14తెలంగాణ పత్రిక :** విమాన ప్రమాద బాధితులకు ఎయిర్ ఇండియా సంస్థ తక్షణ ఆర్థిక సాయం ప్రకటించింది. మధ్యంతర సాయం కింద బాధితులకు రూ.25 లక్షలు ఇవ్వనున్నట్టు ప్రకటించింది. బాధితులకు గతంలో టాటా సన్స్ ప్రకటించిన రూ. కోటి ఆర్థిక సాయానికి ఇది అదనమని పేర్కొంది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఎయిర్ ఇండియా పోస్టు పెట్టింది. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు తాము అన్ని రకాలుగా అండగా ఉంటామని ఎయిర్ ఇండియా

➢ మిగతా 2వ పేజిలో..

## జగన్‌తో మిలాఖత్ అయి కృష్ణా జలాల దోపిడీ

- కృష్ణాజలాల వాటాను కేవలం 299 టిఎంసిలకే పరిమితం
- పదేళ్లలో దోచిపెట్టిన ఘనులు బిఆర్ఎస్ పాలకులు
- బనకచర్లపై మేము అప్రమత్తంగానే ఉన్నాం
- హరీష్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్,జూన్14 తెలంగాణ పత్రిక:** నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది ఆర్ఎస్ పార్టీనే అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కృష్ణానది వాటాను కేవలం 299 టిఎంసిలకే పరిమితం చేశారని.. బిఆర్ఎస్ హయాంలోనే



ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మీరెందుకు సంప్రదించలేదని ప్రశ్నించారు. ఎపి రోజూ 3 టిఎంసిలు మళ్లిస్తుంటే కెసిఆర్ చోద్యం చూశారని.. జగన్, కెసిఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని ఎపికి దోచిపెట్టారని పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం

## జి-7 సదస్సులో
# పాల్గొననున్న ప్రధాని మోడీ

**నేటినుంచి మూడ్రోజుల పాటు విదేశీ పర్యటన**

**న్యూఢిల్లీ, జూన్14 తెలంగాణ పత్రిక :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం నాడు మూడు దేశాల పర్యటనకు వెళ్తున్నారు. ఈనెల 15-16 తేదీల్లో సైప్రస్ లో పర్యటిస్తారు. 16-17 తేదీల్లో కెనడాలోని జీ-7 సదస్సులో పాల్గొంటారు. 18న క్రొయేషియా లో పర్యటిస్తారు. కేంద్ర విదేశాంగ శాఖ శనివారంనాడు ఈ వివరాలను వెల్లడించింది. ఎంఈఏ వివరాల ప్రకారం, సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడొలిడెస్ ఆహ్వానం మేరకు



ప్రధానమంత్రి మోదీ ఈనెల 15-16 తేదీల్లో

➢ మిగతా 2వ పేజిలో..

## శుభాంశు శుక్లా
# అంతరిక్ష యాత్రకు రెడీ

**19న స్పేస్ స్టేషన్‌కు ముహూర్తం ఖరారు**

**న్యూఢిల్లీ, జూన్14 తెలంగాణ పత్రిక :** ఇండియన్ ఆస్ట్రోనాట్ గ్రూపు కెప్టెన్ శుభాన్షు శుక్లా అంతరిక్ష ప్రయాణానికి ముహూర్తం ఖరారైంది. జూన్ 19వ తేదీన ఆయన అంతరిక్ష ప్రయాణం చేయనున్నారు. ఫాల్కన్ 9 రాకెట్‌లో ఇంటర్‌నేషనల్ స్పేస్ స్టేషన్‌కు వెళ్లనున్నారు. అక్కడే 14 రోజుల పాటు ఉండనున్నారు. ఈ రాకెట్ గత నెలలోనే అంతరిక్షంలోకి వెళ్లాల్సి




➢ మిగతా 2వ పేజిలో..

# మహిళలను కించపరిస్తే చర్యలు తప్పవు

- కూటమి ప్రభుత్వంపై జగన్ కుట్రలు
- శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా చర్యలు
- జగన్ కుట్రలను రాష్ట్రంలో సాగనివ్వబోం
- మీడియా సమావేశంలో హోంమంత్రి అనిత



**విజయవాడ, జూన్14 :** మహిళలను కించపరిచిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హోం మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. వైకాపా అధినేత జగన్.. కూటమి ప్రభుత్వంపై లేనిపోని విమర్శలు చేయిస్తున్నారని, బురద జల్లేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై ఆంధ్రప్రదేశ్ హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత మరోసారి నిప్పులు చెరిగారు. శనివారం అమరావతిలో ఏర్పాటు- చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఉన్నంత వరకూ వైఎస్ జగన్ ఆటలు సాగవని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు ఎలాగైనా విఘాతం కలిగించాలని చూసే జగన్ కుట్రలు రాష్ట్రంలో సాగనివ్వబోమని ఆమె హెచ్చరించారు. రాష్ట్రంలో

➢ మిగతా 2వ పేజిలో..

## కూర్మ గ్రామంలో అగ్నిప్రమాదంపై అనుమానాలు

- ఆ కోణంలోనూ దర్యాప్తు చేపడతాం
- అధికారులను ఆదేశించిన డిప్యూటి సిఎం పవన్



**అమరావతి, జూన్14 తెలంగాణ పత్రిక :** శ్రీకాకుళం జిల్లా కూర్మ గ్రామంలో అగ్నిప్రమాద ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్న తరుణంలో ఆ కోణంలోనూ దర్యాప్తు చేపట్టాలని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ప్రమాద ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఆధునిక హంగులు లేకుండా ఆధ్యాత్మిక చింతనతో జీవించేలా తీర్చిదిద్దుకున్న కూర్మ గ్రామం అగ్నికి ఆహుతి కావడం దురదృష్ట కరమన్నారు. అగ్నిప్రమాదంపై పోలీసులు లోతుగా విచారణ చేయాలని సంబంధిత

➢ మిగతా 2వ పేజిలో..

## 42శాతం బిసి రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు

- సామాజిక తెలంగాణ కోసం విద్యార్థులు పోరాడాలి
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్,జూన్14 తెలంగాణ పత్రిక:** బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తే ఊరుకోబోమని రేవంత్ సర్కారును ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. తెలంగాణ జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్‌లో పెద్ద సంఖ్యలో చేరారు. వారికి కండువా కప్పి తెలంగాణ జాగృతిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా



➢ మిగతా 2వ పేజిలో..

## ముగ్గురు మంత్రులకు
# ఛాంబర్ల కేటాయింపు

**త్వరలోనే అధికారిక విధుల్లోకి మంత్రులు**

**హైదరాబాద్, జూన్14తెలంగాణ పత్రిక :** తెలంగాణ మంత్రివర్గంలో కొత్తగా చేరిన మంత్రులకు సచివాలయంలో చాంబర్ల ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ జీఏడీ చాంబర్ల కేటాయింపుపై ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల మంత్రివర్గంలోకి తీసుకున్న అడ్లూరి లక్ష్మణ్‌కు సచివాలయ మొదటి అంతస్తులో 13, 14, 15, 16 నంబర్

➢ మిగతా 2వ పేజిలో..

# జి-7 సదస్సులో పాల్గొననున్న ప్రధాని మోడీ

మొదటిపేజీ తరువాయి.. ఆ దేశంలో అధికారిక పర్యటన జరుపుతారు. రెండు దశాబ్దాలుగా ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే ప్రథమం. అధ్యక్షుడు క్రిస్టోడౌలిడెస్‌తో చర్చల అనంతరం లిమాసోల్‌లో వ్యాపార దిగ్గజాలను ఉద్దేశించి మోదీ ప్రసంగిస్తారు. రెండు దేశాల మధ్య దౌపాక్షిక సంబంధాల పటిష్టతకు మోదీ పర్యటన దోహదం కానుంది. అనంతరం కెనడాకు మోదీ బయలుదేరి వెళ్తారు. కెనడా ప్రధాని మార్క్ కార్నే ఆహ్వానం మేరకు జూన్ 16-17 తేదీల్లో జరిగే జీ-7 సదస్సులో మోదీ పాల్గొంటారు. జీ-7 సదస్సులో మోదీ పాల్గొనడం వరుసగా ఇది ఆరోసారి. సదస్సు సందర్భంగా పలు దైపాక్షిక సమావేశాల్లోనూ ప్రధాని పాల్గొంటారు. ప్రధాని తన పర్యటన చివర్లో క్రొయేషియాలో పర్యటిస్తారు. క్రొయేషియా ప్రధాని ఆండ్రెజ్ ప్లెంకోవిక్ ఆహ్వానం మేరకు జూన్ 18న ఆ దేశంలో అధికారిక పర్యటన జరుపుతారు. క్రొయేషియాలో భారతదేశ ప్రధానమంత్రి ఒకరు పర్యటించనుండటం ఇదే మొదటిసారి. ద్వైపాక్షిక సంబంధాల్లో ప్రధాని పర్యటన ఒక మైలురాయి కానుంది. ప్రధాని ప్లెంకోవిక్, అధ్యక్షుడు జోరన్ మిలనోవిక్‌తో మోదీ సమావేశమవుతారు. యూరోపియన్ యూనియన్ భాగస్వాములతో మరింత పటిష్ట బంధాల గురించి చర్చిస్తారు.

# శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్రకు రెడీ

మొదటిపేజీ తరువాయి.. ఉండింది. అయితే, పలు కారణాల వల్ల ఐదుసార్లు ప్రయాణం వాయిదా పడింది. అన్ని అవరోధాలను దాటుకుని మరికొన్ని రోజుల్లో ఫాల్కన్ 9 అంతరిక్షంలోకి దూసుకెళ్లనుంది. ఫాల్కన్ 9 అంతరిక్ష ప్రయాణంపై ఇస్రో ఓ ప్రకటన విడుదల చేసింది. ఆ ప్రకటనలో.. 'ఫాల్కన్ 9లో లిక్విడ్ ఆక్సిజన్ లీకేజ్ సమస్య ఉందని గుర్తించాము. దాన్ని సరిచేశాము. జూన్ 19వ తేదీన ఫాల్కన్ అంతరిక్షంలోకి వెళ్లనుంది' అని పేర్కొంది. త్వరలో ఫాల్కన్ 9 రాకెట్‌లో అంతరిక్షంలోకి వెళుతున్న శుభాన్షు శుక్లాకు నాసా మాజీ ఆస్ట్రోనాట్ 64 ఏళ్ల డాక్టర్ విట్సన్ సాకారం అందిస్తున్నారు. డాక్టర్ విట్సన్‌కు 650 రోజులు అంతరిక్షంలో ఉన్న అనుభవం ఉంది. ఆమె శుభాన్షుకు సలహాలు, సూచనలు చేస్తున్నారు. ఒక వేళ శుభాన్షు విజయవంతంగా అంతరిక్షంలోకి వెళితే.. ఆయన పేరిట రికార్డు నెలకొననుంది. భారతదేశం నుంచి అంతరిక్ష ప్రయాణం చేసిన రెండో వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారు. 1984లో మొదటి సారి భారత్‌కు చెందిన రాకేష్ శర్మ అంతరిక్షంలోకి వెళ్లి వచ్చారు.

మొదటిపేజీ తరువాయి.. యంత్రాంగానికి సూచనలు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్న తరుణంలో ఆ కోణంలోనూ దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. కూర్మ గ్రామంలో ప్రస్తుత పరిస్థితిపై జిల్లా అధికారులతో మాట్లాడి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. సనాతన ధార్మిక జీవనం కోసం ఇస్కాన్ ఆధ్వర్యంలో ఈ గ్రామం ఏర్పాటైందని తెలిపారు. కూర్మ గ్రామవాసులు యాంత్రిక జీవన విధానాలకు భిన్నంగా మట్టి ఇళ్లల్లో ఉంటూ ప్రకృతి వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారన్నారు. వేద విద్యను అభ్యసించే చిన్నారులు సంస్కృతం, తెలుగు, హిందీ, ఆంగ్లం అనర్గళంగా మాట్లాడుతూ ఉంటారని అన్నారు. వర్తమాన కాలంలో విశిష్టంగా ఉన్న ఈ గ్రామం పునరుద్ధరణపై దృష్టి సారించాలని డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఇటీవల కూర్మ గ్రామంలోని ఆధ్యాత్మిక ప్రసంగాలు చేసే రాధాకృష్ణ మందిరంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో భక్తులు భయంతో పరుగులు తీశారు. ఈ ఘటనలో విలువైన గ్రంథాలు, పుస్తకాలు అగ్నికి ఆహుతయ్యాయి. దాదాపు రూ.50 లక్షల మేర ఆస్తినష్టం వాటిల్లినట్లు అంచనా. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీం రంగంలోకి దిగి పలు ఆధారాలను సేకరించాయి. గతంలోనూ దుండుగులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడ్డారని నిర్వాహకులు తెలిపారు.

# ముగ్గురు మంత్రులకు ఛాంబర్ల కేటాయింపు

మొదటిపేజీ తరువాయి.. గదులు కేటాయించగా, మంత్రి వివేక్ వెంకటస్వామికి రెండో అంతస్తులో 20, 21, 22 నంబర్ గదులు లభించాయి. వాకిటి శ్రీహరికి రెండో అంతస్తులోనే 26, 27, 28 నంబర్ గదులు కేటాయించారు. ఇప్పుడు చాంబర్లు కేటాయింపుతో వీరు త్వరలోనే తమ శాఖల అధికారిక బాధ్యతలను స్వీకరించనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే వారికి శాఖల కేటాయింపులు కూడా పూర్తయ్యాయి. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ అభివృద్ధి, గిరిజన, మైనారిటీ- సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారత వంటి సామాజిక రంగాలకు సంబంధించిన కీలక శాఖలు అప్పగించగా, వివేక్ వెంకటస్వామికి కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, మైనింగ్, జియాలజీ వంటి పారిశ్రామిక రంగాల శాఖలు లభించాయి. వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, క్రీడలు, యువజన సేవల శాఖలు కేటాయించారు. ఈ నేపథ్యంలో సచివాలయంలో వీరికి కేటాయించిన కొత్త కార్యాలయాలు త్వరలో బిజీగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. కొత్త మంత్రులతో కార్యాలయాల్లో కార్యకలాపాలు ఊపందుకునే అవకాశం ఉంది.

## కావ్యతో పెళ్లి వార్తల పుకార్లు

### ఖండించిన అనిరుధ్ రవిచందర్

**చెన్నై, జూన్14** : కావ్యా మారన్‌తో పెళ్లి అంటూ వస్తున్న పుకార్లను సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ ఖండించారు. ఇలాంటి వార్తలను ప్రచారం చేసే ముందు ఆలోచించాలని అన్నారు. అలాగే ఈ పుకార్లకు వెంటనే ముగింపు పలకాలని అన్నారు. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు సీఈవోగా వ్యవహరిస్తున్న కావ్యా మారన్‌తో అనిరుధ్ కొంతకాలంగా రిలేషన్‌షిప్‌లో ఉన్నారని, త్వరలోనే పెళ్లి చేసుకోనున్నారని కోలీవుడ్ మీడియాలో వార్తలు రావడం హాట్‌టాపిక్ అయింది. సామాజిక మాధ్యమాల్లోనూ చర్చ జరిగింది. వీటిపై అనిరుధ్ స్పందించారు. 'పెళ్లా..? రూమర్స్ ప్రచారం ఆపండి' అంటూ సోషల్ మీడియా వేదికగా ఆ వార్తలను ఖండించారు. కావ్య.. సన్ గ్రూప్ ఛైర్మన్ కళానిధి మారన్ కుమార్తె. ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో మైదానంలో తనదైన హావభావాలతో పాపులర్ అయ్యారు. కళానిధి మారన్ నిర్మించిన 'జైలర్', 'బీస్ట్', 'రాయన్' తదితర చిత్రాలకు అనిరుధ్ సంగీతం అందించారు.

# విమాన ప్రమాద ఘటనపై ఐదుగురితో కమిటీ

మొదటిపేజీ తరువాయి.. రంగాలకు చెందిన నిపుణులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేశాం. సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ సభ్యులు దోహదపడతారు. నిపుణుల విచారణ పూర్తయ్యాక తగిన సమయంలో మీడియాకు సమాచారమిస్తాం. రెండు నెలల్లోగా విచారణ పూర్తవుతుందని భావిస్తున్నాం. అంతేకాకుండా బోయింగ్ 787 సిరీస్‌ను తరచూ తనిఖీలు చేయాలని ఆదేశించాం అని రామ్మోహన్ నాయుడు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. విమాన ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు. గడిచిన రెండు రోజులు భారంగా గడిచిందని.. ప్రమాదంలో ఎవరైనా చనిపోతే ఆ కుటు-ంబం అనుభవించే బాధ తనకు ప్రత్యేకంగా తెలుసన్నారు. విమాన ప్రమాదం జరిగిన వెంటనే నేను సంఘటనా స్థలానికి చేరుకుని చర్యలు చేపట్టాం. ప్రమాదం స్థలాన్ని పరిశీలించాను. గుజరాత్ ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టింది. పౌర విమానయాన శాఖ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుందన్నారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెడికల్, ఫోరెన్సిక్, టీమ్‌లతో పాటు ఐదుగురితో ఏఐబీ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. బ్లాక్ బాక్స్‌ను ఇప్పటికే స్వాధీనం చేసుకున్నామని... అందులో ఉన్న సమాచారం కీలకంగా మారనుందని తెలిపారు. బ్లాక్ బాక్స్‌లో ఉన్న సమాచారం రానున్న రోజుల్లో కీలకమని చెప్పుకొచ్చారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి చైర్మన్ నేతృత్వంలో కమిటీ-వేసినట్లు- తెలిపారు. హోంశాఖ కార్యదర్శి, సివిల్ ఏవియేషన్ సెక్రటరీ, గుజరాత్ అధికారులు, పోలీసు కమిషనర్ అహ్మదాబాద్, స్పెషల్ డైరెక్టర్ ఐబీని ఈ కమిటీలో నియమించినట్లు చెప్పారు. విమానాశ్రయం నుంచి 2 కి.మీ దూరం వెళ్లిన తర్వాత.. 650 అడుగుల ఎత్తులో ఉన్నప్పుడే విమానం కూలిపోయినట్లు- పౌరవిమానయాన శాఖ కార్యదర్శి తెలిపారు. అహ్మదాబాద్ ఏటీసీకి పైలట్ మేడే కాల్ ఇచ్చారు. విమాన సిబ్బందిని ఏటీసీ సంప్రదించినా స్పందన రాలేదు. ప్రమాదం జరిగిన వెంటనే సహాయబృందాలు ఘటనాస్థలికి చేరాయి. రెండు గంటల్లో ఉన్నతాధికారుల బృందమంతా ఘటనాస్థలికి చేరుకుంది. గుజరాత్ ప్రభుత్వం తక్షణమే స్పందించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించింది.సాయంత్రం 6 గంటలయ్యేసరికి అగ్నిమాపక శాఖ మంటలార్పేసింది. ఎస్‌వోపీ ప్రకారం.. తక్షణమే విచారణకు ఆదేశాలు ఇచ్చాం అని ఆయన వివరించారు. అహ్మదాబాద్‌లో ఈనెల 12న జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటన యవత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ప్రమాదంలో మొత్తం 241 మంది ప్రాణాలు కోల్పోగా.. ఒక్కరు మాత్రం మృత్యుంజయుడిగా నిలిచాడు.

# మహిళలను కించపరిస్తే చర్యలు తప్పవు

మొదటిపేజీ తరువాయి.. మహిళలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని వివరించారు. దీనిని ఎవ్వరు విఘాతం కలిగించాలని చూసినా ఉపేక్షించేది లేదని ఆమె హెచ్చరించారు. మహిళల్ని అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయాలనుకుంటున్న జగన్‌కు సిగ్గనిపించట్లేదా? అంటూ ఆమె సందేహం వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లా పొదిలిలో పోలీసులు తిరిగి ఎదురు రాళ్ల దాడి చేసి ఉంటే వైఎస్ జగన్ చుట్టూ ఎంత మంది మిగిలే వారో గుర్తుపెట్టుకోవాలంటూ వైసీపీ నేతలకు మంత్రి అనిత సూచించారు. కేజీ పొగాకు ధర కూడా తెలియకుండా రైతుల పరామర్శకు వెళ్లిన జగన్ మానసిక పరిస్థితి అర్థం చేసుకోవచ్చంటూ ఈ సందర్భంగా ఆమె వ్యంగ్యంగా పేర్కొన్నారు. పులివెందులకు మాత్రమే పరిమితమైన ఎమ్మెల్యేగా గుర్తుపెట్టుకోవాలంటూ వైఎస్ జగన్‌కు ఈ సందర్భంగా ఆమె సూచించారు. కూటమి ప్రభుత్వంలో మహిళలు, తల్లులు సంతోషంగా ఉండటాన్ని వైసీపీ జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు. ప్రతిపక్ష హోదా కూడా లేని ఓ విపక్ష పార్టీ కడుపు మంట చూస్తే నవ్వొస్తుందని ఎద్దేవా చేశారు. అమరావతి గురించి కొందరు వెధవలు చేసిన వ్యాఖ్యల్ని జగన్ సమర్ధించటం సిగ్గుచేటు అంటు వ్యాఖ్యానించారు. సాక్షి జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు నిర్దోషి అంటూ సుప్రీంకోర్టు ఎక్కడా నిర్ధారించలేదని గుర్తు చేశారు. ఎలాంటి టీవీ డిబేట్లు నిర్వహించ కూడదని కొమ్మినేనికి సుప్రీంకోర్టు షరతులతో కూడిన బెయిల్ మాత్రమే మంజూరు చేసిందని సోదాహరణగా మంత్రి వంగలపూడి అనిత వివరించారు. వైఎస్ జగన్, వైఎస్ భారతీతో క్షమాపణలు చెప్పించడానికి సమావేశం పెట్టుకోవాలంటూ వైసీపీ నేతలకు మంత్రి అనిత హితవు పలికారు. సాటి మహిళల్ని కించపరిస్తే ఆ అంశాన్ని సమర్ధించుకోవడానికి వైసీపీ మహిళా నేతలు సమావేశం పెట్టుకోవడాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. పులివెందుల ఎమ్మెల్యేగా కూడా మిగలని పరిస్థితిని వైఎస్ జగన్ తెచ్చుకుంటు-న్నాడని జోస్యం చెప్పారు. తల్లికి వందనం నిధులపై లోకేష్ విసిరిన ఛాలెంజ్ స్వీకరించే దమ్ము ఒక్కరికి కూడా లేకపోయిందంటూ వైసీపీ నేతలపై మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన శక్తి యాప్‌కు, గత ప్రభుత్వం తెచ్చిన బూటకపు దిశ యాప్‌కు పొంతనే లేదన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అభివృద్ధిని అడ్డుకోవచ్చనే కుట్రతో జగన్ కిందా మీద పడుతున్నారని విమర్శించారు. జగన్ రాజకీయ ముసుగులో ఉన్న నేరస్థుడు కాబట్టే రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేక పోతున్నాడన్నారు. పోలీసులు మీద రాళ్లు విసిరితే మాకు బీపీలు రావా? అని ప్రశ్నించారు. మాకు బీపీలు వచ్చినా, చేసిన అవమానాలకు కడుపు మండినా సంయమనం పాటిస్తున్నామని మంత్రి వంగలపూడి అనిత గుర్తు చేశారు. డైవర్షన్ పాలిటిక్స్‌ను జగన్ పే-టె-ంట్ తీసుకున్నాడని ఎద్దేవా చేశారు. జగన్ తన నియోజకవర్గానికి వస్తే ఐదుగురు పిల్లల ఉన్న తల్లులకు తల్లికి వందనం పడిన వారిని చూపిస్తానని చెప్పారు. డీఎస్సీ నిలుపుదల చేయటానికి సుప్రీంకోర్టు వరకూ వెళ్లి కుట్రలు చేయలేదా? అంటూ వైసీపీ నేతలపై ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు చోట్లు- భారీగా గంజాయి పట్టు-కున్నాం. జగన్ ఎప్పుడూ మహిళలను అడ్డం పెట్టుకునే రాజకీయాలు చేస్తారు. ఆయన నడుపుతున్న ఛానెల్‌లో మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేస్తే.. ఎలాంటి చర్యలు తీసుకున్నారు? సాటి మహిళలపై అసభ్య వాఖ్యలు చేసిన వారికి.. వైకాపాలోని మహిళా నేతలు అండగా ఉంటారా? చివరికి 'తల్లికి వందనం' పైనా రాజకీయం చేస్తున్నారు. కేవలం ఒకరికి మాత్రమే కాకుండా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ 'తల్లికి వందనం' ఇస్తున్నాం. గతంలో మాదిరిగానే రూ.2 వేలు పాఠశాల నిర్వహణకు కేటాయిస్తే .. నిధులు దుర్వినియోగం చేశారని రాద్ధాంతం చేస్తున్నారు. తల్లికి వందనం నిధులపై లోకేశ్ విసిరిన ఛాలెంజ్ స్వీకరించే దమ్ములేదా? మేం తెచ్చిన శక్తి యాప్‌కు, గత ప్రభుత్వం తెచ్చిన దిశ యాప్‌కు పొంతనే లేదు. రాష్ట్రంలో అభివృద్ధిని చూసి జగన్ ఓర్వలేక పోతున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించి అభివృద్ధిని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారు. పోలీసుల మీద రాళ్లు విసిరితే మాకు బీపీలు రావా? డైవర్షన్ పాలిటిక్స్‌కు జగన్ పేటెంట్ తీసుకున్నారు. డీఎస్సీ ఆపేందుకు సుప్రీంకోర్టుకు వెళ్లి కుట్రలు చేయలేదా అని హోం మంత్రి ప్రశ్నించారు.

# బనకచర్ల దోపిడీని అడ్డుకోవడంలో విఫలం

మొదటిపేజీ తరువాయి.. తరలించుకుపోవడానికి బనకచర్ల అలా ఉపయోగపడుతుందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై హరీశ్‌రావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తుంటే తెలంగాణ సీఎం, నీటిపారుదలశాఖ మంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టు ఏపీ ప్రభుత్వం నిర్మిస్తుంటే.. మన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంది. ఇప్పటికైనా కళ్లు తెరవండి. ఇంకా ఎక్కువ నష్టం జరగక ముందే గోదావరి-బనకచర్లను అడ్డుకోండి. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ఏ పోరాటానికైనా మేం మద్దతిస్తాం. మీరు ముందుకు రాకపోతే భారాస పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హరీశ్‌రావు తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఈ నెలాఖరుకు టెండర్లు పిలిచేందుకు సన్నద్ధమవుతుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిద్రపోతోంది. ఇరిగేషన్ శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉత్తుత్తి మాటలు మాట్లాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం పెట్టడానికి రావట్లేదు. కేటీఆర్, ప్రతిపక్ష నేతలపై ఎలా కేసులు పెట్టాలనే దానిపైనే ప్రభుత్వానికి ధ్యాస తప్ప మరోటి లేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. గత రెండు కేంద్ర బడ్జెట్లు చూస్తే ఆంధ్రప్రదేశ్‌కు నిధుల వరద.. తెలంగాణకు గుండు సున్నా. నిధులు ఆంధ్రాకే, నదులు ఆంధ్రాకే.. తెలంగాణకు సున్నా.. ఇదీ దిల్లీ పాలకుల వైఖరి అని విమర్శలు చేశారు. నిధుల్లో, నదుల్లో తెలంగాణకు అన్యాయం జరిగినా ఈ రాష్ట్రంలో ఉన్న 8మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది భాజపా ఎంపీలు నోరు విప్పడం లేదు. రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రుల నుంచి ఎలాంటి స్పందన లేదు. గోదావరి- బనకచర్లకు కేంద్రంలోని భాజపా ప్రభుత్వం నిధులు ఇచ్చి సహకరిస్తోంది. తెలంగాణ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే హక్కు మీకు ఎవరు ఇచ్చారు. 2 టీ-ఎంసీల బాబ్లీ నీటి కోసం చంద్రబాబు 2008లో పెద్ద పోరాటం చేశారు. 200 టీఎంసీలతో అక్రమ ప్రాజెక్టు కడుతుంటే తెలంగాణ ప్రభుత్వం ఎంత పోరాటం చేయాలి. రాజకీయాల కంటే రాష్ట్ర భవిష్యత్తే భారాసకు ముఖ్యం అన్నారు.

# జగన్‌తో మిలాఖత్ అయి కృష్ణా జలాల దోపిడీ

మొదటిపేజీ తరువాయి.. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన ఆరోపణలను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తోసిపుచ్చారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నాం. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశాను. ఆ ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపాను. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మౌనం వహించలేదు. చట్టపరంగా ముందుకెళు_న్నాం. హరీశ్‌రావు వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని మండిపడ్డారు. నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది బీఆర్ఎస్సేనని ఆరోపించారు. పదేళ్ల పాలనా కాలంలో కృష్ణానది వాటాను కేవలం 299 టీఎంసీలకే పరిమితం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మీరెందుకు సంప్రదించలేదు. ఏపీ..రోజూ 3 టీఎంసీలు మళ్లిస్తోంటే కేసీఆర్ చోద్యం చూశారు. జగన్, కేసీఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని ఏపీకి దోచిపెట్టారని ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఇవన్నీ కప్పిపుచ్చి బనకచర్ల ప్రాజెక్టు గురించి బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు చేసిన ఆరోపణలను చేయడాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తోసిపుచ్చారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నామని ఆయన అన్నారు. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశానని.. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపినట్లు- పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మౌనం వహించలేదని.. ప్రాజెక్టుపై చట్టపరంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. ఈ విషయంలో హరీశ్‌రావు వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని ఉత్తమ్ మండిపడ్డారు.

# 42శాతం బిసి రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి.. ఆమె మాట్లాడుతూ.. సామాజిక తెలంగాణ సాధనకు విద్యార్థి లోకం కదిలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు ముందు వరుసలో ఉండి కొట్లాడారని.. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించారన్నారు. అదే స్ఫూర్తితో సామాజిక తెలంగాణ సాధన ఉద్యమంలో విద్యార్థులు ముందు వరుసలో ఉండాలని.. సామాజిక తెలంగాణను సాధించడానికి విద్యార్థులు నడుం బిగించాలన్నారు. బీసీ బిల్లులు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండగానే.. స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలన్న ఆలోచన సరికాదన్నారు. బీసీలకు 42 రిజర్వేషన్లకు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కర్నాటకలో కులగణన ఎలా చేయాలో అక్కడి సీఎం సిద్దరామయ్యకు నేర్పించానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నారని.. సీఎం ఈ ప్రకటన చేసిన గంట సేపటికే కాంగ్రెస్ అధికారికంగా ఒక ఫొటో విడుదల చేసిందని.. ఆ ఫొటోలో రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, సిద్ధరామయ్య, డీకే శివకుమార్ ఉన్నారని.. రేవంత్ రెడ్డి మాత్రం లేరన్నారు. దీన్ని బట్టే రేవంత్ రెడ్డి ఎన్ని అబద్దాలు ఆడుతున్నారో అర్థమవుతుందన్నారు. రాహుల్ గాంధీ దర్శనం లేక సీఎం రేవంత్ రెడ్డి విలవిలలాడు తున్నారని.. దర్శనాల సంగతి పక్కనబెట్టి ప్రజా సమస్యలపై సీఎం దృష్టిపెట్టాలని సూచించారు.

ఆర్ఎస్ఎస్ స్కూల్, టీడీపీ కాలేజీలో చదువుకున్నానని.. జాబ్ కాంగ్రెస్ లో చేస్తున్నానని సీఎం అన్నారని.. చేస్తున్న జాబ్‌లో కూడా రేవంత్ రెడ్డికి పాస్ మార్కులు రావడం లేదని ఎద్దేవా చేశారు. ఢిల్లీకి వెళ్లడంలో రేవంత్ రెడ్డి హాఫ్ సెంచరీ చేశారని.. కనీసం మంత్రివర్గాన్ని కూర్పు చేసుకోలేని సీఎం రేవంత్ రెడ్డి అని.. ఇంత అసమర్థ, బలహీన ముఖ్యమంత్రిని గతంలో ఎప్పుడూ చూడలేదని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో చివరి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి కూడా ఇంత బలహీనంగా లేకుండేనని.. తెలంగాణ ఆత్మగౌరవాన్ని రేవంత్ రెడ్డి ఢిల్లీలో తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలు, విద్యారంగ పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని.. దాదాపు రూ.8వేల కోట్ల మేర ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలు ఉన్నాయని.. తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. విద్య భరోసా కార్డులు పంపిణీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని విస్మరిస్తోందని.. తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం మెరుపులా పనిచేయాలని సూచించారు.

# విమాన ప్రమాద బాధితులకు 25లక్షల తక్షణ సాయం

మొదటిపేజీ తరువాయి.. పేర్కొంది. బాధిత కుటుంబాలకు సాయం కోసం క్షేత్రస్థాయిలో తమ బృందాలు కృషి చేస్తున్నాయని తెలిపింది. ఇందులో భాగంగానే మధ్యంతర ఆర్థిక సాయం ప్రకటించినట్టు- వెల్లడించింది. ప్రమాద ఘటన తమను ఎంతో కలచివేసిందని పేర్కొంది.

## ఈనెల 15 ఆదివారం కలుగొట్లకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రాక

**ఉండవెల్లి/కలుగొట్ల (తెలంగాణ పత్రిక) జూన్, 14**

జోగులాంబ గద్వాల జిల్లా, ఉండవెల్లి మండలం,కలుగొట్ల గ్రామానికి ఈనెల 15న మందకృష్ణ మాదిగ కనుగొట్ల గ్రామంలో మహాత్మ జ్యోతి జ్యోతిరావు పూలే మరియు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా వచ్చుచున్నారు. ఇట్టి కార్యక్రమానికి జోగులాంబ గద్వాల జిల్లాలోని ఎమ్మార్పీఎస్,దాని అనుబంధ సంఘాల నాయకులు మరియు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. ఉద్యమాభివందనాలతో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి

## ఆరోగ్యమే మహాభాగ్యం మున్సిపల్ అధ్యక్షురాలు శైలజ హరినాథ్

**మేడ్చల్ జూన్ 14(తెలంగాణ పత్రిక):-**

ఇంటింటికి, గడపగడపకు యోగ కార్యక్రమంలో భాగంగా శనివారం మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు గిర్మాపూర్ ప్రభుత్వ పాఠశాలలో మున్సిపల్ అధ్యక్షురాలు శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో యోగ శిక్షణ కార్యక్రమం చేపట్టడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా శైలజ హరినాథ్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని మన పూర్వికుల మాటను ఆదర్శంగా తీసుకుని ఇంటింటికి, గడపగడపకు యోగ కార్యక్రమాన్ని బిజెపి ప్రభుత్వం ప్రవేశ పెట్టడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం- పాలనలో దేశ ప్రజల దృష్టిని ఆరోగ్యం వైపు నడిపిస్తున్నారని ప్రజల సంక్షేమం కోసం గిర్మాపూర్ యోగా గురువు లతో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ అధ్యక్షుడు కొండం ఆంజనేయులు, బీజేపీ నాయకులు, మల్లారెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..





## తస్మో ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ గా సాయికుమార్




**మేడ్చల్ జూన్ 14(తెలంగాణ పత్రిక)**

ద ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ గా గడ్డమీది సాయి కుమార్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా సినీ హీరో కరాటే లెజెండ్ సుమన్, తస్మో ఇండియా అధ్యక్షులు కంటే సత్య శంకర్ చేతుల మీదుగా సర్టిఫికెట్ తీసుకున్నారు. ఈ సందర్భంగా గడ్డమీద సాయి కుమార్ మాట్లాడుతూ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నన్ను ఎన్నుకొని నాపై పెట్టినటువంటి ఈ బాధ్యతను పూర్తి న్యాయం చేస్తానని తెలిపారు.తస్మో ఇండియా వ్యాప్తంగా డెవలప్మెంట్ చేస్తూ ముందుకు తీసుకెళ్తానని పేర్కొన్నారు. ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి రావడానికి సహకరించినటువంటి తస్మో సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానన్నా రు.

## వీణవంక అంగట్లో ఆగని ఇసుక లారీల రాకపోకలు..

**వీణవంక ప్రతినిధి, జూన్ 14( తెలంగాణ పత్రిక)**





వీణవంక మండల కేంద్రంలో శుక్రవారం అంగట్లో ఇసుక లారీల రాకపోకలు ఇష్ట రాజ్యాంగ మారాయి. సాయంత్రం సమయాన, ఒకవైపు అంగడి సాగుతుండగా, మరోవైపు ఇసుక లారీలు ఇష్టారాజంగా రావడంతో వినియోదారులు, వ్యాపారస్తులు భయభ్రాంతులకు గురయ్యారు. ప్రతి శుక్రవారం ఇష్టారాజ్యంగా ఇసుక లారీల రాకపోకలతో వీణవంక గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు, వినియోగదారులు నిత్యం భయపడి ప్రయాణించాల్సి వస్తుందని, జిల్లా అధికారులు, మండలాధికారులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న, ఇసుక లారీలను అంగడి సమయంలో నియంత్రించడం లేదని, ఇప్పటికైనా ప్రజా ప్రతినిధుల, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని శుక్రవారం అంగడి సమయంలో ఇసుక లారీల రూట్ మార్చాలని, లేదంటే నియంత్రించాలని, వ్యాపారస్తులు, వినియోగదారులు, వీణవంక గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## సామ్రాజ్యవాదంపై పోరాటమే చే గువేరా నిజమైన నివాళులు

### ఘనంగా చేగువేరా జయంతి నిర్వహించడం డివైఎఫ్ఐ సంగారెడ్డి కాంసెన్సీ

**(తెలంగాణ పత్రిక )జూన్ 14**



ఈరోజు సదాశివపేట ఆఫీసులో చేగువేరా జయంతిని నిర్వహించడం జరిగింది అనంతరం ఆయన చిత్రమాలకు పూల మాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా DYFI సంగారెడ్డిజిల్లాకార్యదర్శిఅనిల్ మాట్లాడుతూ నేడు ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది యువత ధరిస్తున్న టీషర్టులు, టోపీలపై మెరిసే చిత్రం చే గువేరాది. ఆయన జీవిత విశేషాలను, సిద్ధాంతాలను, ఆచరణను యువతరం తప్పక తెలుసుకోవాలి. ఆయన జీవితం, బోధనలు నేటి తరానికి కూడా నిరంతరం స్ఫూర్తినిస్తూనే ఉంటాయి. ఎర్నెస్టో చే గువేరా అంతర్జాతీయవాది. గొప్ప మానవతావాది. జీవితపు చివరి క్షణం వరకూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతూనే ఉన్నారు. ‘చే’ జీవితం అంటేనే సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం. క్యూబా విప్లవోద్యమ నేత ఆయన. 1928లో అర్జెంటీనా దేశంలో ఎర్నెస్టో గువేరా డీలాసెర్నా జన్మించారు. ఆ దేశస్తులు ముద్దుగా పిలిచే ‘చే’ పేరు ఆయనకు స్థిరపడింది.లాటిన్ అమెరికా దేశాల్లో అమెరికా పాలకులు ప్రజాస్వామ్యాన్ని మంటగలిపి నియంతలను ప్రోత్సహించడం, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలైనా తన చెప్పుచేతల్లో ఉండలేదని వాటిని కూలదోయడం సర్వ సాధారణంగా మారింది. అమెరికా పాలకులు ప్రజల మూలుగలను పీల్చిపిప్పిచేసి, ఆ దేశాల్లోని వనరులను దోచుకుని, వారి సామాజిక జీవితాన్ని కొల్లగొట్టారు. రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం ప్రపంచవ్యాప్తంగా స్వేచ్ఛాస్వాతంత్ర్యాల కోసం వలస దేశాల్లో తిరుగుబాట్లు, విప్లవాలు ఎగిసిపడి సామ్రాజ్యవాదులను ఆత్మరక్షణలోకి నెట్టివేస్తున్న కాలం అది.చే గువేరా 1953లో వైద్య విద్యను పూర్తిచేశారు. ఆస్తమా పేషెంట్ అయిన ‘చే’ మొదటి నుంచీ డాక్టర్ కావాలనీ, ఆ రంగంలో గొప్ప పరిశోధకునిగా కృషిచేసి మానవాళికి మహోపకారం చేసే ఆవిష్కరణలను కనుగొనాలని కలలుగన్నారు. లాటిన్ అమెరికా దేశాలన్నీ పర్యటించారు. అమెరికా గూఢచారి సంస్థ (సిఐఎ) గ్వాటెమాలా ప్రభుత్వాన్ని కుట్రతో కూలదోయడాన్ని ఆ దేశంలో ప్రత్యక్షంగా చూశారు. అక్కడి నుంచి మెక్సికో సిటీ వెళ్ళారు. జైలు నుంచి విడుదలై అక్కడకు చేరుకున్న ఫైడల్ కాస్ట్రోను కలుసుకున్నారు. మార్క్సిజం అధ్యయనం చేయడం ప్రారంభించారు. అర్థశాస్త్ర విద్యార్థిని హిల్డాగాడియాను వివాహమాడారు.’ప్రపంచంలో ఎక్కడ, ఎవ్వరికి అన్యాయం జరిగినా తీవ్రంగా ప్రతిస్పందించగలగాలి. ఒక విప్లవకారుడికి ఉండాల్సిన కనీస లక్షణం ఇది’ అని చే ప్రకటించారు.బాటిస్టా నియంత పరిపాలనకు వ్యతిరేకంగా క్యూబా విప్లవోద్యమానికి నాయకత్వం వహించిన ఫైడల్ కాస్ట్రోకు చే గువేరా, రావుల్ కాస్ట్రో ప్రధాన సహచరులు. 1959 జనవరి 1న క్యూబా విప్లవం విజయవంతమైంది. ఫైడల్ కాస్ట్రో నాయకత్వాన ఏర్పడిన విప్లవ ప్రభుత్వంలో ‘చే’ పలు కీలక బాధ్యతలు నిర్వహించారు. క్యూబా ప్రభుత్వం తరఫున ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించారు. సోవియట్, చైనా, భారత్, ఆఫ్రికా దేశాలలో పర్యటించారు. జాతీయ బ్యాంకు అధ్యక్షుడిగా, కేంద్ర ప్రణాళికా సంఘం డైరెక్టరుగా, పరిశ్రమల శాఖా మంత్రిగా, రక్షణ కేంద్రాల అధిపతిగా, రాజకీయ, ఆర్థిక, మైత్రీ బృందాల సభ్యునిగా ఆయనకు అప్పగించిన బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించారని కాస్ట్రో ఎంతగానో ప్రశంసించారు.’సామ్రాజ్యవాదంపై ఏ దేశం విజయం సాధించినా అది మన విజయమే. అన్నారు ఈ కార్యక్రమంలో citu జిల్లా ఉపాధ్యకులు V ప్రవీణ్ కుమార్ శ్రీకాంత్ గాని ముజీబ్ మాస్టర్ చినా తదితరుల పాల్గొన్నారు

## రక్తదానం చేద్దాం ఓ నిండు ప్రాణాన్ని కాపాడుదాం

### ప్రపంచ రక్తదాన దినోత్సవం



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 14)**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి విశ్రాంత మండల అధికారి మాట్లాడుతూ రక్తదానం ఆరోగ్యానికి మంచిది.అత్యవసర పరిస్థితుల్లో రక్త దానం చేస్తే మనం ఒక వ్యక్తి యొక్క ప్రాణాన్ని కాపాడవచ్చు.రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు,ఆపరేషన్ చేసే సమయంలో సాధారణంగా రక్తం యొక్క అవసరం ఉంటుంది. రక్త దానం గురించి ప్రజలలో అవగాహన పెంచేందుకు ప్రతి ఏడాది జూన్ 14న ప్రపంచ రక్తదాన దినోత్సవం జరుపుతారు.వరల్డ్ బ్లడ్ డోనర్ డేను జూన్ 14వ తేదీనే జరుపుకోవడానికి మరొక కారణం ఉంది. ఆరోజు ప్రముఖ జీవ శాస్త్రవేత్త కార్ల్ లాండ్‌స్టీనర్ జన్మించారు. ఈయన ఆస్ట్రియాలో జన్మించి,అమెరికాలో స్థిరపడ్డారు.ఈయన జయంతిని ప్రపంచ రక్తదాన దినోత్సవంగా జరపాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ భావించింది. ప్రస్తుతం మన రక్తం ఫలానా గ్రూప్ అంటే ఏ పాజిటివ్, బి పాజిటివ్, ఓ పాజిటివ్ అని ఎలా అయితే గుర్తిస్తున్నామో వీటిని గ్రూపులుగా విభజించింది కార్ల్ లాండ్‌స్టీనర్. 1900 సంవత్సరంలో కార్ల్ లాండ్‌స్టీనర్ రక్తం కు వివిధ గ్రూపులను ఇచ్చారు. తద్వారా ఏ మనిషికి ఏ గ్రూపు రక్తం కావాలో దానికి అనుగుణంగా ఆ గ్రూప్ రక్తం ఇవ్వడం జరుగుతుంది. 1930లో లాండ్ స్టీనర్ పరిశోధనకు గాను నోబెల్ పురస్కారం వరించింది.ఆయన పోలియో కారక వైరస్ ను కూడా కనుగొన్నారు.జూన్ 14వ తేదీన అంతర్జాతీయ రెడ్ క్రాస్,రెడ్ క్రెసెంట్ సొసైటీలు రక్తం ప్రాముఖ్యత గురించి పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు,నిర్వహిస్తారు.ఆరోగ్యంగా ఉన్నవారు ఎవరైనా రక్తదానం చేయవచ్చు.రక్తదానం చేయండి..2025లో ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని “ రక్తాన్ని ఇవ్వండి, ఆశను ఇవ్వండి: కలిసి మనం ప్రాణాలను కాపాడుకుందాం “. అనే థీమ్ తో జరుపుతున్నారు.ప్రపంచవ్యాప్తంగా ప్రజలు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని తద్వారా ప్రాణాలను కాపాడాలని ఈ నినాదం ఉద్దేశం.రక్తదానం చేసే వారిని ప్రోత్సహించడం, చేసిన వారికి కృతజ్ఞతలు తెలపడం,అవసరమైన వారికి ఉచితంగా రక్తం అందించడం వంటి లక్ష్యాలతో ఈ దినోత్సవాన్ని జరుపుతున్నారు.మనదేశంలో కూడా ప్రతి సంవత్సరం ఆక్టోబర్ 1 న జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం,జరుపుతారు.రక్తదానం,అవయవ దానం పట్ల ప్రజల్లో మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది.జూన్ 14 ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా. సి. రామ రాజు జన విజ్ఞాన వేదిక తెలంగాణ సీనియర్ నేత, రక్తదానం చేయండి ఒక నిండు ప్రాణాన్ని కాపాడండి అని పిలుపునిచ్చారు.

## టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా కుశనపెల్లి రాజేందర్




**వెల్గటూర్ జూన్ 14(తెలంగాణ పత్రిక)**

టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా కుశనపెల్లి రాజేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ 4వ మహాసభలో రాష్ట్ర కార్యవర్గం ఆయనను రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జర్నలిస్టుల సమస్యల సాధన కోసం నిరంతరం ఉద్యమించాలని సూచించారు. జర్నలిస్టులకు నిరంతరం అందుబాటులో ఉంటూ జర్నలిస్టుల సమస్యల సాధనకోసం నిరంతరం పోరాడుతానని ఈ సందర్భంగా కుశనపెల్లి రాజేందర్ పేర్కొన్నారు.

## నూతన బీజేపీ మండల అధ్యక్షుడుగా బొగ్గు కురుమయ్య నియామకం.

**వనపర్తిజిల్లా చిన్నంబావి మండల తెలంగాణ పత్రిక తేదీ జూన్14:**



చిన్నంబావి మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడుగా మియాపురం గ్రామానికి చెందిన బీసీ నేత బొగ్గు కురుమయ్యను మండల పార్టీ అధ్యక్షులుగా జిల్లా బిజెపి పార్టీ నియమించింది. మండల పార్టీ అధ్యక్షులుగా నియమించడంతో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు నరేందర్ రావు కి, నాగర్ కర్నూల్ మాజీ జిల్లా అధ్య క్షులు, కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎల్లెనీ సుధాకర్ రావు కి, చిన్నంబావి మండల మాజీ అధ్య క్షులు జగ్గారి శ్రీధర్ రెడ్డి కి కృత జ్ఞతలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు కురుమయ్య మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి,బిజెపి కార్యకర్తలకు అండగా ఉంటానని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను గుర్తించే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఆయన అన్నా రు. బడుగు బలహీన వర్గాలకు పదవులు ఇచ్చి తగిన గుర్తింపుని ఇస్తున్న బిజెపి ని ప్రజల ఆదరించాలని ఆయన పిలుపునిచ్చారు.

## గత సీజయన్ లో రైతు భరోసా ఇవ్వని రైతులకు వెంటనే రైతు బరోసా డబ్బులు ఇవ్వాలి

### ...నర్సంపేట రూరల్ మండల పార్టీ డిమాండ్.

**నర్సంపేట జూన్ 14 (తెలంగాణ పత్రిక)**



నర్సంపేట రూరల్ మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ గత ఎండాకాలం సీజన్ లో రైతులకు రైతు భరోసా కేవలం 3 ఎకరాలకు లోపు ఉన్న రైతులకు కొందరికి మాత్రమే రైతు భరోసా వేశారని ఇప్పుడు వానాకాలం సీజన్ మొదలు అవుతుంది అని గతంలో రైతు భరోసా ఇవ్వని రైతులకు రైతు భరోసా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ తోలి ముఖ్యమంత్రి కేసిఆర్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయం లో రైతు బందును సమయానికి రైతుల ఖాతా లో వేసి రైతులకు అదుకున్నారని నేటి ముఖ్యమంత్రి ఒక సీజన్ రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేశాడని అదేవిదంగా గత సీజన్ లో కొంత మంది రైతులకు వేసి చాల మంది రైతులకు రైతు భరోసా ఇవ్వలేదని అట్టి ఆరోపించారు.ఎలాంటి అంక్షలు లేకుండా రైతు భరోసా బాకి ఉన్న రైతులకు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరములు,మోతే జై పాల్ రెడ్డి,మోతే పద్మ నాభ రెడ్డి,కోమల్ల గోపాల్ రెడ్డి,బండారి రమేష్,మోటూరి రవి,కోడారి రవి, తాల్లపెల్లి రాం ప్రసాద్,భూక్య వీరన్న,కడారి కుమారస్వామి,కందుల రాజిరెడ్డి లకిడే రాజేశ్వరరావు పెద్ది శ్రీనివాస్ రెడ్డి,వళ్ళల కర్ణకార్,చిన్నపెల్లి నరసింహం,అల్లి రవి,పత్రీ కుమారస్వామి,మంచిక దేవేందర్,మర్ధ నవీన్,సంగెం శ్రీకాంత్,చిప్పు రాజు తదితరులు ఉన్నారు.

## వర్ష కాలంలో ప్రజలు జాగ్రత్తగ ఉండాలి భారందిబి దత్తు పటేల్ అన్నారు



**తెలంగాణ పత్రిక జూన్ 14**

రాయికోడ్ మండల్ హుల్గెర గ్రామానికి చెందిన భారందిబి దత్తు పటేల్ మాట్లాడుతూ ప్రజలు వర్షాకాలంలో జాగ్రత్త ఉండాలి కలుషిత నీరు తాగకుండా జాగ్రత్తపడాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఎటువంటి రోగాలు, జ్వరాలు దరి చేరవని తెలంగాణ పత్రిక ద్వారా ప్రజలకు తెలపడం జరిగింది.

## బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 14**



జగిత్యాల జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ రాంగోపాల్ రెడ్డి, అధ్యక్షులు డా.రామకృష్ణ,కార్యదర్శి రామ్మోహన్ రావు,జాయింట్ సెక్రటరీ రమణ,నాయకులు సిఐ కరుణాకర్,చేట్పల్లి సుధాకర్,రాజేష్,శేఖర్,చిట్ల మనోహర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్చకుల సంక్షేమానికి ప్రభుత్వ కృషి అభినందనీయం

**రాజన్న సిరిసిల్ల జిల్లా డిడిఎస్ఎస్ అధ్యక్షులు**

**రాచర్ల పార్థసారథి శర్మ (రాజు పంతులు)**



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 14**

అర్చకులు సంక్షేమ ఉద్యోగుల సంక్షేమ నిధి ట్రస్ట్ నుండి రాష్ట్ర ప్రభుత్వం అర్చకుల కోసం సంక్షే మ పథకాలను అమలు చేయడం ఆశించదగ్గ విషయమని రాజన్న సిరిసిల్ల జిల్లా డిడిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు రాచర్ల పార్థసారథి శర్మ (రాజు పంతులు) అన్నారు శనివారం రోజున పత్రిక ప్రకటన ద్వారా ఆయన తెలియజే స్తూ రాష్ట్ర ప్రభుత్వం నిధి ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం, వివాహ, ఉపా సయనం, దహన సంస్కారాలకు, దివ్యాంగులైన అర్చకులకు ఆర్థిక సహకారం అందిం చేందుకు ముందుకు రావడం అభినందనీయం, మారుతున్న కాలాను గుణం గా ఆర్థిక స్థితిని మెరుగుపరచడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో యావ త్ అర్చక సమాజం సంతోషంగా ఉన్నదని అర్చకుల కోసం ముఖ్య మంత్రి, దేవాలయ శాఖ మంత్రి రాష్ట్ర మంత్రులతో పాటు దేవాదాయ శాఖ అధికా రులకు అర్చకుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు

# మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఇచ్చిన హామీలు నెరవేర్చండి: సిపిఐ

**అమరచింత సిపిఐ పట్టణ కార్యదర్శి ఎ.రవీందర్**




**వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక జూన్ 14**

మక్తల్ ఎమ్మెల్యేగా డాక్టర్ వాకిటి శ్రీహరి గత సంవత్సరం అమరచింతలో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీని మంత్రిగా నైనా తన ఇచ్చిన హామీని నెరవేర్చాలని అమరచింత పట్టణ సిపిఐ కార్యదర్శి ఎ.రవీందర్ డిమాండ్ చేశారు. శనివారం అయిన సిపిఐ నాయకులతో కలిసి పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ లో మాట్లాడారు. గత సంవత్సరం ఈ మండలంలో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేస్తానని వాకిటి శ్రీహరి ఎమ్మెల్యేగా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. నేటికీ అకాడమీ ఇయర్ ప్రారంభమైనా హామీ ని నెరవేర్చలేదని గుర్తు చేశారు. అమరచింత మండలంలోని 14 గ్రామాలలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు పై చదువులకు వెళ్లేందుకు ఇతర జిల్లాలకు వెళ్ళవలసి వస్తుందని అన్నారు. ఈ ప్రాంతంలో బీడీ కార్మికులు, వ్యవసాయ, చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్నారని ఆర్థిక స్తోమత లేక పై చదువులు మానేస్తున్నారని ఆరోపించారు. ఇటీవలే మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వాకిటి శ్రీహరికి సిపిఐ పార్టీ తరఫున అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ అకాడమిక్ ఇయర్ లోనే విద్యార్థులతో అడ్మిషన్లు తీసుకొని పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు భాస్కర్, శ్యాంసుందర్, లక్ష్మీనారాయణ, ఇబ్రాయిల్ పాల్గొన్నారు.

# జొన్నల పైసలు ఎప్పుడు వేస్తారు మహా ప్రభో....

**బిఆర్ఎస్ పార్టీ సిందోల్ గ్రామ రైతు సంఘం**

**మాజీ అధ్యక్షులు జంగం నాగయ్య స్వామి.**



**(తెలంగాణ పత్రిక రేగోడు14).**

జొన్నల కొనుగోలు కేంద్రాల్లో జొన్నలమ్మి న రైతులకు ఇంకా డబ్బులు వేయడం లేదని సిందోల్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ రైతు సంఘం మాజీ అధ్యక్షులు జంగం నాగయ్య స్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులు జొన్నలు అమ్మి నెలలు గడుస్తున్నా ఇంకా రైతుల అకౌంట్లోకి డబ్బులు రాలేదని ఆయన అన్నారు. ఈ జొన్నల పైస లు వస్తే వర్షాకాలంలో విత్తనాలు ఎరువులు తీసుకుందామన్న రైతులు జొన్నల అమ్మిన పైసలు ఇంకెప్పుడు వేస్తారు అని జొన్నల పైసల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు . కొనుగోలు కేంద్రాల్లో జొన్నలు అమ్మితే 48 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు వేస్తామని చెప్పిన ప్రభుత్వం రోజులు గడుస్తున్నా ఇంకా ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కొనుగోలు కేంద్రాల్లో జొన్నల అమ్మిన రైతులకు వెంటనే రైతుల ఖాతాలో డబ్బులు వేయాలని అన్నారు.

# రాజకీయ కక్ష సాధింపుతోనే కేటీఆర్ కి నోటీసులు

**కేటీఆర్ కి నోటీసులు ఇవ్వడంపై తీవ్రంగా మండిపడ్డ**

**కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్**



**ముస్తాబాద్ ప్రతినిధి జూన్ 14 (తెలంగాణ పత్రిక)**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యలయంలో కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్ పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నోటికివచ్చిన హామీలన్నీ ఇచ్చి ప్రజలను నమ్మబలికి గద్దెనెక్కిన తర్వాత, పాలన చేతగాక తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న తీరును ప్రజలల్లో ఎండగడుతున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పైన కక్షసాధింపు చర్యగా రేవంత్ రెడ్డి చేతిలో కీలుబొమ్మలగా పనిచేస్తున్న ఏసీబీ మరోసారి నోటీసులు ఇచ్చిందని అన్నారు. ఫార్ముల ఈ-కార్ రేస్ నోటీసులపై స్పందించిన కేటీఆర్ తను లైవ్ డిటెక్టర్ పరీక్షలకు సిద్ధంగా ఉన్నానని, ఓటుకు నోటు అంశంలో రేవంత్ రెడ్డి కేసు కూడా ఏసీబీ దగ్గర విచారణలో ఉన్నందున లైవ్ డిటెక్టర్ పరీక్షలకు రేవంత్ సిద్ధంగా ఉండాలన్న సవాళును స్వీకరించి రేవంత్ రెడ్డి దమ్ముంటే పరీక్షలకు రావాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అసమర్ధన పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి అందినకాడికి దండుకొని పక్కకు జరగాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూస్తున్నట్టుగా అనిపిస్తుందని, దయచేసి తెలంగాణ ప్రజలంతా కూడా జాగృతులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు వంగూరు దిలీప్, సీనియర్ నాయకులు ఎండి. జహంగీర్, కేటీఆర్ సేన సోషల్ మీడియా ఇంచార్జ్ నరేంద్ర చారి, కేటీఆర్ సేన ఎల్లారెడ్డిపేట ఇన్చార్జ్ సాకీర్, మండల ప్రధాన కార్యదర్శి మనీష్, సురేష్, శేఖర్ చారి, రాజు, మల్లేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.


# తెరపైకి మళ్ళీ వచ్చిన అక్రమ భూమి రిజిస్ట్రేషన్లు

- **ప్రభుత్వం సీలింగ్ లో ఉన్న భూమిని ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారు.**
- **వెంటనే రిజిస్ట్రేషన్ లు రద్దుచేయాలని గ్రామస్తుల డిమాండ్.**
- **సర్వే నెంబర్ 407/2 రిజిస్ట్రేషన్ శాఖ ప్రోహిబిటెడ్ లిస్ట్ లో లేదు.**
- **రెవెన్యూ అధికారులు పాతినా హెచ్చరిక బోర్డు మాయం.**













**రామడుగు జూన్ 14 (తెలంగాణ పత్రిక) :**

కరీంనగర్ జిల్లా రామడుగు మండలం దేశరాజు పల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 407/2 లో 71గుంటల కు సంబంధించిన భూమికి 1979 వ సంవత్సరం నుండి సిలింగ్ యాక్ట్ అమలులో ఉంది. సిలింగ్ యాక్ట్ అములులో ఉన్న భూమిని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అధికారులతో కలిసి పట్టా భూమిగా మార్చుకొని 2005 నుండి ఇప్పటి వంకు దాదాపు 50 కి పైగా రిజిస్ట్రేషన్లు చేశారని గ్రామస్తులు తెలుపుతున్నారు. గతంలో సర్వే నంబర్ 407/2 లోని 71 గుంటల భూమిని గ్రామానికి చెందిన నిరుపేద దళితులకు ప్రభుత్వం కేటాయించింది. ప్రభుత్వం సీలింగ్ భూమి అయినప్పటికీ కొందరు అధికారులు భూ అక్రమార్కులతో చేతులు కలిపి అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేశారు అని ప్రజలు అనుమానిస్తున్నారు. ప్రభుత్వం సీలింగ్ లో ఉన్న భూమిని ఎలా రిజిస్ట్రేషన్ లు చేస్తారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రిజిస్ట్రేషన్ శాఖ వారు 407/2 సర్వే నెంబర్ కి సంబంధించిన 71 గుంటల భూమిని ప్రోహిబిటెడ్ లిస్ట్ లో ఎంట్రీ చేయలేదు, రెవెన్యూ శాఖ వారు సిలింగ్ యాక్ట్ ఆర్డర్ కాపీ నోటీసులు సంబంధిత రిజిస్ట్రేషన్ కార్యాలయానికి అధించింద? అని ప్రజలు ప్రశ్నింస్తున్నారు, ఒక వేల నోటీసు లు అధించిన ప్రోహిబిటెడ్ లిస్ట్ లో ఎంట్రీ చేయకుండా అక్రమ రిజిస్ట్రేషన్ల చెలామణి కోసం ప్రజలను మోసం చేసారా అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. 2005 లో వ్యవసాయ భూములు రిజిస్ట్రేషన్ శాఖ వారు రిజిస్ట్రేషన్ చేసిన భూమి యొక్క మ్యుటేషమ్ మరియు వ్యవసాయం పాస్ పుస్తకం ఇవ్వవాల్సిన బాధ్యత రెవెన్యూ శాఖ వారిదే. సర్వే నెంబర్ 407/2 లో 18 గుంటల 2005 లో వ్యవసాయ భూమిగా రిజిస్ట్రేషన్ కాబడినది. రెవెన్యూ శాఖ వారు ఈ రిజిస్ట్రేషన్ యొక్క జవాబంది మ్యుటేషన్ అపి సంబంధిత రిజిస్ట్రేషన్ కార్యాలయానికి ఈ సర్వే నెంబర్ సిలింగ్ యాక్ట్ అమలు లో ఉండగా రిజిస్ట్రేషన్ ఎలా చేశారు అని పై అధికారులతో అప్పటి సబ్ రిజిస్ట్రార్ ని ప్రశ్నించకపోవడం? ఈ క్రయ విక్రయల గూర్చి అప్పటి తహసీల్దార్ కి తెలిసి కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజల్లో పలు అనుమానం చెలరేగుతున్నాయి. ఈ 407/2 సర్వే నెంబర్లో క్రయ విక్రయలు జరుగుతున్న విషయం పై అధికారులకి తెలియదా? తెలిసిన తెలియనట్టు ఉంటున్నారా అని ప్రజలు ప్రశ్నింస్తున్నారు. గత రెండు మూడు సంవత్సరాలనుండి ఈ సమస్య గూర్చి రెవెన్యూ అధికారులకి గ్రామ ప్రజలు దరఖాస్తులు ఇవ్వడమైనది. అధికారులు కూడా హేచ్చరిక బోర్డు ఈ సర్వే నెంబర్ గాల భూమి లో పాతరు, కానీ ఆ హేచ్చరిక బోర్డు పాతిన రెండు రోజులో ఎవరో తీసేసారు అని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు. ఇంత అవినీతి జరిగిన పై అధికారులలో ఎలాంటి చలనం లేదు అని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని క్రయ విక్రయలు జరిగిన ఇప్పటికీ ధరణిలో నిరుపేద దళితుల పైనే భూమి ఆన్లైన్లో చూపిస్తుంది అని అన్నారు. అత్యంత విలువైన సీలింగ్ భూమిని గ్రామపంచాయతీ, లేదా ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ప్రజావసరాలకు, ఇందు లేని నిరుపేదలకు కేటాయించాలని అప్పట్లో గ్రామపంచాయతీ గ్రామసభలో తీర్మానం చేశారు అని అన్నారు. ఇట్టి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని గ్రామావసరాలకు వినియోగించాలని పలుమార్లు జిల్లా కలెక్టర్కు, ఆర్డీవో, తహసీల్దారు లకు గ్రామస్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు వినతిపత్రాలు అందజేశామని తెలిపారు. కొత్తపల్లి లో మండలంలో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న భూములను రద్దు చేసినట్లు గానే జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని దేశరాజు పల్లి లోనీ సీలింగ్ లోనున్న 71 గుంటల అక్రమంగా రిజిస్ట్రేషన్ లను కూడా రద్దు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామంలో ఉన్న నిరుపేదలకు ఈ భూమి స్థలాలు ఇచ్చేందుకు, గ్రామ అవసరాల కోసం వినియోగించుకునేందుకు ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పంచాయతీరాజ్ ఐటీడీఏ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే జారె





**దమ్మపేట తెలంగాణ పత్రిక జూన్ 14**

అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నియోజకవర్గంలో ఉన్న అయిదు మండలాల పంచాయతీరాజ్ మరియు ఐటిడిఎ అధికారులతో గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధిపనులు ప్రస్తుతం జరుగుతున్న కార్యక్రమాలు ఇంకా భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమగ్రంగా చర్చించారు ఈ సందర్భంగా అయిదు మండలాల్లోని ప్రధాన సమస్యలపై తక్షణ పరిష్కారం దిశగా అధికారులకు ఆదేశాలు జారీచేశారు

## బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి రూ. 2 లక్షల బీమా చెక్ అందజేత



**తెలంగాణ పత్రిక, జూన్ 14 ఖమ్మం స్టాపర్/వైరా:**

ఇటీవల వైరా శాంతినగర్ కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఎక్కిరాల వెంకటేశ్వర్లు ప్రమాదవశాత్తు మృతి చెందారు. వెంకటేశ్వర్లుకు బీఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం కలిగి ఉండటంతో పార్టీ 2 లక్షలు ఇన్సూరెన్స్ చెక్కును మంజూరు చేసింది. శనివారం ఆ చెక్కును ఖమ్మం లో స్వర్గీయ వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ నివాసం నందు బాణోత్ మదన్ లాల్ సతీమణి బాణోత్ మంజుల మదన్ లాల్ బాధిత కుటుంబ సభ్యులకు 2 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ వైస్ ఎంపీపీ తన్నీరు జ్యోతి, కొత్తా వెంకటేశ్వరావు, కిలరి కిరణ్, అప్పం సురేష్, మేదరమెట్ల రాము, తన్నీరు కిషోర్, అదూరీ ప్రేమ్ కూమర్, నల్లబొలు వెంకట రెడ్డి తదితరులు ఉన్నారు

## లోతుకుంట గ్రామంలో అంగన్వాడి బడిబాట కార్యక్రమం.



**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూన్ 14.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని లోతుకుంట గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో బడిబాట కార్యక్రమం నిర్వహించినారు, రెండు సంవత్సరాల నుండి మూడు సంవత్సరాలు మరియు నాలుగు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపియ్యాలని, సూపర్వైజర్ బాలమణి మరియు టీచర్ విజయ లోతుకుంట గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ తల్లులను కోరడం జరిగింది, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పోషక పదార్థాలను వాటి గురించి అవగాహన తల్లులకు చెప్పడం జరిగింది, అంగన్వాడి పిల్లల ఎదుగుదలను మరియు వారికి ఇచ్చే పోషక లను గురించి తల్లులకు వివరించడం జరిగింది, కేంద్ర ప్రభుత్వము మరియు రాష్ట్ర ప్రభుత్వము అంగన్వాడీ పిల్లలకు ఇచ్చే పోషక పదార్థాల ను సద్వినియోగం చేసుకోవాలని అవగాహన సదస్సులో కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బాలమని టీచర్ విజయ హెచ్ఎం ప్రవీణ్ గ్రామ పెద్దలు లింగయ్య నరసింహ నవీను సుభాష్ చంద్రబోస్ గ్రామంలోని అంగన్వాడి సిబ్బంది తల్లులు పాల్గొన్నారు.

# విద్యుత్ భద్రతా సూత్రాలు తెలిపిన తల్లాడ ఏ.ఈ ప్రసాద్..

**తల్లాడ ,( తెలంగాణ పత్రిక)జూన్-14**



వర్షం మరియు గాలి దుమ్ముల కాలం మొదలైన సందర్భంగా విద్యుత్ షాక్ నుండి ప్రాణాలు రక్షించడానికి విద్యుత్ భద్రత చాలా ముఖ్యమని తెలిపారు. ముఖ్యంగా వర్షం సమయంలో విద్యుత్ స్తంభాలను తాకకూడదు అన్నారు గాలికి వైర్లు తెగిపోయిన వాటిని తాకడం లాంటివి చేయకుండా తమ సిబ్బందికి కాల్ చేయాలన్నారు. విద్యుత్ స్తంభాలకు దండెం కట్టి బట్టలు వేయకూడదన్నారు పశువులను విద్యుత్ స్తంభాలకు కట్టి వేయకూడదన్నారు. తడిచేతులతో ఎలక్ట్రికల్ వస్తువులను తాకకూడదన్నారు. విద్యుత్ హీటర్ నుంచి పిల్లలను దూరంగా ఉంచాలన్నారు. లూజ్ లైన్స్ మరియు డ్యామేజ్ పోల్స్ ఉంటే తనకు తెలపాలన్నారు. రైతులు వ్యవసాయ ట్రాన్స్ఫార్మర్ మరియు మోటార్లను తాకడం ఫ్యూజ్ వేయడం లాంటివి చేయకూడదన్నారు ఏమైనా ఉంటే తమ సిబ్బందికి కాల్ చేసి చెప్పాలన్నారు. విద్యుత్ భద్రత పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చు ప్రాణాలను కాపాడవచ్చు ఆస్తి నష్టాన్ని తగ్గించవచ్చు అని తెలిపారు షాక్ కి గురైన వ్యక్తిని నేరుగా తాకకూడదు అన్నారు.తమ సిబ్బంది కూడా సేఫ్టీ హెల్మెట్ .గ్లౌజెస్ .లైన్ టెస్టర్ యూస్ చేయాలి అని తెలిపారు

# సాకేత్ బిల్డర్స్ అక్రమాలను నిరసిస్తూ సాకేత్ భూసత్వ విల్లాల యజమానుల ధర్నా

**సాకేత్ కార్యాలయం ముందు ప్ల కార్డులు పట్టుకొని సాకేత్ బిల్డర్ కు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేసిన యజమానులు**

**సాకేత్ భూషత్వ బిల్డర్లు హెచ్ఎండిప లేఔట్ నిబంధనలను ఉల్లంగించారు**




**మేడ్చల్ జూన్ 14 ( తెలంగాణ పత్రిక):-**

గుండ్ల పోచంపల్లి మున్సిపల్ గల సాకేత్ భూషత్వ విల్లాల యజమానులు సాకేత్ బిల్డర్స్ అక్రమాలను నిరసిస్తూ సాకేత్ ప్రణామం వయోవృద్ధులు సంయుక్తంగా ధర్నాకు దిగారు. సాకేత్ లో భారీ ర్యాలీ నిర్వహించి సాకేత్ కార్యాలయం ముందు ప్ల కార్డులు పట్టుకొని సాకేత్ బిల్డర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సాకేత్ నివాసితులు మాట్లాడుతూ సాకేత్ బిల్డర్ చెప్పిన మాయమాటలకు నమ్మి విల్లాలు కొని మోసపోయామని అన్నారు. ప్రాజెక్టు మొదలై 14 ఏళ్లు గడిచిన సాకేత్ లో కనీస సౌకర్యాలు అందించడంలో బిల్డర్ లు విఫలమయ్యారని హెచ్ఎండిప లేఔట్ నిబంధనలను ఉల్లంఘించారని, ఈ విషయంపై సాకేత్ బిల్డర్ ను ప్రశ్నిస్తే విల్లాల యజమానులపై తప్పుడు కేసులు బనాయిస్తూ వేధిస్తున్నారని ఆరోపించారు. సాకేత్ లో మంచినీటి సౌకర్యం కోసం రూ.75 వేల నుండి లక్ష రూపాయల వరకు ప్రతి విల్ల యజమాని నుండి వసూలు చేసి కలుషిత నీరు సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. మెయింటెనెన్స్, చార్జెస్ వివరాలు తెలపమని, నిజమైన బిల్లులు చూపమని, ఎన్నిసార్లు అడిగినా బిల్డర్ స్పందించడం లేదన్నారు. ఓపెన్ ప్లాట్ ప్రాజెక్టును గ్రేట్ కమ్యూనిటీ ప్రాజెక్టులో చట్ట విరుద్ధంగా విలీనం చేయడాన్ని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. ప్రాజెక్టు 14 సంవత్సరాల కింద ప్రారంభం అయినప్పటికీ 2025 ఏప్రిల్ వరకు బిల్డర్ ఎస్టిపి స్థాపనకు అనుమతి తీసుకోలేదని, కానీ ఎస్టిపి నిర్వహణ పేరుతో నిర్వాసితుల నుండి లక్షల రూపాయలు వసూలు చేశారని అన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి బిల్డర్ ఎస్టిపి నీటిని సమీపంలోని చెరువులోకి కాలీ ప్రదేశాల్లోకి వదులుతున్నారని, దీనివల్ల కమ్యూనిటీ పరిసరాలు అపరిశుభ్రంగా మారాయని ఈ విషయంలో పొల్యూషన్ కంట్రోల్ బోడుకు సైతం ఫిర్యాదు చేశామని, హెచ్ఎంటి నిబంధనలకు అనుగుణంగా కాంపౌండ్ వాల్ ను నిర్మించాలని, వాకింగ్ ట్రాక్, మురుగు నీటి ట్యాంక్, నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాంకేతి ప్రణామం ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ రంగారావు, వల్లభేంద్రారెడ్డి, ప్రసాద్ రావు, భూసత్వ ఫేస్ 1 విల్లాల యజమానులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన పదవ తరగతి సప్లమెంటరీ మూల్యాంకనం.

**సంగారెడ్డి జూన్ 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. టీ మాణిక్యం..**



సంగారెడ్డి జిల్లాలోని సెయింట్ ఆంథోని పాఠశాలలో పదవ తరగతి సప్లమెంటరీ పత్రాల మూల్యాంకనం ప్రారంభమైందని డీఈవో వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ, నేటి నుంచి నాలుగు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. మూల్యాంకనం విధులకు అందరూ హాజరు కావాలని హాజరుకాని ఉపాధ్యాయులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. విధి నిర్వహణలో 10వ తరగతి సప్లమెంటరీ మూల్యాంకనం పగడ్బందీగా చేయాలని లేదంటే కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులందరూ శనివారం నుంచి నాలుగు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# హామీలను నిలబెట్టుకోలేని పార్టీలను రానున్న ఎన్నికల్లో ఓడిద్దామ్

**ఎన్నికల ఎత్తుగడలో భాగంగానే ఇందిరమ్మ ఇళ్ల పంపకాలు**

**బీ ఎస్ పీ కి ప్రజలు అధికారం ఇవ్వడం ద్వారానే చర్ల మండల ప్రాంతం అభివృద్ధి చెందుతుంది**



**చర్ల జూన్ 14(తెలంగాణ పత్రిక)**

చర్ల మండల కేంద్రంలో ఉన్న బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల ముఖ్య నాయకుల సమావేశం పార్టీ సీనియర్ నాయకులు సామల ప్రవీణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల ఈసీ మెంబర్ గుర్రాల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో చర్ల గ్రామస్తులైన చీపురు మణికంఠ, అంకాల లక్ష్మణరావులను పార్టీ మండల అధ్యక్షులు కొండా చరణ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చరణ్ మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ (బీ ఎస్ పీ)లోకి వీరు రావడం సంతోష్ కరమైన విషయమని, కచ్చితంగా పార్టీ ఈ కుటుంబాలకు అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చర్ల మండలాన్ని చర్ల మండల ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలమైందని, ఎన్నికల్లో ప్రజలను మాయ మాటలతో మభ్య పెట్టారని అన్నారు. కోరెగడ్డ నిర్వాసితులకు నష్టపరిహారం, వరద బాధితులకు 5 సెంట్ల ఇళ్ల స్థలాలు, చర్లలో డిగ్రీ కాలేజీ ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదని, మెడికల్ కాలేజీ ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేదని, వద్దిపేట లిఫ్ట్ ఇరిగేషన్, చర్ల మండల కేంద్రంలో అదనపు ట్యాంకు నిర్మాణం పూర్తి కాలేదని పూర్తిస్థాయిలో పోడు భూములకు పట్టాలు ఇవ్వలేదని వలస ఆదివాసులకు ఎస్సీ క్యాస్ట్ సర్టిఫికెట్లు ఇవ్వలేదని, ఈత వాగు హై లెవెల్ బ్రిడ్జి నిర్మించలేదని ఫైర్ స్టేషన్ నిర్మించలేదని వరదల విపత్తు రక్షణ కొరకు ప్రభుత్వమే లాంచీలను కొని ఏర్పాటు చేస్తామని ఇప్పటివరకు చేయలేదని అన్నారు. యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వలేదని రూ 4 వేలు పింఛన్లు ఇవ్వలేదన్నారు. చర్ల మండల ప్రాంతానికి ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీని కాంగ్రెస్ నెరవేర్చలేదని అన్నారు. ఇంకెన్నాళ్లు ప్రజల్ని మాయమాటలతో మభ్యపెడతారని ప్రశ్నించారు. ఎన్నికల ఎత్తుగడలో భాగంగానే ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ మొదలుపెట్టారని, ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక లిస్టు పారదర్శకంగా లేదని నిజమైన అర్హులకు మొదటి దఫా లిస్టులో పేర్లు రాలేదని తెలిపారు. అధికార పార్టీ అండదండలతో అర్హత లేని వాళ్ళు ఇంద్రమ్మ ఇల్లు పొందుతున్నారని ఆరోపించారు. రానున్న సంస్థ గత ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ఇదే రకంగా వ్యవహరిస్తారని ప్రజలు ఈ విషయాన్ని గుర్తించాలని తెలిపారు. ఈ సందర్భంగా చర్ల మండలం ప్రాంతం అభివృద్ధి జరగాలంటే బీ ఎస్ పీ కి ప్రజలు అధికారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ కార్యదర్శి కొండా కౌశిక్, పార్టీ నాయకులు గోగికార్ రామ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మానేరు రివర్ ఫ్రంట్ అవినీతిపై విజిలెన్స్ విచారణ చేపట్టాలి

**- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి డిమాండ్**

**కరీంనగర్ టౌన్,జూన్14(తెలంగాణ పత్రిక)**



కరీంనగర్ జిల్లా ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం సృష్టించడానికి పర్యాటక రంగ అభివృద్ధి కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వం అట్టహాసంగా చేపట్టిన మానేరు రివర్ ఫ్రంట్, తీగల వంతెన నిర్మాణ పనుల్లో పూర్తిగా అవినీతి,అక్రమాలు చోటుచేసుకున్నాయని,తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని విజిలెన్స్ ద్వారా సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం రోజున సిపిఐ కరీంనగర్ నగర సమితి ఆధ్వర్యంలో కరీంనగర్ లోని మానేరు ఫ్రంట్,తీగల వంతెనను సిపిఐ బృందం పరిశీలించింది.ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మానేరు రివర్ ఫ్రంట్ నిర్మాణం కోసం 500 కోట్ల నిధులు మంజూరు చేయగా అందులో 100 కోట్లు టూరిజం శాఖ, 100 కోట్లు నీటి పారుదల శాఖ నిధులు మంజూరు చేసిందని, పర్యాటక రంగ అభివృద్ధి కోసం చేపట్టిన పనులు మధ్యలో ఆగిపోయాయని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో కరీంనగర్ కు చెందిన శాసనసభ్యులు ఆనాటి బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ నేతృత్వంలో జరిగిన ఈ పనులు పూర్తిగా అవినీతి మయమై లోపభూయిష్టంగా జరిగాయని, తన అనుచరులైన వారిని,వారి కుటుంబానికి చెందిన వారిని కాంట్రాక్టర్ల గా, బినామీలుగా ఉపయోగించుకొని పనుల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనులను అసంపూర్తిగా చేశారన్నారు. అప్పటి పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆగమేఘాల మీద కరీంనగర్ కు వచ్చి మానేరు రివర్ ఫ్రంట్ పనులను ప్రారంభించారని, కానీ నేటికీ పనులకు అతిగతి లేదన్నారు. రివర్ ఫ్రంట్ ప్రాంతంలో నిర్మించిన చెక్ డ్యాములు పూర్తిగా నాణ్యత లోపం తో నిర్మించడం వల్ల వర్షాలకు ఎక్కడికక్కడ చెక్ డ్యాములుకొట్టుకుపోయాయని, నిర్మాణ లోపాలు ఉన్నటువంటిమానే రివర్ ఫ్రంట్ కు రెండు వందల కోట్లు రూపాయల నిధులను ఏ ప్రాతిపదికన విడుదల చేశారో నేటి ప్రభుత్వం స్పష్టం చేయాలని, నిర్మాణ పనుల్లో జరిగిన అవినీతిపై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే విజిలెన్స్ విచారణ చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వెంకటరెడ్డి తెలిపారు. తీగల వంతెన ను ఆనాటి రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హడావుడిగా ప్రారంభించారని, 208 కోట్ల నిధులు వెచ్చించి కనీసం విద్యుత్ దీపాలు, రోడ్లు సరిగా వేయకపోవడం, వేసిన వీధి దీపాలు వెలగకపోవడం దారుణమని,నాడు ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో జిల్లా ఇంచార్జీ మంత్రిగా నియామకమైనందున తక్షణమే జిల్లా అధికారులతో కేబుల్ బ్రిడ్జి మానేరు ఫ్రంట్ పై సమీక్ష సమావేశం జరిపి అవినీతి అక్రమాలకు పాల్పడి నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.అవినీతి ఎక్కడ జరిగితే అక్కడ సిపిఐ ప్రత్యక్షమవుతుందని అవినీతి అంతమే సిపిఐ పంతమని,ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ చేపట్టకుంటే సిపిఐ చూస్తూ ఊరుకోదని ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని చాడ వెంకటరెడ్డి హెచ్చరించారు.సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టులో 200 కోట్ల ప్రజాధనాన్ని మొక్కుబడిగా ఖర్చు చేసి నీటిపాలు చేసిందని, ప్రజాధనాన్ని సంక్షేమం కోసం కాకుండా కాంట్రాక్టర్ లబ్ధి కోసం అప్పగించిన నాటి ప్రభుత్వంలో మంత్రి గంగుల కమలాకర్ కోట్లాది రూపాయల నిధులను దుర్వినియోగం చేశాడని విమర్శించారు. ఏ మేరకు అభివృద్ధి పనులు జరిగాయని,ఎంత అవినీతి జరిగిందని,ఎందుకు పనులు నిలిచిపోయాయి అనే విషయాలపై నిష్పక్షపాతంగా కాంగ్రెస్ ప్రభుత్వం తగిన విచారణ చేపట్టి బాధ్యులైన కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసు నమోదు చేసి ప్రజాధనాన్ని రికవరీ చేయాలని అవినీతి పై సిపిఐ పోరాటం చేస్తుందని మర్రి వెంకటస్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు కిన్నెర మల్లవ్వ, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు,న్యాలపట్ల రాజు, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,కసిరెడ్డి మణికంఠ రెడ్డి,బండ రాజిరెడ్డి,కంది రవీందర్ రెడ్డి,మచ్చ రమేష్, బ్రామండ్లపల్లి యుగేందర్, నాయకులు గామినేని సత్తయ్య,నగునూరి రమేష్, కూన రవి, చెంచల మురళి, మామిడిపల్లి హేమంత్ కుమార్,సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన మృతులకు సిపిఐ సంతాపం

**- మృతుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలి**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**

**కరీంనగర్ టౌన్,జూన్14(తెలంగాణ పత్రిక)**



అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటన ప్రజలందరినీ తీవ్రంగా కలిచివేసిందని,విమాన ప్రమాద ఘటనలో మృతి చెందిన వారందరికీ సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి వైపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తుందని, మృతుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వాన్నిఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ అహ్మదాబాద్ విమానాశ్రయం నుండి లండన్ లోని గాట్విక్‌కు వెళ్తున్న ఎయిర్ ఇండియా బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం ఏఐ -171 టేకాఫ్ అయిన కొద్ది సేపటికే కూలిపోవడం, సిబ్బందితో సహా 242 మందితో ప్రయాణిస్తున్న విమానం, విమానాశ్రయ సమీపంలో ఉన్న వైద్య కళాశాలలోకి దూసుకెళ్లి కూలిపోయిందని, విమానంలో ఉన్న ప్రయాణికులతో పాటు బిల్డింగ్ లో భోజనం చేస్తున్న డాక్టర్లు, వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు కూడా చనిపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయిందని,సాంకేతిక కారణాలవల్ల ఈ సంఘటన జరిగి ఉండవచ్చని, ఇంత పెద్ద ఘటన జరగడం భారతదేశాన్ని కాకుండా యావత్తు ప్రపంచాన్ని విషాదంలో ముంచిందని, భారత ప్రయాణికులతో పాటు వివిధ దేశాలకు చెందిన ప్రయాణికులు మృతి చెందడం అత్యంత బాధాకరమని, విమాన ప్రయాణాలకు ముందు సాంకేతిక కారణాల ను క్షుణ్ణంగా పరిశీలించాలని,ఈ ఘటనపై సమగ్రమైన దర్యాప్తు జరపాలని, మృతుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని శ్రీనివాస్ కోరారు.

# భూ నిర్వాసితులకు పరిహారం పంపిణీ

**10 మందికి నష్టపరిహారం చెక్కులు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జూన్ 14**



వేములవాడ పట్టణంలో రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు శనివారం చెక్కులు పంపిణీ చేశారు. వేములవాడ తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ చేపట్టనున్న సందర్భంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు జిల్లా సమీకృత కార్యాలయల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, వేములవాడ ఆర్డీవో రాధాబాయి చెక్కులు పంపిణీ చేశారు వేములవాడలోని 10 మందికి చెక్కులు అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సైద్ధాంతిక నిబద్ధత గల పోగుల శ్రీనివాస్ ను కోల్పోవడం పార్టీకి తీరని లోటు

**శ్రీనివాస్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది**

**కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యే ,**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి**



**డోర్నకల్ జూన్ 14(తెలంగాణ పత్రిక)**

విద్యార్థి దశ నుండే సైద్ధాంతిక నిబద్ధత గల మంచి నాయకున్ని కోల్పోవడం పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు రాజులు గ్రామంలో శ్రీనివాస్ ఇంటికి వచ్చిన సాంబశివ రావు , వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పనిచేసేవాడు, ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా పార్టీ కోసమే చివరికంటా పనిచేశాడు, శ్రీను పోరాటాలను కార్యకర్తలు ముందుకు తీసుకపోయి నప్పుడే నిజమైన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి, కట్టేబోయిన శ్రీనివాస్,మండల కార్యదర్శి కరణం రాజన్న, నెల్లూరి నాగేశ్వర్ రావు, బుర్ర సమ్మయ్య తురక రమేష్,కన్నె వెంకన్న కలగూర నాగరాజు బొళ్ళు వెంకన్న, రవి, లోకేష్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ స్కూలుకు ఎంపికలు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జూన్ 14. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, 2025, 26 విద్యా సంవత్సరానికి గాను 4వ తరగతిలో, స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశానికి విద్యార్థుల ఎంపికలు ఈనెల 19న గూడూరు బాలుర ఉన్నత పాఠశాలలో సెలక్షన్ నిర్వహిస్తున్నట్టు ఎంఈఓ. జింజిరాల రవికుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సర్టిఫికెట్లతో ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్ లో నమోదు చేసుకోవడానికి 15వ, తేదీ. 5 గంటల వరకు మాత్రమే సమయం ఉంది. ఆన్లైన్లో నమోదు చేసుకున్న వారు మాత్రమే ఎంపిక పోటీలకు అర్హులు. 2016 మే 1వ తేదీ నుండి 2017 ఆగస్టు 31వ తేదీ మధ్య జన్మించిన వారు అర్హులని తెలిపారు. ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఎంపిక పోటీలకు హాజరు కావాలని సూచించారు.

# ప్రజలకు సమర్థవంతంగా సేవలందిస్తా.!

**- సిద్దిపేట జిల్లా నూతన కలెక్టర్ కే.హైమావతి**





**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 14 (తెలంగాణ పత్రిక):**

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను జిల్లాలోని ప్రజలకు సమర్థవంతంగా అందించడమే లక్ష్యంగా విధులు నిర్వహిస్తానని జిల్లా కలెక్టర్ కే. హైమావతి తెలిపారు శనివారం ఐడిఓసి లోని జిల్లా కలెక్టర్ చాంబర్ లో నూతనంగా జిల్లా కలెక్టర్ గా కే.హైమావతి బాధ్యతలు స్వీకరించారు. ఉదయం కలెక్టరేట్ కు రాగానే జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగర్వాల్, అబ్దుల్ హమీద్ లు హైమావతికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఛాంబర్ లో వేద పండితుల ఆశీర్వచనం తీసుకొని జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిద్దిపేట, గజ్వేల్ ఆర్డీవోలు సదానందం, చంద్రకళ, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది జిల్లా కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలే తన ప్రాధాన్యత కార్యక్రమాలని... వాటిని జిల్లా ప్రజలకు సమర్థవంతంగా అందించడమే లక్ష్యంగా కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా మినీ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి ఆయా శాఖల జిల్లా అధికారులను పరిచయం చేసుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు జిల్లా ప్రజలకు అందించడమే లక్ష్యంగా విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరిని మర్యాదపూర్వకంగా కలవగా బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి నూతన జిల్లా కలెక్టర్ హైమావతికి పులబోకే అందించారు.

# దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం

కథలాపూర్ తెలంగాణ పత్రిక జూన్ 14



ప్రెస్ మీట్ లో లోక బాపు రెడ్డి మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ మాట్లాడుతూ ఫార్ములా ఈ కేసులో విచారణకు హాజరు కావాలని ఏసీబీ అధికారులు బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు నోటీసులు ఇవ్వడాన్ని మార్క్ ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపు రెడ్డి ఖండించారు..ఏసీబీ ద్వారా మరో సారి నోటీసులు జారీ చేయించడం కాంగ్రెస్ ప్రభుత్వం , సీఎం రేవంత్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని మండిపడ్డారు..రేవంత్ రెడ్డి సర్కార్ వైఫల్యాలను ఎండగతున్నదుకు కేటీఆర్ కు ఏసీబీ నోటీసులు ఇచ్చిందని అన్నారు..

# ఐఐటీలో సీటు సాధించిన పూర్వ విద్యార్థికి ఘన సన్మానం



**మల్లాపూర్, జూన్ 14 (తెలంగాణ పత్రిక)**

మల్లాపూర్ మండలం కొత్త దాంరాజ్ పల్లి గ్రామంలోని కేరళ హై స్కూల్ లో గతంలో విద్యనభ్యసించిన విద్యార్థి గంగిశెట్టి శ్రీకర్ ఇటీవల వెలువడిన జేఈఈ అడ్వాన్స్ లో ఐఐటీ దార్వడ్ లో సీటు సాధించాడు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి గంగిశెట్టి శ్రీకర్ ని కేరళ హై స్కూల్ ప్రిన్సిపాల్ అనిల్ సింగ్ పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేరళ హై స్కూల్ ప్రిన్సిపాల్ అనిల్ సింగ్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఐఐటీలో సీటు సాధించిన శ్రీకర్ ని తల్లిదండ్రులు గంగిశెట్టి శ్రీకాంత్ మరియు శ్రావణి ఉపాధ్యాయులు శీన మరియు నరేందర్ తో పాటు గ్రామస్తులు అభినందించారు.

# ఆరోగ్య పరిరక్షణలో భాగంగా వీక్లీ పెరేడ్..

**పోలీస్ శాఖలో ఫిజికల్ ఫిట్నెస్ చాలా కీలకం.**

**క్రమశిక్షణతో విధులు నిర్వహించి, జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలి..:**

**జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్**



సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక) జూన్ 14

జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఆదేశానుసారం ఈ రోజు తేది: 14.06.2025 నాడు పోలీసు పరేడ్ గ్రౌండ్స్ నందు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న సివిల్, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు సిబ్బందికి డియస్పీ నరేందర్ ఆధ్వర్యంలో వీక్లీ పరేడ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఒక ప్రకటనలో ఎస్పీ గారు మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో ఫిజికల్ ఫిట్నెస్ చాలా కీలకం అని, శారీరకంగా, మానసికంగా ఫిట్నెస్ తో ఉన్నప్పుడే ఎలాంటి పరిస్థితులలోనైనా విధులను సమర్థవంతంగా నిర్వర్తించగలమని, ఫిట్నెస్ ను కాపాడుకోవడానికి ప్రతి రోజు వ్యాయామం, యోగా వంటివి చేయాలని సూచించారు. అధికారులు, సిబ్బంది వీధి నిర్వహణలో అంకిత భావంతో పని చేయాలని, తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. విఐపి పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్ గా విధులు నిర్వహించే అధికారులు విఐపి భద్రత విషయమై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయా పోలీసు స్టేషన్ పరిధిలో గల సస్పెక్ట్స్, హిస్టరీ షీటర్ల గురించి పూర్తి అవగాహన కలిగి, నిఘా ఉంచాలని అన్నారు. మన చుట్టూ జరుగుతున్న ఆస్థి సంబంధిత నేరాలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ క్రైమ్స్, ఆన్లైన్ బెట్టింగ్స్ గురించి ప్రజలలో కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ వీక్లీ పెరేడ్ నందు ఎఆర్ డియస్పీ నరేందర్,



ఆర్.ఐ.లు రామారావ్, రాజశేఖర్ రెడ్డి, ప్లటూన్ ఇంచార్జ్ లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరు మోదీకి అండగా ఉంటూ దేశాన్ని మరింత అభివృద్ధి బాటలో నడిపించుకుందాం

**ముస్తాబాద్ మండల బీజేపీ అధ్యక్షుడు సొల్ల క్రాంతి కుమార్**

**ముస్తాబాద్ ప్రతినిధి జూన్ 14 (తెలంగాణ పత్రిక)**

సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్.. సబ్ కా ప్రయత్న్.. సబ్ కా విశ్యావాస్ అనే మంత్రంతో ప్రతి పౌరుడిని అభివృద్ధి బాటలోకి తీసుకవచ్చిన ఘనత దేశ ప్రధాని నరేంద్రమోది అని ముస్తాబాద్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు సొల్ల క్రాంతి కుమార్ అన్నారు.ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో భాజాప ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మండల నాయకులు మాట్లాడారు.గడిచిన 11 సంవత్సరాలలో నరేంద్రమోది నాయకత్వంలో దేశం అనేక సంక్షేమం, అభివృద్ధి మార్గంలో నడిచిందన్నారు. దేశం మొత్తం విక్సిత్ భారత్ లక్ష్యాన్ని చేరే దిశగా ఏకతాటిపై ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. నూతన, స్వయంపూర్ణ, సురక్షిత,



సాధికార, అభివృద్ధి చెందిన భారతాన్ని నిర్మించడంలో మనందరిలో దృఢమైన సంకల్పం ఉందన్నారు.ఇది ప్రధాని మోదీ కలమాత్రమే కాదని,140 కోట్ల భారతీయుల ఆశయంగా మారిందని వెల్లడించారు. దేశ వ్యాప్తంగా ఎలాంటి అవినీతికి తావివ్వకుండా అభివృద్దే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని వెల్లడించారు.సంక్షేమం తో పాటు దేశ రక్షణ, తీవ్రవాదుల ఏరివేతతో ప్రపంచ దేశంషలోనే భలమైన శక్తిగా భారత్ ను నరేంద్ర మోదీ తీర్చిదిద్దుతున్నారని అన్నారు.రానున్న రోజుల్లో తెలంగాణలో భాజాప అధికారం దక్కించుకోవడంతో పాటు, కేంద్రంలో కమలం మరోమారు అధికారంలోకి రాబోతుందని వెల్లడించారు.అనేక పథకాలను ప్రతి పేదవాడికి చేరే విధంగా కృషి చేస్తున్న ప్రధాని మోదీకి ప్రతి ఒక్కరం అండగా ఉంటూ దేశాన్ని మరింత అభివృద్ధి బాటలో నడిపించుకుందామని నాయకులు వెల్లడించారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ మేరుగు అంజాగౌడ్,పట్టణాధ్యక్షులు మెంగని మహేందర్, మండల ఉపాధ్యక్షులు ఏదునూరి గోపి, గుండవెనీ తిరుపతి,జిలెళ్ళ మల్లేశం నాయకులు వరి వెంకటేశ్, చిట్నేని శ్రీనివాస్ రావు, పప్పుల శ్రీకాంత్, తాంద్ర రామ్ గోపాల్ కోల క్రిష్ణ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, చీకోటి మహేశ్, బాల్ రెడ్డి , భగత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

**మధ్య భారతంలో జరుగుతున్న ఆదివాసులపై హత్య ఖండాను నిలిపివేయాలి**

**వామపక్ష పార్టీల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డిమాండ్**

**వరంగల్ జిల్లా జూన్ 14 (తెలంగాణ పత్రిక)**

వరంగల్ జిల్లా కేంద్రంలోని ఎం సీ పి ఐ యు ఆఫీసులో వామపక్ష పార్టీల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో, కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న ఆపరేషన్ కగారు పేరుతో మావోయిస్టు పార్టీపైన చేస్తున్న దాడులను ఆపివేయాలని, ఆదివాసీలపై జరుగుతున్న హత్యాకాండను దాడులను ఆపాలని, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు కొనసాగించాలని, మధ్యభారతంలో జరుగుతున్న ఆదివాసీలపై అత్యాకాండను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ (ఎంఎల్) రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మోడేమ్ మల్లేశం, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించిన వామపక్ష పార్టీల నాయకులు న్యూ డెమోక్రసీ రాష్ట్ర, జిల్లా నాయకులు నున్న అప్పారావు, గంగుల దయాకర్ , రాచర్ల బాల రాజు, ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి పెద్దారపూ రమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు జనగాం కుమారస్వామి, భారత్ బచావో







జిల్లా నాయకులు ప్రవీణ్, సిపిఎం జిల్లా నాయకులు సిపిఐ ఎమ్మెల్ జిల్లా నాయకులు బైరబోయిన ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈ రోజు అంగన్వాడీలో బడిబాట అక్షరాభ్యాసం చేయటం జరిగింది.

**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 14)**



ఖమ్మం జిల్లాలో 18వ డివిజన్ నందు అంగన్వాడీ స్కూల్ నందు ఈ రోజు బడిబాట మరియు అక్షర అభ్యాసం కార్య క్రమం చేయటం జరిగింది ఈ కార్య క్రమం కు సి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ 18వ డివిజన్ కార్పొరే టర్ మందడపు లక్ష్మీ మనోహర్ ,మరియు డివిజన్ నాయ కులు అదే విధం గా మహిళలు , ముస్తాఫ్ నగర్ సెక్టార్ సూపర్వైజర్ సిహెచ్ విజయలక్ష్మి హెల్త్ సూపర్వైజర్ సత్యనారాయణ , అంగ న్వాడి టీచర్లు B.ధనలక్ష్మి,G. కృష్ణవేణి,Ch. పద్మ మరి యు ఏఎన్ఎం ఉమారాణి, ఆశా విజయ పాల్గొనడం జరి గింది.

# ఇంటికి పెద్ద కొడుకులగ సహాయపడుతున్న నర్సింగారావు

**మల్లాపూర్ జూన్ 14 (తెలంగాణ పత్రిక)**



మల్లాపూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు ప్రోసిడింగ్ పత్రాలు అందజేయడానికి విచ్చేసిన నియోజకవర్గ ఇన్చార్జ్ నర్సింగారావు మాట్లాడుతూ ఎవరైతే మొట్టమొదలు ఇల్లు కట్టుకొని గృహప్రవేశం చేస్తారో వారికి పదివేల రూపాయలు నగదు మరియు కుటుంబ సభ్యులకు బట్టలు ఇస్తానని వాగ్దానం చేసినారు లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు మా ఇంటికి ఒక పెద్దాయన లాగా సహాయం చేస్తున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో మల్లాపూర్ మండలానికి 720 ఇండ్లు రావడం చాలా గర్వకారణం రోటి కపడా మకాన్ అనే నినాదం కాంగ్రెస్ పార్టీ గత 50 సంవత్సరాలుగా దేశ ప్రజలకు ఎన్నో రకాలుగా సహాయ సహకారాలు అందజేస్తోంది అదే స్ఫూర్తితో ఈరోజు భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ప్రతి పేదవాడికి ఇల్లు ఉండాలి అని సంకల్పంతో ముందుకు వెళ్లాలని సూచించారు.

# విలేజ్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ పసల్వాది గ్రామంలో.



**సంగారెడ్డి జోన్ 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ఫర్ మీది. టి మాణిక్యం.....**

సంగారెడ్డి మండలం పసల్వాది గ్రామంలో చాకలి వెంకటేశం జ్ఞాపకార్థంగా పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల విలేజ్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్నం మాణిక్యం మాజీ డిసిసిబి వైస్ చైర్మన్, మరియు గ్రామ మాజీ సర్పంచ్ పట్నం నిర్మల దేవి, టోర్నమెంట్ ను ప్రారంభించారు. పట్నం మాణిక్యం మాట్లాడుతూ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. చాకలి వెంకటేశం జ్ఞాపకార్థంగా క్రికెట్ టోర్నమెంట్ ఆడడం సంగారెడ్డి మండలంలోని పసల వారి గ్రామంలో అభినందనీయమని ఆయన తెలిపారు. క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని ప్రతి విద్యార్థి క్రీడలను రోజు ఆడుతూ ఉంటే ఏదో ఒక క్రీడలో నైపుణ్యం చేకూరుతుందని ఆయన తెలిపారు. శరీరం గట్టి పడటంతో పాటు క్రీడలను ఆడితే ప్రతి విద్యార్థికి ఆయన శుభాకాంక్షలు తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎదులాపురం మున్సిపాలిటీ ముఖ్యనాయకుల సమావేశంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ. దుర్గా ప్రసాద్.

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 14)



ఖమ్మం లోని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం లో ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 32 వార్డ సంబంధించి ముఖ్య నాయకుల సమావేశం లో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్,క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి, నియోజక ఇంచార్జి శ్రీనివాస్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎదులాపురం మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా ఎలా ముందుకు వెళ్ళాలి అలాగే స్థానిక సంస్థల ఎన్నికలను ఎలా ఎదుర్కోవాలి అని వారు ముఖ్య నాయకులకు సలహాలు మరియు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మద్దులపల్లీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్,రషీద్,తమ్మినేని.నవీన్, గోనె భుజంగ రెడ్డి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# గురుకుల మహిళా డిగ్రీ కళాశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**గోడ పోస్టర్ ను ఆవిష్కరించిన- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**తెలంగాణ పత్రిక,నల్లగొండ జూన్ 14:**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల, చర్లపల్లి, నల్లగొండ కళాశాల యందు 2025-26 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ ప్రవేశాలు ప్రారంభం కావడం జరిగింది. ఇందుకు సంబంధించిన గోడ ప్రతిని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆవిష్కరించారు. అర్హులైన మహిళా విద్యార్థులు జూన్ 23 తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అందుబాటులో ఉన్న కోర్సులు – బీఎస్సీ ( బిజెడ్సి, ఎంజెడ్సి,ఎంపీసీ,ఎంపీసీఎస్, ఎంఎస్సీఎస్, ఏంఎస్డిఎస్), బీకాం (బిఏ, సీఏ), బిఏ( హెచ్ఈపి).దరఖాస్తు చేసుకునే విద్యార్థులు పదవతరగతి, ఇంటర్మీడియట్ మార్కుల మెమో, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ,5 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో పాటుగా జనవరి 2025 తర్వాత పొందిన తాజా ఆదాయ ధృవీకరణ పత్రం ( గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 1,50,000/రూ.లోపు పట్టణ ప్రాంతాలకు చెందిన వారు 2 లక్షల రూపాయల లోపు ఉండాలి.) ఈ దరఖాస్తులను జత చేసి నేరుగా జూన్ 23 లోపు కళాశాలలో అందజేయాలని కలెక్టర్ గారు తెలిపారు. గోడ ప్రతి ఆవిష్కరణలో శ్రీ. ఎస్పీ రాజ్ కుమార్ (ప్రాజెక్ట్ డైరెక్టర్, హౌసింగ్ నల్లగొండ ), కళాశాల ప్రిన్సిపాల్ డా. పవిత్ర వాణికర్ష కళాశాల అడ్మిషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# స్నేహానికన్న మిన్న లోకాన లేదురా

**స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన యువకులు**



**మల్లాపూర్ జూన్ 14 (తెలంగాణ పత్రిక)**

మల్లాపూర్ మండలం గొర్రెపల్లి గ్రామానికి చెందిన మాదం నాగరాజు ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మరణించడం జరిగింది మండలానికి చెందిన అఖిల భారత యాదవ మహాసభ సభ్యులు అందరూ కలిసి దాతల రూపంలో వసూలు చేశారు. వారికి ఇద్దరు కూతుర్ల పేర్లతో ఇండియన్ పోస్టల్ ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా అకౌంట్ ఓపెన్ చేసి ఒక కూతురికి 75 వేల చొప్పున 150000 పోస్ట్ ఆఫీస్ లో వారి పేర్ల మీద జమ చేయడం జరిగింది ఇట్టి మొత్తాన్ని వారు మేజర్ అయ్యేవరకు తీయకూడదు అనే ఉద్దేశంతో వారి పెండ్లి సమయంలో వారికి చేయూతగా ఉంటాయని ఈ విధంగా చేసినట్లు అలాగే పెద్ద కూతురుని ఆరో తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యాభ్యాసానికై ఉచిత విద్యకు తగిన సహాయం అందిస్తామని తెలియజేశారు.అఖిల భారత యాదవ మహాసభ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధన రేకుల సంతోష్ యాదవ్ మండల అధ్యక్షుడు సంగ గంగరాజాం రాజా గంగారం అంజయ్య ప్రవీణ్ నరసయ్య రాజేందర్ రాజం మల్లేష్ ప్రసాద్ రాజన్న అన్ని గ్రామాల సభ్యులు పాల్గొన్నారు

# కాలం ముంచుకొస్తున్నా.. కదలని పనులు. తిరిగి చూడని సంబంధిత అధికారులు.

**ఏటూరునాగారం(ములుగు) జూన్14 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**

వర్షాకాలం ముంచుకొస్తుంది గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు గోదావరి వరద ప్రవాహానికి జంపన్న వాగు భారీ వరదకు లోతట్టు ప్రాంతమైన ఏటూరునాగారం మండల కేంద్రం రామన్నగూడెం గోదావరి ఒడ్డు కరకట్ట చివరి అంచు వరకు కోతకు గురై ప్రమాదపుటంచుల్లో ఉన్న రామన్నగూడెం గ్రామ లోతట్టు ప్రాంత ప్రజలభయాం దోళనకు గురవుతున్నారు. వర్షాకాలం రానే వచ్చింది ఇప్పటి వరకు జియో ట్యూబ్, జియో కవర్ పనులతో తాత్కాలికంగా మరమ్మత్తులు చేపట్టినప్పటికి గడిచిన సంవత్సరం కంటే ఈ సారి వర్షాలు ఎక్కువగా ఉన్నందున భారీ వరద ప్రవాహం వస్తే కరకట్ట తెగితే పూర్తి జలసమాధిగా మారుతుందని,భారీగా ప్రాణ,ఆస్తి నష్టాలు జరిగే అవకాశం ఉన్నందున ఇప్పటివరకు కనీసం పనులు కూడా ప్రారంభించని అధికారులను,ప్రభుత్వాన్ని లోతట్టు ప్రాంత ప్రజలు విమర్శిస్తున్నారు.2023 సంవత్సరం లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా రామన్నగూడెం పుష్కర ఘాట్ ,కోతకు గురైన కరకట్ట పరిస్థిని పరిశీలించి ప్రజా ముఖంగా కరకట్ట ఎత్తు పెంచడానికి కావాల్సిన పనులను ప్రారంభించడానికి వందల కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నామని ప్రకటించారు కానీ ఆశలు నిరాశ అయినవి.



**వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలు:**

ఏటూరునాగారం,రామన్నగూడెం, రాంనగర్ గ్రామాలకు చెందిన ప్రజలు లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు చేరడంతో అప్పటికప్పుడే అధికార యంత్రాంగం పూనారావాస కేంద్రాలకు తరలిస్తారు అక్కడ సరైన వసతులు లేక ప్రజలు అవస్థలు పడతారు. రాకపోకలకు ఆంతరాయం ఏర్పడుతుంది.విద్యార్థుల పాఠశాలకు వెళ్లలేరు,అత్యవసర సేవలకు ఆటంకం కలుగుతుంది.

**రెండు సంవత్సరాల నుండి తాత్కాలిక పనులతోనే సరి.**

గడిచిన రెండు సంవత్సరాల నుండి కోతకు గురైన కరకట్ట పనులు జియో ట్యూబ్ పనులతో గోదావరి లోపల ఉన్న ఇసుకను సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కట్టకు బలంగా ఇసుకను ఒడ్డుకు తరలించడం చేస్తున్నారు.



**ఏటా ఇసుక బస్తాలతో లక్షల రూపాయలు క్షణాల్లో నీటి పాలు.**

జిల్లా ,స్థానిక సంబంధించిన అధికారులు తూతూ మంత్రంగా ప్రతి ఏటా కోతకు గురైన చోట ఇసుక బస్తాలు నింపి వెయ్యగా మొదటి వరద ప్రవహానికే గోదావరిలో కలిసిపోతున్నాయి దీనితో ప్రతి ఏటా లక్షల రూపాయలు వృధా అవుతున్నాయి తప్ప ఫలితం మాత్రం శూన్యం. ఇప్పటికైనా అధికారులు, నియోజక వర్గ మంత్రి తక్షణమే స్పందించి ముంచుకొస్తున్న ప్రమాదం నుండి కాపాడాలని ఏ ఒక్క ప్రాణ ,ఆస్తి నష్టం జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# పద్మ పురస్కారాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**తెలంగాణ పత్రిక,నల్లగొండ జూన్ 14:**

కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అత్యున్నత పురస్కారాలైన పద్మ పురస్కారాలకు అర్హులైన వారి నుండి ఆన్లైన్లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు.పద్మశ్రీ, పద్మ భూషణ్, పద్మ విభూషణ్ అవార్డులు భారతదేశంలో అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటని,ఈ అవార్డులను 1954 సంవత్సరంలో ప్రారంభించడం జరిగిందని, ఈ పురస్కారాలను ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటిస్తారని కలెక్టర్ తెలిపారు.కళలు, సాహిత్యం ,విద్య, క్రీడలు, వైద్యం, సామాజిక సేవ, సైన్స్, ఇంజనీరింగ్, పబ్లిక్ అఫైర్స్, సివిల్ సర్వీస్, వాణిజ్యం, పరిశ్రమలు మొదలైన రంగాలలో విశిష్ట సేవలు అందించి విజయాలు సాధించిన వారికి ఈ అవార్డులు ఇస్తారని ఆమె తెలిపారు. జాతి, వృత్తి, లింగ బేధం లేకుండా అందరూ ఈ అవార్డులకు అర్హులని, 2026 సంవత్సరానికి ఇచ్చే ఈ పద్మ అవార్డుల కోసం నామినేషన్లు/సిఫార్సులను రాష్ట్రపతి పురస్కార్ పోర్టల్ https: //awards.gov.in ద్వారా స్వీకరించబడతాయని వెల్లడించారు. నామినేషన్లను జూలై 31, 2025 లోగా పైన పేర్కొన్న పోర్టల్లో అందుబాటులో ఉన్న ఫార్మాట్లో, గరిష్టంగా 800 పదాలకు మించకుండా వివరణాత్మక కథనం రూపంలో పంపించాలని తెలిపారు.అవార్డ్ కు ప్రతిపాదిస్తున్న వ్యక్తి యొక్క విశిష్టమైన , అత్యుత్తమ సేవ/కృషిని స్పష్టంగా తెలియజేయాలని, ఆన్లైన్లో నామినేషన్లు పంపడానికి అవసరమైన సూచనలు https: //awards.gov.in పోర్టల్లో అందుబాటులో ఉన్నాయని,అలాగే నియమ నిబంధనలు పద్మ అవార్డుల వెబ్సైట్: https: // padmaawards.gov.in లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నామినేషన్ల ఖరారు సమయంలో ప్రతిపాదిత వ్యక్తులు జీవితకాలం పాటు చేసిన కృషికి అత్యంత ప్రశంసనీయులని నిర్ధారించే అంశాలు, సమాజానికి వారి సేవ మరియు సాధనలలోని గొప్పతనం పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.పద్మ అవార్డు దేశంలో రెండవ అత్యున్నత పౌర పురస్కారం అయినందున రాష్ట్ర లేదా జాతీయ స్థాయిలో లేదా వారి సంబంధిత రంగంలో ఇప్పటికే ఏదైనా అవార్డు పొందిన వ్యక్తిని కూడా పరిగణనలోకి తీసుకోవడంజరుగుతుందని, సమాజంలోని బలహీన వర్గాలైన మహిళలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, దివ్యాంగులు మొదలైన వారిలో ప్రతిభావంతులను గుర్తించడానికి ఇది ఒక మంచి అవకాశం అని పేర్కొన్నారు. డాక్టర్లు శాస్త్రవేత్తలు మినహా ప్రభుత్వ ఉద్యోగులు , ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసేవారు పద్మ అవార్డులకు అర్హులు కారని తెలిపారు.జిల్లాలో పైన పేర్కొన్న రంగాలలో అత్యున్నత , విశిష్ట సేవలు అందించిన వారు జూలై 31 ,2025 లోగా రాష్ట్రపతి పురస్కార్ పోర్టల్ https:// awards.gov.in ద్వారా పద్మ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలని, ముఖ్యంగా మహిళలు ,షెడ్యూల్డ్ కులాలు, తెగలు, దివ్యాంగుల లో ప్రతిభావంతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.



# రైతులు రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**16 న వీడియో కాన్ఫరెన్స్ లో రైతులతో ముఖాముఖి - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**తెలంగాణ పత్రిక,నల్లగొండ జూన్ 14:**

ఆధునిక పంటల సాగు,పంటల యాజమాన్య పద్ధతులు, నూతన సాంకేతికత ద్వారా వ్యవసాయ సాగు, తదితర అంశాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు ఎప్పటికప్పుడు అందించే సూచనలు, సలహాలు ,రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు ,అభివృద్ధి కార్యక్రమాలపై రైతులకు తెలియజేసేందుకు గాను ఈనెల 16 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి "రైతు నేస్తం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరుకానున్న "రైతు నేస్తం" కార్యక్రమాన్ని జిల్లాలోని రైతులందరూ వీక్షించి సద్వినియోగం చేసుకునే విధంగా రైతు వేదికలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె రైతు నేస్తం కార్యక్రమం ఏర్పాట్ల విషయమై వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.నల్గొండ జిల్లాలో 140 రైతు వేదికలు ఉండగా,ప్రస్తుతం 32 రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ విధానం అందుబాటులో ఉందని,ఈనెల 16 న మరో 62 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ విధానం ప్రారంభం కానుందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి "రైతు నేస్తం" ద్వారా అందించే సూచనలు, సలహాలను రైతులందరూ విని సద్వినియోగం చేసుకునే విధంగా రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సిస్టం తోపాటు ,అవసరమైన పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ను ఏర్పాటు చేయాలని, మధ్యాహ్నం 3 గంటల వరకు ఆయా రైతు వేదికల పరిధిలోని రైతులు కనీసం 250 మంది సిద్ధంగా ఉండేలా జిల్లా వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి రైతు వేదికను పండగ వాతావరణంలో మామిడి తోరణాలు ,కొబ్బరి ఆకులు,పూలతో అలంకరించాలని చెప్పారు .రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ఏ రైతు వేదిక లో ఉన్న రైతులతోనైనా ముఖాముఖి మాట్లాడే అవకాశం ఉన్నందున ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని చెప్పారు. ప్రతి రైతు వేదికలోతప్పనిసరిగా మండల స్థాయి అధికారి హాజరుకావాలని, జిల్లా వ్యవసాయ అధికారి, సంబంధిత మండల ప్రత్యేక అధికారులతో కలిసి ముందే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. తహసిల్దార్, ఎంపీడీవో, మండల వ్యవసాయ,మండల విద్యాధికారులు అందుబాటులో ఉండాలని చెప్పారు. అదనపు కలెక్టర్ లు,ఆర్డీవోలు, వారికి అందుబాటులో ఉన్న రైతు వేదిక లో "రైతు నేస్తం" కార్యక్రమానికి హాజరు కావాలని, తను ఒక రైతు వేదికలో హాజరవుతానని కలెక్టర్ తెలిపారు."రైతు నేస్తం" కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులు ఆహ్వానించాలని చెప్పారు. రైతులు 16 న నిర్వహించే "రైతు నేస్తం" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.



# రేపు పాలేరు నియోజకవర్గ ముఖ్యనాయకులతో మంత్రి పొంగులేటి సమావేశం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 14)

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈనెల 15న ఆదివారం (రేపు) పాలేరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. పర్యటనలో భాగంగా ఉదయం 09.30గంటల నుంచి మధ్యాహ్నం 02.00గంటల వరకు పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో వేరువేరుగా సమావేశమవుతారని తెలిపారు. కావున ఆయా మండలాలకు చెందిన ముఖ్యులంతా సకాలంలో హాజరు కావాల్సిందిగా కోరారు. సమావేశం అనంతరం సాయంత్రం 04.30గంటల నుంచి తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు, రాజారం, సోలిపురం, కాకరవాయి గ్రామాల్లో పర్యటించి బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. కావున మండలంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను జయప్రదం చేయాలన్నారు.



# రిటైర్మెంట్ వృత్తికే కానీ వ్యక్తిత్వానికి కాదు

**- అడిషనల్ ఎస్పీ భీమ్ రావు**



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 14ఉద్యోగులకు పదవీవిరమణ తప్పదని, రిటైర్మెంట్ పదవికే కానీ వ్యక్తిత్వానికి కాదని అడిషనల్ ఎస్పీ భీమ్ రావు అన్నారు. పోలీస్ శాఖలో హెూంగార్డ్ గా 33 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న రామస్వామిని శనివారం జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా భీమ్ రావు మాట్లాడుతూ పోలీసులు విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందాలని అప్పుడే గుర్తింపు లభిస్తుందన్నారు.సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసినప్పటికీ మీ సేవలను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ సైదులు , ఆర్ ఎస్సై సుమన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్చకుల సంక్షేమానికి ప్రభుత్వ కృషి అభినందనీయం

**- రాజన్న సిరిసిల్ల జిల్లా డిడిఎన్ఎస్ అధ్యక్షులు**
**- రాచర్ల పార్థసారధి శర్మ (రాజు పంతులు)**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 14 అర్చకులు సంక్షేమ ఉద్యోగుల సంక్షేమ నిధి ట్రస్ట్ నుండి రాష్ట్ర ప్రభుత్వం అర్చకుల కోసం సంక్షేమ పథకాలను అమలు చేయడం ఆశించదగ్గ విషయమని రాజన్న సిరిసిల్ల జిల్లా డిడిఎన్ఎస్ జిల్లా అధ్యక్షులు రాచర్ల పార్థసారధి శర్మ (రాజు పంతులు) అన్నారు శనివారం రోజున పత్రిక ప్రకటన ద్వారా ఆయన తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిధి ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం, వివాహ, ఉపాసయనం, దహన సంస్కారాలకు, దివ్యాంగులైన అర్చకులకు ఆర్థిక సహకారం అందించేందుకు ముందుకు రావడం అభినందనీయం, మారుతున్న కాలానుగుణంగా ఆర్థిక స్థితిని మెరుగుపరచడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో యావత్ అర్చక సమాజం సంతోషంగా ఉన్నదని అర్చకుల కోసం ముఖ్యమంత్రి, దేవాలయ శాఖ మంత్రి రాష్ట్ర మంత్రులతో పాటు దేవాదాయ శాఖ అధికారులకు అర్చకుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు

# వృద్ధురాలి పై నగలు అపహరించిన గుర్తు తెలియని వ్యక్తి

గంగాధర జూన్ 14 (తెలంగాణ పత్రిక) : నమిలిగుండపల్లి గ్రామం వేములవాడ మండలానికి చెందిన గోలి వజ్రమ్మ అనే 80 సంవత్సరాల వృద్ధురాలు తన కూతురు ఇంటికి వెళ్లి తిరిగి శనివారం తన గ్రామానికి వెళ్తుండగా తన ఆరోగ్యం బాగా లేదు అని గంగాధర లోని ఆసుపత్రి లో చూపించుకోవడానికి అక్కడి బస్టాండ్ లో దిగి నడుచుకుంటూ వెళ్తుండగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తి వృద్ధురాలు దగ్గరకు వచ్చి నేను మీ గ్రామ కొత్త పంచాయతీ కార్యదర్శి అని, నేను నీకు పెన్షన్ ఇప్పిస్తాను అంటూ ఆమెను నమ్మించి ఆమె మెడలో ఉన్న తులం బంగారు గొలుసు, చెవులకి ఉన్న 12 గురియాల బంగారు నగలు మరియు 1000 రూపాయల నగదును తీసుకొని పారిపోయాడు అని వజ్రమ్మ స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా బాధితురాలు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్సై బీ. వంశీ క్రిష్ణ తెలిపారు.

# హనుమాన్ నగర్ సమస్యలపై సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ ముద్దం





**- తక్షణమే అధికారులకు ఆదేశాలు**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్ 14 తెలంగాణ పత్రిక : ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్లోని హనుమాన్ నగర్ లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ముద్దం నరసింహయాదవ్ పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా శనివారం హనుమాన్ నగర్ లో పాదయాత్ర చేస్తూ బస్తీ ప్రజలు సమస్యలు అడిగి తెలుసుకున్న కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్. అనంతరం హనుమాన్ నగర్ లో సమస్యలను విద్యుత్ సరఫరాలో లోవోల్టేజ్ వలన పలు సమస్యలు ఎదుర్కొంటున్నామని, ట్రాన్స్ఫారం, స్ట్రీట్ లైట్స్,ఎలక్ట్రికల్ పోల్స్, మంచినీళ్లు సరఫరా ఏర్పాటు,ఓపెన్ డ్రైనేజ్, రైన్ వాటర్ బయటికి వెళ్లే మార్గం ఏర్పాటు,చెత్త డంపింగ్ యార్డును,కుక్కల షెడ్డు తొలగించాలని,వాటర్ షెడ్ నీరు రోడ్డు మీద ప్రవహిస్తుంది వలన చిన్నపిల్లలు జారిపడి చెయ్యి విరగటం జరిగింది అన్ని,కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హనుమాన్ నగర్ కాలనీ వాసులు విన్నవించారు.అనంతరం కార్పొరేటర్ అధికారులకు తక్షణం మే సమస్యలు పై చర్యలు తీసుకుని,త్వరలో పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ కమిటీ సభ్యులు అధ్యక్షుడు పోచయ్య,జి.ఎస్ రెబ్బల, రవికుమార్,నరసింహరాజు,సతీష్,రమేష్, సంపత్,మల్లేష్,బాల రాజ్,టెంపుల్ రాజు,మట్టి శ్రీనివాస్,రమేష్ గౌడ్,జహంగీర్,కాలనీ మహిళలు,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# అహ్మదాబాద్ దుర్ఘటన విచారకరం -తీవ్ర దిగ్భ్రాంతిని గురి చేసింది



( తెలంగాణ పత్రిక)కొత్తగూడెం ఆర్ సి రిపోర్టర్ కొప్పుల రమేష్. కొత్తగూడెం ఆర్ సి జూన్ 14 (తెలంగాణ పత్రిక )గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్, లో,ఎయిర్ ఇండియా, విమానానికి ప్రమాదం జరిగి,265 మంది, దుర్మరణం చెందడం విచారకరమని,ఈ ఘటన యావత్ భారతదేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిందని, (తెలంగాణ పత్రిక) ఆర్ సి రిపోర్టర్ కొప్పుల రమేష్ అన్నారు. గరువారం,అహ్మదాబాద్,లో జరిగిన విమాన ప్రమాదంపై కొప్పుల రమేష్ స్పందిస్తూ ప్రమాద ఘటన హృదయ విధారకమని,అత్యంత బాధాకరమన్నారు. విమానయాన చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా దుర్ఘటన జరిగిందన్నారు. ఎలాంటి సంబంధం లేని హాస్టల్ లో భోంచేస్తున్న మెడికోల పై కూడా విధి వక్రించి వారిని చావుకు గురి చేసిందన్నారు. విమాన ప్రయాణికులకు,నిబ్బందికి,మరణించిన మెడికోలకు,కుటుంబాలకు ప్రగాఢ సంతాపం,సానుభూతిని, తెలియజేసిన, కొప్పుల రమేష్ తెలిపారు.

# తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న బీసీ సంఘం జిల్లా నాయకులు మాగా, నరేష్ యాదవ్ కొప్పుల రమేష్



కొత్తగూడెం ఆర్ సి జూన్ 14 (తెలంగాణ పత్రిక ) ఉమ్మడి రాష్ట్రం. కుటుంబ సమేతంగా తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న. బీసీ సంఘం నాయకులు. యాదవ సంఘం ముద్దుబిడ్డ. మన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి. నిత్యం ప్రజల మధ్య ఉంటూ. ప్రజాసేవ పని చేస్తున్న నాయకుడు. మన శ్రేయోభిలాషి. మన మాగం నరేశ్ యాదవ్. వారి కుటుంబ సభ్యులతో కలసి. పాల్గొన్న. బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు. హేమచంద్రాపురం పంచాయతీ ఇంచార్జ్. తరాల మహేష్ యాదవ్ దంపతులతో కలిసి పాల్గొన్న. తెలంగాణ పత్రిక ఆర్సి రిపోర్టర్. కొప్పుల రమేష్. ఆ దేవాది దేవుని సన్నిధిలో. అందరూ సుభిక్షంగా ఉండాలని. ఆ దేవాది దేవుడు దీవెనలు. కొత్తగూడెం నియోజకవర్గం ప్రజల మీద ఉండాలని. మనసారా కోరుకుంటూ. ఆ దేవాది దేవుని ప్రార్థిస్తున్నాను. యొక్క కార్యక్రమంలో. కొప్పుల రమేష్, తరాల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ని కలిసిన నూతన మదర్ థెరిస్సా మహిళ మండలి కమిటీ




నల్లబెల్లి జూన్ 14 (తెలంగాణ పత్రిక) నల్లబెల్లి మండలంలో నూతనంగా ఎన్నికైన మదర్ థెరిస్సా మహిళ మండలి కమిటీ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్స్ వైనాల అశోక్,ఇస్తారి శేఖర్,మండల యూత్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్,కిసాన్ సెల్ అధ్యక్షులు ఎడకుల సంపత్ రెడ్డి ,జిల్లా మునే%శీ%ధర్,జంగిలి మోహన్,అజ్మీరా తిరుపతి,బత్తిని మహేష్ ,బైకని కోటి ,వైనాల పవన్,రాజు తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 18న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు ప్రజాసంఘాల సమావేశాన్ని విజయవంతం చేయాలి



నర్సంపేట జూన్ 14 (తెలంగాణ పత్రిక) తెలంగాణలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బిసి రిజర్వేషన్ కేంద్రం చట్టం హక్కుల కోసం ఈనెల 18 తారీకు బుధవారం రోజున హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ తెలంగాణలోని జరుగుతున్న పలు అంశాలపై ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడానికి కొన్ని సంఘాల వ్యవస్థాపకులు కలిసి అందరూ సంచిత ఆలోచనతో మరి రానున్న సర్పంచి ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని ఏ కులాలకు అకులాలకు సంబంధించిన ఓటర్ల విధానాన్ని బట్టి ఆయా ప్రాంతాల సర్పంచ్ ఎన్నిక చేయడానికి పలు సంఘాలు పూర్తి సమిష్ట ఆలోచన తీసుకోవడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో అన్ని సంఘాల విధానాన్ని బట్టి డిబిఆర్పి సంఘము నుండి రాష్ట్ర కమిటీ నెంబర్ గా ఇమ్మడి బాబు కీలక బాధ్యతలు స్వీకరించనున్నారు ఈ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ దళిత ప్రజాసంఘాలు పార్టీలు విద్యాసంఘాలు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మేము విజ్ఞప్తి చేయుచున్నాము

# అంగన్వాడీ హక్కుల పరిరక్షణకై జూలై 9న సమ్మె

**- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్**




మహబూబాబాద్ జూన్ 14 (తెలంగాణ పత్రిక)కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అంగన్వాడీల హక్కులను హరించి వేస్తుందని, హక్కుల పరిరక్షణకై జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను అంగన్వాడీలు విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ కోరారు. శనివారం అంగన్వాడీ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షురాలు ఏసుమళ్ళ సంపూర్ణ అధ్యక్షతన జగన్నాధం భవనంలో జరిగింది. ఈ సమావేశంలో ఉపేందర్ పాల్గొని ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం కార్మికులు రక్త తర్పణం చేసి ప్రాణాలు త్యాగం చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని విమర్శించారు. ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ జులై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి ధార స్నేహాబిందు, నాయకులు మల్లికాంబ, స్వరూప, శైలజ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం కార్పొరేషన్ లో మాదిగలకు 9% రిజర్వేషన్ అమలు చేయాలి...




**- 60 డివిజన్లు లలో ఖచ్చితంగా యస్.సి. వర్గీకరణ అమలు చేయాలి.**
**- 44 వేల ఓట్లు ఉన్న మాదిగలకు డిప్యూటి మేయర్ పదవిని అన్ని పార్టీలు డిక్లయర్ చేయాలని డిమాండ్.**
**- కొత్తగూడెం మాదిగ ఐక్యవేదిక డిమాండ్**

కొత్తగూడెం ఆర్ సి జూన్ 14 (తెలంగాణ పత్రిక )కొత్తగూడెం టౌన్ జూన్ 14 (మనం న్యూస్ ) కొత్తగూడెం బస్ స్టాండ్ సెంటర్ సమీపంలోని,పకృతి ఆశ్రమంలో దళిత సంఘం నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశం మాదిగ వనభోజనాల కన్వీనర్ చదలవాడ సూరి అధ్యక్షతన నిర్వహించారు. మాదిగల ఐక్యవేదిక కార్యక్రమంలో అన్ని మాదిగ సంఘాల నాయకులు వేల్పుల భాస్కర్, తాండ్ర వెంకటేశ్వర్లు,బొమ్మెర శ్రీనివాస్, మోదుగ జోగారావు లు పాలుగొని మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు చేసి గ్రామాలను ఇష్టానుసారంగా కార్పోరేషన్ లో కలిపారని మండిపడ్డారు. ఈ కార్పొరేషన్ కుట్రపూరితమైనదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో నలిగిపోతున్న దళిత గిరిజనుల కు పూర్తి న్యాయం జరిగేలాగా డివిజన్లో ఏర్పాటు చేయాలని సూచించారు.కొత్తగూడెం కార్పొరేషన్ లో మాదిగలకు 9% రిజర్వేషన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తగూడెం మున్సిపాలిటీ కొత్తగా కార్పొరేషన్ గా 60 డివిజన్ లలో ఏర్పాటు చేశారన్నారు. ఇందులో భాగంగా ఖచ్చితంగా యస్.సి. వర్గీకరణ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.కార్పొరేషన్ కు డిప్యూటి మేయర్ గా మాదిగలకు డిక్లియర్ చేయాలని ప్రభుత్వానికి తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలను కోరిన మాదిగ ఐక్యవేదిక నాయకులు. ఈ కార్యక్రమంలో గడ్డం రాజశేఖర్, కనకం సూరి,కొండా జంపన్న,దూడపాక శివ, బండిపల్లి కిరణ్,కుంపటి నాగరాజు, బోట్ల శ్రీను, ఐలపొంగు సురేష్, గణిపాక సుధాకర్, దామోదర్, యస్వంత్,తదితరులు పాలుగోన్నారు.

## విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి



ముస్తాబాద్ ప్రతినిధి జూన్ 14 (తెలంగాణ పత్రిక) ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామానికి చెందిన బైతి రాజయ్య (48) %ం/శీ% మల్లయ్య శనివారం రోజున ఉదయం ఇల్లు కడిగిన తరువాత ఇంటి యొక్క సర్వీస్ వైరు వరండాలోని ఇల్లు కడిగిన నీటిలో పడగ దాన్ని పక్కకు జరుపుతుండగా ప్రమాదవశత్తు సర్వీస్ వైరు నీటికి తగలడంతో కరెంట్ షాక్ తగిలి పడిపోగా వెంటనే అతన్ని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయాడని మృతుని కూతురు బైతి శ్రావణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని ఎస్సై గణేష్ తెలిపారు.మృతుని భార్య 10 సంవత్సరాల క్రితం చనిపోయిందని మృతునికి ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నాడని తెలిపారు.

## అహ్మదాబాద్ దుర్ఘటన తీవ్ర దిగ్భ్రాంతిని గురి చేసింది

**- బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 14గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్,లో,ఎయిర్ ఇండియా, విమానానికి ప్రమాదం జరిగి,265 మంది, దుర్మరణం చెందడం విచారకరమని,ఈ ఘటన యావత్ భారతదేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిందని బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్ అన్నారు గురువారం,అహ్మదాబాద్,లో జరిగిన విమాన ప్రమాదంపై రమేష్ స్పందిస్తూ ప్రమాద ఘటన హృదయ విధారకమని,అత్యంత బాధాకరమన్నారు. విమానయాన చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా దుర్ఘటన జరిగిందన్నారు. ఎలాంటి సంబంధం లేని హాస్టల్ లో భోంచేస్తున్న మెడికోల పై కూడా విధి వక్రించి వారిని చావుకు గురి చేసిందన్నారు. విమాన పయాణికులకు,సిబ్బందికి,మరణించిన మెడికోలకు,కుటుంబాలకు ప్రగాఢ సంతాపం,సానుభూతిని, తెలియజేసిన రమేష్ తెలిపారు.

## ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలివ్వాలి



**- సీపీఎం నర్సంపేట పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్**
**- అర్హులైన పేదలకు పట్టాలిస్తామని ఎమ్మెల్యే దొంతి హామీ**

నర్సంపేట జూన్ 14 (తెలంగాణ పత్రిక) ఏండ్లుగా ఎదురుచూస్తున్న గుడిసె వాసులకు ఊరట లభించనుంది. 601/1 ప్రభుత్వ భూమిలో ఇండ్లు లేని నిరుపేదలు దాదాపు ఏడేళ్ల కిందట గుడిసెలు వేసుకుని కనీస సౌకర్యాలు లేకుండా జీవిస్తున్న సంగతి తెలిసిందే. ప్రతీ ఏడూ కనీస సౌకర్యాలైన మంచినీరు, మరుగుదొడ్ల కోసం అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఎట్టకేలకు స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుంటుండటంతో నిరుపేదల ఆశలు నెరవేరనున్నాయి. సీపీఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న ఇండ్లకి పట్టాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇండ్లు కట్టివ్వాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. వర్షాకాలం వచ్చిందంటే తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. పాములు, కీటకాలతో సావాసం చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులకు పట్టాల కోసం అనేక సార్లు దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే అర్హులైన పేదలందరికి పట్టాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చినట్లు పార్టీ పట్టణ భాద్యులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ నాయకులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, ఇప్ప సతీష్, కలకోట అనిల్,ఎండి ఫరిదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, జగన్నాథం కార్తీక్, దాసరి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈఓ ఎక్కడ....? ప్రైవేట్ స్కూళ్లలో తనిఖీలు శూన్యం

**- విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం నోట్ పుస్తకాలు యూనిఫామ్ స్కూల్లోనే తీసుకోవాలని హుకుం జారీ,**




కల్లూరు జూన్ 14 (తెలంగాణ పత్రిక)అమ్మో ..! జూన్ నెల వచ్చిందంటే మధ్యతరగతి నిరుపేద కుటుంబాలను చిదిమేస్తున్న కార్పొరేట్ స్కూళ్లు, ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నా..! ఫీజులు మాత్రం చెప్పినంత కట్టాల్సిందే..? రోజు రోజుకు కార్పొరేట్ ఆగడాలు పెచ్చుమీరుతున్నాయి. నర్సరీ నుంచి పదవ తరగతి దాకా లక్షల్లో ఫీజులు గుంజుతున్నారు. మధ్యతరగతి కుటుంబాలు తమ పిల్లల కోసం అప్పుల కోరల్లో అధిక వడ్డీ వ్యాపారుల దగ్గర ఇల్లు వాకిలి తాకట్టు పెట్టి. తమ పిల్లలను చదివించుకునే పరిస్థితి రావడం ప్రైవేట్ స్కూల్స్ లో అయితే తమ పిల్లలు ర్యాంకులు సాధిస్తారని ప్రచారాలు నమ్మి ప్రైవేట్ స్కూల్ గడప తొక్కితే.నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు కడితేనే ప్రైవేట్ స్కూళ్లలో అడ్మిషన్ ఇస్తామని చెప్పడంతో తమ పిల్లలు భవిష్యత్తు కోసం అప్పులు చేసి మరి కార్పొరేట్ స్కూల్లో చదివించడం గమనార్హం.పత్రికా విలేకరుల దగ్గరకు వచ్చి ఓ మధ్య తరగతి సామాన్యుడు ప్రైవేట్ స్కూళ్లపై ముచ్చటించిన సందర్భంగా ఆయన గోడు ఎల్లబోసుకున్నారు.! ప్రైవేట్ స్కూలుకు అనుమతులు ఉన్నాయా..? ప్రైవేట్ స్కూళ్లను తనిఖీలు చేస్తున్నారా..? ఫీజులు ఎంత కట్టాలి ప్రభుత్వ సూచన బోర్డులు ఏర్పాటు చేశారా.? ప్రైవేట్ స్కూల్స్ యూనియన్ పేరుతో ప్రభుత్వ అధికారులను బెదిరిస్తున్నారా.! ఫిట్నెస్ ఉన్న స్కూల్ బస్సులు తనిఖీ చేశారా.? డ్రైవింగ్ లైసెన్సులు ఉన్న డ్రైవర్లు ను నియమించారా.? నర్సరీ నుంచి పదవ తరగతి దాకా పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు విద్యా అర్హత సక్రమమైన.! ప్రైవేట్ స్కూళ్ళు ఫీజులపై ఆరోపణలు వస్తున్న విమర్శలు వెల్లువెత్తుతున్న తనిఖీలు చేసి చర్యలు తీసుకున్న దాఖలాలు ఏమైనా ఉన్నాయా..? ప్రైవేట్ స్కూల్లో,స్కూల్ యూనిఫామ్ నోట్ పుస్తకాలు తమ దగ్గరే తీసుకోవాలని హుకుం జారి చేస్తున్న ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు, అంతా సక్రమమేనా అధికారుల నిర్లక్ష్యంతో వా పోతున్న విద్యార్థుల తల్లిదండ్రులు.! ప్రవేట్ స్కూళ్లకు ప్లేగ్రౌండ్స్ ఉన్నాయా? నిబంధనలకు విరుద్ధంగా కాగితాలతో సరిపెట్టుకున్నారా.? విద్యార్థినీ విద్యార్థులకు అత్యవసర పరిస్థితులలో ఫైర్ సేఫ్టీ మెథడ్స్ నిబంధన మేరకు అందుబాటులో ఉన్నాయా.? అదనంగా ఎగ్జామ్ ఫీజులు, నవోదయ కోచింగ్ సెంటర్లు, ఐఐటి కోచింగ్ అంటూ ప్రత్యేకంగా జీవో ఏమైనా ఇచ్చారా.! ఎంఈఓ తనిఖీలు చేయకుండా కాగితాలతో సర్దుకుపోతున్నారా.? ఆర్జెడి కంటి తుడుపుకైనా ప్రైవేట్ స్కూళ్ల వైపు కన్నెత్తి చూడరు ఎందుకు.? ప్రైవేట్ స్కూల్ యూనియన్ పేరుతో డీఈవో నీ దారికి తెచ్చుకున్నారా ? ఎంఈఓ కి ప్రభుత్వ స్కూల్ల పై సవతి తల్లి ప్రేమ చూపించడం వల్లనే పదవ తరగతి పరీక్షా ఫలితాలలు చెప్పకనే చెబుతున్నాయి.! ప్రైవేట్ స్కూళ్లపై కన్నతల్లి ప్రేమ ఎందుకని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. రేపటి భావితరాలకు దారి చూపించాల్సిన విద్యార్థులు ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యానికి చితికి పోతున్నారా..? ప్రైవేట్ స్కూల్స్ కి కొమ్ముకాస్తున్న అధికారులు ఎవరు.? జూన్ నెల వస్తే అమ్మో జూన్ నెల అని పిల్లల తల్లిదండ్రులు బెంబేలెత్తుతున్నారు. కార్పొరేట్ విద్య పేరుతో లక్షల రూపాయల ఫీజులు గుంజుతున్న డబ్బు మత్తుతో నిద్రపోతున్న ఉన్నతాధికారులు. తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్న చోద్యం చూస్తున్న వైనం అధికారులను వివరణ అడుగుదామంటే అందుబాటులోకి రారు. ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయరు. ట్రై చేస్తే బ్లాక్ లిస్ట్ లో పెడతారు. అధికారుల తీరుపై సర్వత్ర విమర్శలు వెలుగుతున్నాయి. ఇప్పటికైనా ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అని అధికారులు తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# రైతు నేస్తం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 14జూన్ ( తెలంగాణ పత్రిక) ఈ నెల 16 సోమవారం జరుగు రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడుతారని, ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. సోమవారం నిర్వహించి రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సాయంత్రం నాలుగు గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడునున్న నేపథ్యంలో కార్యక్రమ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో శనివారం కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న 58 రైతువేదికలలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. సోమవారం అన్ని రైతు వేదికలను పండుగ వాతావరణం లో మామిడి తోరణాలు, రంగవల్లులతో అలంకరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం రెండున్నర గంటలకే రైతు వేదిక వద్దకు రైతులు చేరుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఆడియో మరియు వీడియోలో ఎటువంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా సరిచూసుకోవాలని ఏవైనా సమస్యలు ఉంటే రేపటిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతు వేదికలకు విచ్చేసే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మహిళా రైతులు కూడా పెద్ద ఎత్తున హాజరు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలను పలకాలని అధికారులకు సూచించారు. ప్రతి రైతు వేదికలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ మరియు మండల స్థాయిలో ఎంత మంది రైతులకు ఎంత మొత్తంలో రైతు భరోసా జమ అవుతున్నదో వివరాలను అందుబాటులో ఉంచాలన్నారు. రైతు వేదికలకు పెద్ద ఎత్తున రైతులు హాజరవుతారు కాబట్టి, రైతు వేదికల వెలుపల ఏబిసిడి డ్రైవ్ పై అవగాహన కల్పించే విధంగా స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతు నేస్తం కార్యక్రమానికి రైతు వేదిక పరిధిలో మునగ సాగు చేపట్టి లబ్ధి చేకూరిన రైతులను ఆహ్వానించి వారి ద్వారా ఇతర రైతులకు మునగ సాగు ద్వారా వచ్చే లాభాలపై అవగాహన కల్పించాలన్నారు. రైతు నేస్తం కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏపీఎంలు కూడా హాజరు కావాలని, దాని ద్వారా వారు మహిళా సమైక్య సభ్యులకు అజోల్ల పెంపకం, బయోచార్ తయారీ, చేపల పెంపకం తదితర వాటిపై సభ్యులకు అవగాహన కల్పించడం ద్వారా వారు ఆర్థికంగా





అభివృద్ధి చెందవచ్చు అని కలెక్టర్ సూచించారు. ఇంకుడు గుంతల నిర్మాణంలో దేశం మొత్తం జిల్లా వైపు చూస్తుందని దీనికి సహకరించిన ప్రతి అధికారి, ఉద్యోగస్తులను కలెక్టర్ అభినందించారు. రానున్న వర్షాకాలంలో ఎక్కడైతే వర్షం నీరు నిలుస్తుందో అక్కడ వెంటనే ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం...

**-చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాట్రేవుల ఐలయ్య యాదవ్**

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,జూన్, 14(తెలంగాణ పత్రిక) రక్తదానం ప్రాణదానంతో సమానమని చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాట్రేవుల ఐలయ్య యాదవ్ అన్నారు. ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఐటీ మాస్టర్ ఆధ్వర్యంలో శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు క్యాతం సతీష్, శామంతుల శ్యామ్ లు ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా నాయకులు..చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాట్రేవుల ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో చిట్యాల జర్నలిస్టులు మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాట్రేవుల ఐలయ్య యాదవ్ మాట్లాడారు. రక్తదానం మహాదానమని, రక్తదానంతో ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని, రక్తదానం చేశాక మనసుకు సంతృప్తి, పరోపకారం చేశామన్న భావన కలుగుతుందన్నారు. ప్రపంచంలో ఎంతోమంది లుకేమియాతో బాధపడుతున్న చిన్నారులు కావచ్చు, ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తులు కావచ్చు, ఆపరేషన్ లో చికిత్స పొందుతున్న తల్లులు కావచ్చు, ఎవరైనా సరే మీరు చేసే రక్తదానం వల్ల వారికి రెండవ జీవితం ప్రసాదించినట్లవుతుందన్నారు. వైద్యరంగంలో పరిశోధనల మూలంగా ఎంతో ఆధునిక పరిజ్ఞానం వచ్చిన..ఎన్ని మార్పులు చేపట్టిన రక్తానికి ప్రత్యామ్నాయం ఇంకా కనుక్కో లేదన్నారు. కాబట్టి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని కాపాడే ఒకే ఒక మార్గం రక్తదానమన్నారు. రక్తానికి దేశంలో డిమాండ్ ఎక్కువగా ఉన్న తరుణంలో..రక్తదానం చేసి..ప్రాణ దాతలుగా



నిలవండన్నారు. రక్తదానం దినోత్సవం సందర్భంగా కాట్రేవుల ఐలయ్య యాదవ్ రక్తదాతలకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

# రైతులకు రైతు భరోసా వెంటనే విడుదల చేయాలి

**- అదిక ధరలకు విత్తనాలు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలి**

సదాశివపేట,జూన్ 14, (తెలంగాణ పత్రిక ) అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి ప్రజా సమస్యలు పరిస్కారం అయ్యే వరకు సిపిఎం పోరాటం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అదిక ధరలకు విత్తనాలు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.సదాశివ పేట్ మండల కేంద్రం లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా కాలయాపనం చేస్తున్నదని అన్నారు. రైతులందరికీ రైతు రుణమాఫీ చేసిన మని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఆచరణలో ఎక్కడ పూర్తిస్థాయిలో అమలు కాలేదన్నారు. వర్షాకాలం ప్రారంభమవు తున్న నేటికీ రైతులకు విత్తనాలు ఎరువులు అందుబాటులో లేకుండా ఉన్న పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నది అన్నారు. బ్యాంకుల ద్వారా రైతన్నకి రుణాలు ఇవ్వాల్సింది పోయి నేటికీ రుణాలు ఇవ్వకుండా ప్రభుత్వం బ్యాంకర్లు నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు.అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల




స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం చేస్తాం అని అన్నారు.ప్రజల్ని రైతులని సమీకరించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వి. ప్రవీణ్,,సిపిఎం పార్టీ మండలం నాయకులు రమేష్ గౌడ్, భూషణం, టీ యెషబు,, దశరథ్ నర్సింలు, అనిల్,ఎండీ ఖయ్యుమ్, తదితరులు పాల్గొన్నారు

## వాసవి వనిత క్వీన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాన్ టు డెస్క్



హుజురాబాద్ జూన్ 14 (తెలంగాణ పత్రిక) హుజరాబాద్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వాసవి వనిత క్వీన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో డాన్ టు డెస్క్ లో భాగం గా వాసవి డయాగ్నోస్టిక్స్ వారి సహకారం తో శనివారం రోజు హుజూరాబాద్ స్కూల్ గ్రౌండ్ నందు ఉచిత మధుమేహ నిర్ధారణ క్యాంపు నిర్వహించడం జరిగింది ఇందులో భాగం గా కొన్ని రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది. అలాగే మంథనపల్లి పంచముఖ ఆంజనేయ దేవాలయం కి ఒక 1000 లీటర్ల కల నీటి ట్యాంక్ ను అందజయబడినది మానసిక దివ్యాంగులను గుర్తించే కిట్ 1500 /- ను నిపిడ్ సంస్థకు అందజేయడం జరిగింది. మన దేశ జవాను గా పని చేసి రిటైర్ రామస్వామి ని సత్కరించడం జరిగింది.చెప్పులు కుట్టు మోచి పని చేసుతున్న రాజయ్య కి సన్మానం నిత్యావసర వస్తువులను పంపిణీ చేయడం జరిగింది. సరస్వతి పథకం కింద 100 లాంగ్ నోట్ బుక్స్ నిరు పేద విద్యార్థులకి పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాలు లో దాదాపు 300 మంది షుగర్ పరీక్ష చేయించుకున్నారు. హుజూరాబాద్ వాస్తవ్యులు అందరూ ఈ కార్యక్రమాలకు హాజరు అయి హర్షం వ్యక్తం చేశారు.దీనిలో క్లబ్ ఇంచార్జ్ కృష్ణవేణి , లచ్చయ్య,రీజియన్ చైర్మన్ కృష్ణ, అయిత రమ,జోనల్ చైర్మన్ నంగునూరి శైలజ ప్రెసిడెంట్ డా,,అర్చన నార్ల,ట్రెజరర్ చీకోటి త్రివేణి తదితరులు పాల్గొన్నారు.




# పాలకుల వైఫల్యం అధికారుల నిర్లక్ష్యం...

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జూన్ 14,బిహెచ్ఎల్ చౌరస్తా నుండి అమీన్ పూర్ బంధం కొమ్ము కనెక్టివిటీ రోడ్ పనులను వెంటనే ప్రారంభించాలని బీజేపీ నిరసన కార్యక్రమం,స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధి కోసం అని పార్టీలు మారతారు కానీ అభివృద్ధి మాత్రం శూన్యంశంకుస్థాపన ఐతే చేశారు గానీ పనులు ఎక్కడ సారుపనులు ప్రారభించి పూర్తి చేసే వరకు ఈ పోరాటం ఆగదుబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్,చందానగర్ డివిజన్, శ్రీదేవి థియేటర్ నుండి అమీన్పూర్ బంధంకొమ్ము వరకు కలిపే కనెక్టివిటీ రోడ్ 2018 లో శంకుస్థాపన చేసి దాదాపు 7 సంవత్సరాలు కావొస్తున్న పనులు ప్రారంభించక పోవడం వల్ల రోజు ప్రజలు నరకయాతన చూస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చుట్టుప్రక్కల కాలనీ వాసులు తెలియజేసిన నేపథ్యంలో రోడ్ పనులు తక్షణమే ప్రారంభించి వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చిరెడ్డి అధ్యక్షతన, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు, బీజేపీ నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీదేవి థియేటర్ నుండి అమీన్ పూర్ వరకు రోడ్ 15/07/2018 లో 4 కోట్ల మంజూరు అయ్యి శంకుస్థాపన చేశారనీ గుర్తుచేస్తూ దాదాపు 7 సంవత్సరాలు కావొస్తున్న పనులు ప్రారంభించడం చేతగాని ఎమ్మెల్యే అని ఎద్దేవా చేశారు, గతంలో పంచాయతీ ఉన్న సమయంలోనే ముంబై - నాగపూర్ హైవే కొరకు 150 ఫీట్ రేడియల్ రోడ్ ప్రపోజల్ ఉన్న రహదారి అని తెలియజేశారు, అసలు బిహెచ్ఎల్ నుండి వయా శ్రీదేవి థియేటర్ , అమీన్ పూర్ బంధం కొమ్ము వరకు జీహెచ్ఎంసీ 45 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, ఇవికాక గత ప్రభుత్వంలో టి యు ఎఫ్ ఐ డి సి ద్వారా 17 కోట్లు, ఎస్ డి ఎఫ్ ద్వారా 7 కోట్ల నిధులు, ద్వారా మంజూరు అవ్వగా పటాన్ చెరువు ఎమ్మెల్యే మాత్రం అమీన్పూర్ మున్సిపాలిటీ లో పనులు చేయించుకుంటున్నారు, కానీ మన దగ్గర 2 %ఎఎ% రోడ్ పనులు మాత్రం ప్రారంభం కాలేదని, ప్రతి రోజూ కొన్ని వేల సంఖ్యలో వాహనాలు, చుట్టూ ప్రక్కల దాదాపు 100 కాలనీల ప్రజలు తిరిగే ప్రాంతం కావడం వల్ల ప్రజలు ప్రతి రోజూ నరకం చూస్తున్నారని,ఇది ప్రభుత్వాల చేతకాని తనమా , ప్రజలు అధికారం ఇచ్చిన ఎమ్మెల్యే చేతగాని తనమా లేకా అధికారుల నిర్లక్ష్యమా అని ప్రశ్నించారు,ఎమ్మెల్యే ఏమో అభివృద్ధి కోసం పార్టీలు మారతారని ,అప్పటి నుండి ఇప్పటి దాకా అభివృద్ధి కోసం అన్ని పార్టీలు మారారు కానీ అభివృద్ధి పనులు మాత్రం ముందుకు వెళ్లడం లేదని అన్నారు, తక్షణమే రోడ్ పనులు ప్రారంభించి పూర్తి త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని,లేని పక్షంలో రోడ్ పనులు ప్రారంభించే వరకు ప్రజల తరపున రాస్తారోకోలు , ధర్నాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు, మన ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి , రఘునందన్ రావు తో మాట్లాడి వారితో కలసి పర్యటించి వీలైనంత త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు, దీనిపై చుట్టుప్రక్కల కాలనీ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్ నాయకులు, కంటేస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, మహిళా మోర్చ నాయకులు, వివిధ మోర్చల నాయకులు, కార్యకర్తలు, చుట్టుప్రక్కల కాలనీల అధ్యక్షులు ,ప్రజలు పాల్గొన్నారు.





# జాతీయ లోక్ అదాలత్ లో రూ.1.40 కోట్ల యాక్సిడెంట్ పాలసీ కేస్ పరిష్కారం...

**- సామరస్య పూర్వకంగా పరిష్కారం**
**- జాతీయ లోక్ అదాలత్ చరిత్రలో ఇంత పెద్ద క్లైమ్ చేయడం ఇదే మొదటి సారి**

కామారెడ్డి , జూన్ 14,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) జాతీయ లోక్ అదా లక్ లో మొదటిసారి కామారెడ్డి కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో రూ. 1.40కోట్ల ఇన్సూరెన్స్ పాలసీ క్లేమ్ సెటిల్మెంట్ చేశారు. ఈ సంఘటన జాతీయోపదల చరిత్రలోనే మొదటిసారి అని న్యాయ వాదులు తెలిపారు. కామారెడ్డి పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ కామారెడ్డి జిల్లా తాడువాయిలో ఉద్యోగరీత్యా కారులో వెళుతుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుని కుటుంబం శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ సహా పలువురు ప్రతివాదులపై కోర్టులో క్లైమ్ దాఖలు చేశారు.మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ (ఎం ఏ సి టి), జిల్లా కోర్టును న్యాయవాదులు టి దేవరాజ్ గౌడ్, నంద రమేష్, జె పి శ్రావణ్ గౌడ్ ద్వారా ఆశ్రయించి రెండు కోట్ల పరిహారం కోరారు. మధ్యవర్తిత్వం, పరిష్కారం కోసం కామారెడ్డి



జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సౌజన్యంతో చేపట్టిన చర్చలు సమన్వయ కృషి ఫలితంగా రెండు పక్షాలు ఒక సామరస్యపూరిత ఒప్పందానికి వచ్చాయి. ఇందులో ప్రతివాదులు రూ. 1.40 కోట్లను పరిహారంగా చెల్లించేందుకు అంగీకరించారు. శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలకు లో కామారెడ్డి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ( డి.ఎల్.ఎస్.ఏ) ఒక ముఖ్యమైన విజయాన్ని



నమోదు చేసింది. దాదాపు కోట్ల విలువైన ఒక మోటార్ యాక్సిడెంట్ క్లేమ్ కేసు సామరస్య పూరితంగా పరిష్కరించారు. జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ వరప్రసాద్ ఈ కేసులో పాత్ర వహించిన న్యాయవాదులను సహకరించిన ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులను అభినందించారు.

## నేడు దోమకొండ గడికోటలో సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం


**-దోమకొండ గడికోట ట్రస్ట్ మేనేజర్ బాబ్జి**



కామారెడ్డి, జూన్ 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి )సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోనీ దోమకొండ గడికోటలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గడికోట మేనేజర్ బాబ్జి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి ప్రాంత, పరిసర గ్రామాల ప్రజలకు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా 15 జూన్ ఆదివారం దోమకొండ గడికోట లో సామూహిక అక్షరాభ్యాస మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామనీ గడికోట ట్రస్ట్ మేనేజర్ బాబ్జి తెలిపారు. వేద పండితుల సమక్షంలో సరస్వతి పూజ అనంతరము చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం జరుగుతుందన్నారు.అక్షరాభ్యాసానికి కావలసినటువంటి పూజా సామాగ్రిని పలకలను చిన్నారులకు ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. కావున ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని వారి పిల్లల బంగారు భవిష్యత్తుకు తోడ్పడుతారని ఆశిస్తున్నాము. ఈ అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొనదలచిన చిన్నారుల తల్లిదండ్రులు సంప్రదించవలసిన నెంబర్ 9493143378, 9441957951, 9948137616 నెంబర్లుకు ఫోన్ చేసి వివరాలు తెలపాలని కోరారు.

# గంభీరావుపేటలో వికాసిత్ భారత సంకల్ప సభ సమావేశం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 14 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం రోజున వికసిత్ భారత్ సంకల్ప సభ సమావేశాన్ని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేష్ మండల స్థాయి బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జిలతో కలసి సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగ బిజెపి అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి హాజరయ్యారు ముందుగా మొన్నటి రోజున అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించిన వారికి నివాళులర్పించి వారికి సంతాపం తెలియజేశారు అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ సత్యనారాయణ బిజెపి మాజీ మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు గంట అశోక్ ముఖ్య అతిథిగా వచ్చిన మల్లారపు సంతోష్ రెడ్డి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ గడిచిన 11 సంవత్సరాల మోడీ హయాంలో ఎంతో అద్భుతమైన పరిపాలన అందించి దేశం అభివృద్ధికి నాంది పలికిన విషయాన్ని కార్యకర్తలు వివరిస్తూ పార్టీ చేపట్టిన కార్యచరణ పై



కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్ నుండి మొదలుకొని సర్పంచులు జడ్పిటిసిలు అన్నింటి గెలుపు కోసం ప్రతి ఒక్క భారతీయ జనతా పార్టీ కార్యకర్త కృషి



చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులతోపాటు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ముందు గానే మొదలైన భట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలు



**- ఈరోజు వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 14)తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా వైరా పట్టణంలో ని న్యూ లిటిల్ ఫ్లవర్స్ స్కూల్లో 10వ తరగతి విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఇజ్జగాని సత్యం (నిప్పు ) వైరా మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ శీలం నర్సిరెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు పొదిలి హరినాద్, మండల నాయకులు వెంకటేశ్వర్లు, ప్రణితి శ్రీను, పల్లపు కొండలరావ్, ధర్నా రాజశేఖర్, వినోద్, దినేష్, గురు తటిదారులు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# బెస్ట్ బ్లడ్ డోనర్ గా కామారెడ్డి కలెక్టర్ గవర్నర్ చేతుల మీదుగా సన్మానం

కామారెడ్డి ,జూన్ 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) హైదరాబాదులోని రాజ్ భవన్ లో రాష్ట్ర గవర్నర్ %ద% ప్రెసిడెంట్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ స్టేట్ చేతుల మీదుగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఎంతో ప్రతిష్టాత్మకమైన బెస్ట్ బ్లడ్ డోనర్ అవార్డు ను శనివారం అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక కామారెడ్డి జిల్లా కలెక్టర్ కు మాత్రమే ఈ అవార్డు రావడం గమనార్హం. గత సంవత్సరంనుండి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులుగా చేసిన సేవలకు గాను ముఖ్యంగా జిల్లాలో ఎక్కువ సంఖ్యలో రక్తదాన శిబిరాలు ప్రభుత్వపరంగా నిర్వహించడం వలన ఈ ప్రత్యేక అవార్డు పొందడం జరిగింది. ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో జిల్లా రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ ఎం రాజన్నతో కలిసి జిల్లా అధికారులు అందరితో రక్తదాన విషయంలో సమీక్ష జరిపేవారు. ప్రతి జిల్లా అధికారులు వారి సిబ్బంది తప్పక రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని మోటివేట్ చేయడం మూలంగా ప్రతి నెల రెండు ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది విరివిగా రక్తదానం చేసేవారు. ఇలా సేకరించిన రక్త యూనిట్లను జిల్లాలోని పేద ప్రజల ఆరోగ్య అవసరాల కొరకు వినియోగించేవారు. అవార్డును స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజల ఆరోగ్య అవసరాల దృష్ట్యా విరివిగా రక్తదాన శిబిరాలు నిర్వహించి రక్తాన్ని సేకరించి ప్రజల ఆరోగ్య అవసరాల నిమిత్తం అందించినందుకు చేసిన కృషికిగాను గవర్నర్ అవార్డు రావడం గర్వకారణమని, జిల్లా కలెక్టర్ గా మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులుగా ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని, రక్తాన్ని స్వీకరించడంలో తనతో పాటు కృషిచేసిన ఇండియన్ రెడ్ క్రాస్



సొసైటీ జిల్లా చైర్మన్ రాజన్న, వైస్ చైర్మన్ నాగరాజు గౌడ్, స్టేట్ ఎంసీ మెంబర్ సంజీవరెడ్డి, ఐఆర్సిఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులు, జిల్లా ప్రజలు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇకముందు కూడా ఈ సేవలను కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

## గ్రాండ్ గా వీరంశెట్టి యానివర్సరీ వేడుకలు



తెలంగాణ పత్రిక, జూన్ 14ఖమ్మం స్టాపర్/వైరా: వైరా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో వీరంశెట్టి సీతారాములు,దుర్గ భవాని దంపతుల వివాహ వార్షికోత్సవ, వైరా రేచర్ల బజార్ నందు గ్రాండ్ గా నిర్వహించారు .ఈ సందర్భంగా వీరంశెట్టి సీతారాములకు పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి, రేచర్ల నాగేశ్వరావు, రేచర్ల సత్యంతో పాటు పలువురు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు సంఘం కాపు సభ్యులు పాల్గొన్నారు

## హైవే పై హోటల్స్, దాబాలు, రెస్టారెంట్ల యాజమాన్యం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నేర నియంత్రణ సహకరించాలి

**- హోటల్స్ వద్ద ప్రమాదాలు జరగకుండా తగు నివారణ చర్యలు తీసుకోవాలి**

**- అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు**

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**

తెలంగాణ పత్రిక,నల్లగొండ జూన్ 14:జిల్లాలో హైవేల పైన ఉన్నటువంటి హోటల్స్, దాబాలు, రెస్టారెంట్లలో అసాంఘిక కార్యక్రమాలు, ప్రమాదాల నివారణ, నేర నియంత్రణకు పోలీసు వారి సూచనలు, నిబంధనలు పాటించాలని జిల్లా ఎస్పీ అన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలో హైవే పైన ఉన్న హోటల్స్, దాబాలు, రెస్టారెంట్ల నిర్వహకుల యజమానులతో నిర్వహించిన సమావేశంలో హైవే పైన ఉన్నటువంటి అన్ని దాబాలు, హోటల్స్‌లో వారికి ఎదురయ్యే సమస్యల గురించి అడిగి తెలుసుకొని మాట్లాడుతూ ప్రతి హోటల్, దాబాలో కచ్చితంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, ఏదైనా దొంగతనాలు, నేరాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. అలాగే హోటల్స్, దాబాలు వద్ద వాహనదారులు ఆగే సమయంలో




అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటి నియంత్రణకు హైవే పైన వాహనాలు నిలపకుండా, హోటల్స్ వద్ద సరైన పార్కింగ్ ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలని, రాంగ్ రూట్ ప్రయాణ నియంత్రణకు సంబంధిత హోటల్స్ వద్ద సెక్యూరిటీ ఏర్పాటు చేసుకోని, వాహనదారులకు తగు సూచనలు తెలియజేయాలని సూచించారు. దాబాలు వద్దకు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి పోయే వాహనదారుల వివరాలు తీసుకుని సంబంధిత పోలీస్ స్టేషన్ ప్రతి రోజు తెలియజేయాలని అన్నారు. దాబాలు, హోటల్స్‌లో మద్యం, గంజా విక్రయించడం, సేవించడం వంటి అసాంఘిక కార్యక్రమాలు



నిర్వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. ప్రతి హోటల్, దాబాలో మద్యం సేవించరాదని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఎవరైనా ఇతర ప్రాంతాల నుంచి మద్యం గంజా ఇతర మత్తు పదార్థాలు తీసుకొని వచ్చి సేవిస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ కి గాని డయల్ 100 కి సమాచారం అందిస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, టూ టౌన్ సిఐ రాఘవరావు, యస్బి సీఐ రాము, యస్.ఐ సైదులు, హోటల్స్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో పనిచేసే వారికే సమాజంలో గుర్తింపు

మునగాల – ప్రతినిధి, జూన్ 14, (తెలంగాణ పత్రిక ) అంకిత భావంతో పనిచేసే వారికే సమాజంలో గుర్తింపు లభిస్తుందని పోస్టల్ డిపార్ట్మెంట్ ఎస్పీఎం దయాకర్ అన్నారు. పోస్టల్ శాఖ లో గత 45 సంవత్సరాలుగా నిబద్ధతతో పనిచేసి నేడు పదవీవిరమణ పొందిన నాగార్జునపు బ్రహ్మచారిని ఘనంగా సన్మానించారు. ప్రతి ఒక్కరూ తమ వృత్తిని అంకిత భావంతో పని చేసి ప్రతి ఒక్కరి ఆదరాభిమానాలు పొందరని అన్నారు. అనంతరం ఉద్యోగులు ఘనంగా సన్మానించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంవో అశోక్, బీపీఎంలు వెంకట రెడ్డి, హరి, సందీప్, దివ్య, మోతిలాల్, సనీల్, తదితరులు పాల్గొన్నారు.



## వెంకటకృష్ణ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన గన్నోజు గోవిందమ్మ.

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 14) ఖమ్మం రూరల్ 59వడివిజన్ దానవాయిగూడెంలో యలగందుల వెంకటకృష్ణ ఇటీవల బైక్ యాక్సిడెంట్ లో అకాలమరణం పొందారు అది తెలుసుకున్న ఖమ్మం సీసీ జిల్లా విశ్వబ్రాహ్మణ మహిళా సంఘం అధ్యక్షురాలు గన్నోజు గోవిందమ్మ దశదినికార్యక్రమాల సందర్భంగా ఆ కుటుంబాన్ని పరామర్శించి వారికి 1000రూపాయలు ఆర్థిక సహాయం చేసి మీ కుటుంబానికి తోడుగా ఉంటామని ధైర్యం చెప్పారు ఈకార్యక్రమంలో 59వడివిజన్ విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు.



## యువత స్వయంకృషితో ఎదగాలి...

**- మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్**

ఆమనగల్లు జూన్ 14 తెలంగాణ పత్రికయువత స్వయంకృషితో ఎదగాలని రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. శనివారం మండలంలోని సలార్పూర్ గ్రామంలో మౌనిక మహేష్ దంపతులు నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ మణికంఠ డిజిటల్ ఫోటో స్టూడియోను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ యువత ఒకరిపై ఆధారపడకుండా స్వయంకృషితో ఎదిగినప్పుడే దేశం అభివృద్ధిలో పయనిస్తుందన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలు రాలేదని నిరాశ చెందకుండా తమలో ఉన్న ప్రతిభను వెలికి తీసి స్వయంకృషితో ఎదగాలన్నారు. స్వయంకృషితో వ్యాపారం ప్రారంభించిన సందర్భంగా వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సువాలి పంతు, ఎంపీటీసీ ప్రియ



రమేష్, మాజీ డైరెక్టర్ లాక్ అలీ, మాజీ వార్డు సభ్యులు బాబా, శంకర్, జగన్ నాయకులు అంజద్, నరేష్, హైదర్, జంగయ్య, రమేష్, గోపాల్, కుమార్, లక్ష్మణ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు షాక్‌తో పాడి గేదె మృతి...

తుర్కపల్లి, జూన్ 14 (తెలంగాణ పత్రిక) కరెంటు షాక్ తో పాడి గేదె మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఆకుల యాదగిరి కి చెందిన పాడి గేదే మేస్తున్న సమయంలో కరెంటు స్తంభానికి ఉన్న వైరు తెగిపడి ఫినిషింగ్ వైర్ పై పడటంతో పాడి గేదెకు కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. పాడి గేదపై ఆధారపడి జీవించే నిరుపేద కుటుంబానికి తీవ్ర నష్టం వాటిల్లిందని, సుమారు 1,50,000 పాడి గేదె మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు.



## గంభీరావుపేటలో వికాసిత్ భారత సంకల్ప సభ సమావేశం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 14 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం రోజున వికసిత్ భారత్ సంకల్ప సభ సమావేశాన్ని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేష్ మండల స్థాయి బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జిలతో కలసి సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగ బిజెపి అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి హాజరయ్యారు ముందుగా మొన్నటి రోజున అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించిన వారికి నివాళులర్పించి వారికి సంతాపం తెలియజేశారు అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ సత్యనారాయణ బిజెపి మాజీ మండల అధ్యక్షులు సీనియర్



నాయకులు గంట అశోక్ ముఖ్య అతిథిగా వచ్చిన మల్లారపు సంతోష్ రెడ్డి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ గడిచిన 11 సంవత్సరాల మోడీ హయాంలో ఎంతో అద్భుతమైన పరిపాలన అందించి దేశం అభివృద్ధికి నాంది పలికిన విషయాన్ని కార్యకర్తలు వివరిస్తూ పార్టీ చేపట్టిన కార్యచరణ పై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్ నుండి మొదలుకొని సర్పంచులు జడ్పిటిసిలు అన్నింటి గెలుపు కోసం ప్రతి ఒక్క భారతీయ జనతా పార్టీ కార్యకర్త కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులతోపాటు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సుంకిశాలలో అంబరాన్నంటిన గ్రామదేవతల పండుగ సంబరాలు...

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూన్ 14.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో కట్ట మైసమ్మ తల్లి.పోచమ్మతల్లి.ఈదమ్మతల్లి. పండుగలను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవార్ల ఆలయానికి చేరుకొని బోనాలు ఒడిబియ్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు డప్పు చప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం పలువురు మాట్లాడుతూ గ్రామస్తులందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో చల్లగా ఉండాలని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు చెరుకు శివయ్య గౌడ్ పైళ్ల ఆనంద్ రెడ్డిమొగిలిపాక నరసింహ ఈతాప రాములు కొండల్ రెడ్డి కొమ్మగాని



జంగయ్య కాటెపల్లి ఉపేందర్ మంగ జగన్ కవిడే కిష్టయ్య. వెంకట్ రెడ్డి యువకులు.మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఐవిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం

**- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు**

కామారెడ్డి ,జూన్ 14,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ 12 వ వార్షికోత్సవం సందర్భంగా జూన్ 14 నుండి జూలై 6 వరకు జాతీయ అధ్యక్షుడు అశోక్ అగర్వాల్, ఐవిఎఫ్ సెంట్రల్ కమిటీ సభ్యులు గంజి రాజమౌళి గుప్తా,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా సూచనల మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలలో భాగంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది,ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు మాట్లాడుతూ 29 రాష్ట్రాలలో రక్తదాన శిబిరాలు నిర్వహించి లక్ష యూనిట్ల రక్తాన్ని సేకరించాలని దానిలో భాగంగానే తెలంగాణలో 3 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం కోసం ఈ శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు,వైద్యరంగం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని రక్తదాతలు ప్రాణదాతలు అని, 29 వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన




కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ అందించడం జరిగింది,రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను కీ చైన్లను అందజేయడం జరిగింది,34 మంది ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ ఫరీదా, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమిల్ హైమద్, వెంకటరమణ,సాయి కృష్ణ,మోతే రాజిరెడ్డి,ప్రమోద్,అరుణ్,పోశెట్టి లు పాల్గొన్నారు

## ఆర్‌ఎస్‌ఎస్ నాయకులను కలిసిన మద్దిశెట్టి

సత్తుపల్లి జూన్ 14 (తెలంగాణ పత్రిక) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లోని ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలంలో ఆర్.ఎస్.ఎస్ నాయకులను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం శుభాకాంక్షలు తెలిపారు.ఎన్సిపి ఎన్డిఏ కూటమి పలు కీలక అంశాలను చర్చించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు ఆయనతోపాటు సీనియర్ నాయకులు పాల్గొన్నారు



## ఆత్మీయ మిత్రునికి అంతిమ వీడ్కోలు పలికిన చిన్ననాటి మిత్రులు

మల్లాపూర్ జూన్ 14 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ గ్రామానికి చెందిన నారి తుక్కారాం(32) రెండున్నర సంవత్సరాల క్రితం బ్రతుకు తెరువు కోసం మలేషియాకు వెళ్ళాడు. గత పది రోజుల క్రితం మలేషియాలో అకస్మాత్తు గా గుండెపోటుతో మరణించడం జరిగింది.



ఈ రోజు పార్థివదేహం స్వగ్రామామైన మల్లాపూర్ చేరుకోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మిత్రులు అందరూ కలిసి, బందు మిత్రుల సహకారంతో కీ. శే. నారీ తుక్కారాం అంత్యక్రియలు ఘనంగా నిర్వహించి వీడ్కోలు పలకడం జరిగింది.

# జగిత్యాలలో ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్




**- మూడు ద్విచక్ర వాహనాలు వెండి ఆభరణాలు స్వాదీనం**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 14ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న రూరల్ మండలం తాటిపల్లి, ప్రస్తుత నివాసం జగిత్యాలకు చెందిన వడ్లూరి నాగరాజును అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు టౌన్ సిఐ కరుణాకర్ తెలిపారు.ఇతని వద్ద నుండి 3 ద్విచక్ర వాహనాలు, ఇటీవల మడేలేశ్వర స్వామి దేవస్థానంలో దొంగిలించిన 10 గ్రాముల వెండి స్వాదీనం చేసుకున్నట్టు సిఐ వివరించారు.

# నూతనంగా నియమితులైన జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ ను కలిసి పుష్పగుచ్చం అందజేసిన తెలంగాణ పత్రిక రిపోర్టర్స్



తెలంగాణ పత్రిక జూన్ 14 జగిత్యాల జిల్లా ప్రతినిధిజగిత్యాల రూరల్ సిఐ సుధాకర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ పత్రిక స్టేట్ ఇంచార్జ్ కామని శ్రీనివాస్, తెలంగాణ పత్రిక స్టేట్ బ్యూరో పురాణం సురేష్, ఉమ్మడి కరీంనగర్ బ్యూరో గంగాధరి సురేష్

# 33 సార్లు రక్తదానం చేసిన బక్కురి ఫౌండేషన్ చెర్మన్ నరేష్




భీమారం: తెలంగాణ పత్రిక జూన్ 14 భీమారం మండల కేంద్రానికి చెందిన బక్కురి ఫౌండేషన్ చెర్మెన్ బక్కురి నరేష్ 33 సార్లు రక్తదానం చేసి పలువురి ప్రాణాలను కాపాడారు.రక్తదానం చేయడమే కాకుండా బక్కురి ఫౌండేషన్ ద్వారా పలువురు యువకులకు రక్తదానం పై అవగాహన కల్పిస్తున్నాడు. రక్తందానంకు సంబంధించిన ఒక వాట్సప్ గ్రూపును ఏర్పాటు చేసి రక్తదాతల వివరాలను అందులో పొందుపరుస్తున్నాడు. రక్తంఅవసరం ఉన్న వారికి రక్తం అందేలా తమ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్నాడు...

# ఎమ్మార్పీఎస్ మొగుళ్లపల్లి మండల ఇన్చార్జిగా నేరెళ్ల ఓదెలు మాదిగ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, జూన్, 14(తెలంగాణ పత్రిక) ఎమ్మార్పీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల ఇన్చార్జిగా నేరెళ్ల ఓదెలు మాదిగను నియమించడం జరిగిందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ లు పోగు వెంకటేశ్వరరావు మాదిగ, రుద్రారపు రామచంద్ర మాదిగ, సుంచు రాజు మాదిగలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన నేరెళ్ల ఓదెలు మాదిగ మాట్లాడారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల చంద్ర మొగిలి మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు బుల్లి బాబు మాదిగ, నోముల శ్రీనివాస్ మాదిగ, దోర్నాల రాజేందర్ మాదిగలకు ఎమ్మార్పీఎస్ ఉద్యమ వందనాలు తెలియజేస్తూ..రాష్ట్ర కమిటీ ఇచ్చిన ఆదేశాలను వమ్ము చేయకుండా మొగుళ్లపల్లి మండలంలో అన్ని గ్రామాలు సందర్శించి..గ్రామ కమిటీల పునర్మానం చేపట్టి..గ్రామ గ్రామాన జులై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ జెండా పండుగను విజయవంతం జరిగేలా కృషి చేస్తానన్నారు.

# భారతదేశంలో ఇస్లాం ఫోబియా కథనాల గురించి వాస్తవాలు

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్14జూన్ ( తెలంగాణ పత్రిక)అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థలు మరియు న్యాయవాద సమూహాల నుండి పెరుగుతున్న ఆరోపణలతో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర పరిశీలనలోకి వచ్చింది. ఇస్లాం ఫోబియా పెరుగుతోందని వాదనలు ఉన్నాయి. అయితే, ఈ వాదనలలో చాలా వాటిని నిశితంగా పరిశీలిస్తే, అతిశయోక్తి, తప్పుడు సమాచారం మరియు కొన్నిసార్లు ఉద్దేశపూర్వక వక్రీకరణ యొక్క పునరావృత నమూనా కనిపిస్తుంది, వీటిని తరచుగా అధికారిక డేటా, వాస్తవ తనిఖీదారులు మరియు భారతదేశ స్వతంత్ర న్యాయవ్యవస్థ ఎదుర్కొంటాయి.జనవరి 2024లో, హ్యూమన్ రైట్స్ వాచ్ తన దక్షిణాసియా బులెటిన్‌లో ఉత్తరప్రదేశ్‌లో ఒక ముస్లిం యువకుడు తన విశ్వాసం కోసం దాడి చేయబడ్డాడని చూపించే వీడియోను ప్రస్తావించింది. ఈ వీడియో వైరల్ అయింది మరియు అనేక అంతర్జాతీయ మీడియా సంస్థలు దీనిని ఉదహరించాయి. అయితే, ఆల్ట్ న్యూస్‌లోని ఫ్యాక్ట్-చెకర్లు ఈ ఫుటేజ్‌ను 2022లో జరిగిన ఒక రోడ్డు రేజ్ సంఘటనగా గుర్తించారు, దీనికి మతపరమైన ఉద్దేశ్యం లేదు. ఉత్తరప్రదేశ్ పోలీసులు మతపరమైన కోణాన్ని తోసిపుచ్చుతూ అధికారిక ప్రకటన విడుదల చేశారు మరియు తప్పుదారి పట్టించే శీర్షికలతో వీడియోను వ్యాప్తి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. బూమ్ లైవ్, ఇండియా టుడే ఫ్యాక్ట్ చెక్ మరియు పిఐబి ఫ్యాక్ట్ చెక్ ఇలాంటి సందర్భాలను ఫ్లాగ్ చేశాయి, ఎంపిక చేసిన ఫుటేజ్ మరియు ధృవీకరించలేని సాక్ష్యాలను ఉపయోగించి మతపరమైన కథనాలను కల్పించే లేదా సంచలనాత్మకంగా మార్చే ధోరణిని వెల్లడిస్తున్నాయి.భారతదేశ చట్టపరమైన చట్రం లౌకికవాదానికి బలంగా కట్టుబడి ఉంది. రాజ్యాంగంలోని 14, 15, మరియు 25 అధికరణల చట్టం ముందు సమానత్వాన్ని మరియు మతాన్ని స్వేచ్ఛగా ప్రకటించే, ఆచరించే మరియు ప్రచారం చేసే హక్కును హామీ ఇస్తున్నాయి.%అ%బాధితులకు పరిహారం చెల్లించాలని ఆదేశించడంతో పాటుగా స్వతంత్ర దర్యాప్తులు ఆదేశించడం మరియు ద్వేషపూరిత ప్రసంగాలకు శిక్ష విధించడం వంటి మత ఘర్షణలకు సంబంధించిన విషయాలలో న్యాయవ్యవస్థ నిరంతరం జోక్యం చేసుకుంటోంది. 2023లో ఢిల్లీ హైకోర్టు, స్టేట్ వర్సెస్ అంకిత్ శర్మ కేసులో, 2020 అల్లర్ల సమయంలో హత్యకు పాల్పడినట్లు తేలిన వారికి జీవిత ఖైదులను సమర్థించింది, మతపరమైన గుర్తింపులతో సంబంధం లేకుండా న్యాయవ్యవస్థ బలమైన తీర్పులు ఇవ్వడానికి వెనుకాడదని నిరూపించిందిదేశంలో చట్టాన్ని అమలు చేసే సంస్థలు కూడా ఉన్నాయిద్వేషపూరిత ప్రసంగాలపై నిష్పక్షపాతంగా నిఘా ఉంచడం, నేరస్తులపై కేసులు నమోదు చేయడం దీనికి నిదర్శనం దస్నా, ఘజియాబాద్‌కు చెందిన యతి నర్సింహానంద్ ఇస్లాం వ్యతిరేక ప్రకటనలతో వార్తల్లో నిలుస్తున్నాడు. హెూం మంత్రిత్వ శాఖ ప్రకారం డిసెంబర్‌లో తాజా నివేదికను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. దేశవ్యాప్తంగా మత హింస కేసులు గతంతో పోలిస్తే 12.5% ??తగ్గింది. కాగా మహారాష్ట్ర, తమిళనాడు వంటి రాష్ట్రాలు 2024లో పది కంటే తక్కువ సంఘటనలు జరిగినట్టు నివేదించబడ్డాయి. ప్రోయాక్టివ్ కమ్యూనిటీ కారణంగా గణనీయమైన మెరుగుదల ఔట్రీచ్ మరియు పోలీసింగ్ కార్యక్రమాల ద్వారా ఎన్‌సిఆర్‌బి గణాంకాలు మతపరమైన హింస కేసుల్లో నేరారోపణలు పెరిగాయని ధృవీకరిస్తున్నాయి. అదే విధమైన సవాళ్లను ఎదుర్కొంటున్న ఇతర దేశాలతో పోల్చితే నమోదైన ద్వేషపూరిత నేరాల సంఖ్య గణాంకపరంగా తక్కువగానే ఉంది. స్వతంత్ర భారతీయ జర్నలిస్టులు మరియు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు నిజమైన మతపరమైన ఉద్రిక్తతలు మరియు తప్పుడు కథనాలను బహిర్గతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.. ది వైర్, స్క్రోల్ ఇన్ మరియు ఇండియా స్పెండ్ మతపరమైన సంఘటనల వెనుక ఉన్న సామాజిక-రాజకీయ కారకాలపై విస్తృతంగా నివేదించాయి, అదే సమయంలో తప్పుడు సమాచారం వెలువడినప్పుడు దిద్దుబాట్లు లేదా వివరణలను కూడా ప్రచురించాయి. మార్చి 2024లో, ది క్వింట్ మధ్యప్రదేశ్‌లో ఆరోపించిన “బీఫ్ మాంసం గొడవ” గురించి వైరల్ క్లెయిమ్‌ను పరిశోధించింది, ఎఫ్‌ఐఆర్ వివరాలు మరియు ప్రత్యక్ష సాక్షుల ఖాతాల ఆధారంగా, ఈ సంఘటన మతంతో సంబంధం లేని ఆస్తి వివాదమని తెలింది. ఇంకా ఈ కథనాన్ని అంతర్జాతీయ బ్లాగులు “హిందూ గుంపు గొడవ” అని ఆరోపిస్తూ హెడ్‌లైన్స్‌తో భారీగా ప్రచారం చేశాయి.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2023లో జరిగిన జి 20 ఇంటర్‌ఫెయిత్ డైలాగ్‌తో సహా పలు ఫోరమ్‌లలో ఈ సమస్యను ప్రస్తావించారు, అక్కడ అతను ఇలా పేర్కొన్నాడు: “భారతదేశం యొక్క బలం దాని వైవిధ్యంలో ఉంది. మన రాజ్యాంగం లేదా సంస్కృతిలో ద్వేషానికి స్థానం లేదు.” అదేవిధంగా, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, అంతర్జాతీయ నో బెడ్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఓరియోర్ నెస్ట్ డా-డైమెంట్ వ్రేటీ ఫ్యాక్ట్స్ ఆన్ ది గ్రౌండ్ అని పిలుస్తారు.” కొంతమంది విశ్లేషకులు ఈ ప్రచారాలు భౌగోళిక రాజకీయ ప్రేరణతో ఉన్నాయని వాదించారు. సమూహాలు విస్మరిస్తూ భారతదేశాన్ని ఎంపిక చేసుకుంటు వారి స్వంత పెరట్లో హక్కుల ఉల్లంఘన” అని చెప్పారు. ఆసియా సొసైటీ పాలసీకి చెందిన ప్రొఫెసర్ సి.రాజ మోహన్ ఇన్స్టిట్యూట్. “ఇది




మానవ హక్కుల గురించి తక్కువ మరియు మరిన్ని సైద్ధాంతిక పరపతి, భారతదేశం, బహుత్వ సమాజం వలె, సంక్లిష్టతను ఎదుర్కొంటుందని, ఇంటర్-కమ్యూనిటీ డైనమిక్స్. కానీ వర్ణన దేశం యొక్క క్రమపద్ధతిలో ఇస్లాం ఫోబియా అంటూ అనుభావిక మద్దతు లేదు మరియు విస్మరిస్తుంది.

**రాజ్యాంగ మరియు న్యాయ విధానాలు:**

మైనారిటీ హక్కులను చురుకుగా పరిరక్షించారు. తప్పుడు సమాచారం, ఉద్దేశపూర్వకంగా లేదా అజాగ్రత్తగా ఉంటే, అది రక్షించడానికి క్లెయిమ్ చేస్తు కొందరు శాంతికి ముప్పు కలిగిస్తున్నారని, వాస్తవాలను ఆయుధాలుగా లేదా వైరల్ ఆగ్రహంతో పాతిపెట్టే సమయంలో, ధృవీకరించడం మరియు సమతుల్యం చేసే బాధ్యత దేశీయ మరియు అంతర్జాతీయ సమాజంపై ఉంది. భారతదేశం లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నందున, దాని సవాళ్ల నుండి దూరంగా చూడకుండా, మరింత దగ్గరగా, మరింత నిజాయితీగా మరియు మరింత న్యాయంగా చూడాలని ప్రపంచాన్ని ఆహ్వానిస్తోందన్నారు.

# కామారెడ్డి జిల్లా రక్తదాతల సేవలు అభినందనీయం...

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా. సిహెచ్ వి ఆర్ ఆర్ వరప్రసాద్**

కామారెడ్డి ,జోన్ 14,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జూనియర్ మరియు యూత్ విభాగం ఆధ్వర్యంలో ఆర్కే డిగ్రీ మరియు పీజీ కళాశాలలో నిర్వహించిన ఉత్తమ రక్తదాతల పురస్కారాల అభినందన,సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తికి ఆర్కే ఎన్ సిసి విద్యార్థులు గౌరవ వందనంతో స్వాగతం పలకడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సిహెచ్ వి ఆర్ ఆర్ వరప్రసాద్,జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి లు మాట్లాడుతూ కామారెడ్డి రక్తదాతలు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని,17 సంవత్సరాల నుండి రక్తదాన కార్యక్రమాలు నిర్వహి స్తూ,తక్కువ సమయంలోనే తలసేమియా చిన్నారుల కోసం మూడు వేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం సామాన్యమైన విషయం కాదని ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తూ చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్న డాక్టర్ బాలు ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని,రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడాలని అన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ సామాజిక సేవకులు సర్వ్ నీడి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు గౌతమ్ మాట్లాడుతూ రక్తదానం చేయాలంటే మంచి మనసు ఉండాలని,మానవత్వం ఉన్న వ్యక్తులు మాత్రమే రక్తదానానికి ముందుకు వస్తారని అలాంటి రక్తదాతలకు కామారెడ్డి జిల్లాలో కొదవలేదని అన్నారు.రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నందుకు కామారెడ్డి రక్తదాతల సమూహ సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు.సంవత్సర కాలంలో మూడు నుండి నాలుగు సార్లు రక్తదానం చేసిన 24 మందికి పురస్కారాలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్కే విద్యాసంస్థల సీఈవో జైపాల్ రెడ్డి, కామారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద రమేష్,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్,ఉపాధ్యక్షులు వెంకటరమణ,డీన్ నవీన్, ప్రిన్సిపాల్ లు గోవర్ధన్ రెడ్డి,శంకర్, మోతే రాజిరెడ్డి,శివకృష్ణ,అంజల్ రెడ్డి అవార్డు గ్రహీతలు పాల్గొనడం జరిగింది.

# కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన పథకాలను ప్రజలకు చేరవేయాలి

**- వికసిత్ భారత్ కి అడుగులు వేస్తున్న దేశం - మోదీ పాలనపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి**

**- 11 ఏళ్ళ పాలనను 11ఏళ్ళ సేవగా నిర్వహిస్తున్నాం - వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**





నర్సంపేట జూన్ 14 (తెలంగాణ పత్రిక)భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గం 11 ఏళ్లు మోదీ పాలనల కార్యక్రమానికి వరంగల్ జిల్లా కో కన్వీనర్ వద్దేపల్లి నరసింహారాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి హాజరయ్యారు%ౌ%ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనపై ఏర్పాటుచేసిన మొక్కలు నాటుట కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నరేంద్ర మోదీ చేసిన అభివృద్ధి పథకాలు, సాధించిన ఆరి?క ప్రగతి ఫలాలను ప్రజలకు వివరించాలన్నారు. గ్రామగ్రామాన మోదీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు చెప్పాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు వారీ కుటుంబ సభ్యుల సంఖ్య ప్రకారం ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలన్నారు.140 కోట్ల మంది భారతీయుల ఆశీస్సులతో, అందరి భాగస్వామ్యంతో మన దేశం వివిధ రంగాలలో వేగవంతమైన మార్పులకు సాక్ష్యంగా నిలిచిందని, 'సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్' అనే సూత్రాలతో నడుస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం వేగంతో పాటు సున్నితత్వంతో మార్పులు తీసుకువచ్చిందని అన్నారు. ఆర్థిక వృద్ధి నుండి సామాజిక అభివృద్ధి వరకు, ప్రజలకు సంబంధించిన అందరినీ కలుపుకొనిపోయేతత్వంతో సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించామని తెలిపారు.“మా సమష్టి విజయానికి మేం గర్విస్తున్నాము. అదే సమయంలో, వికసిత్ భారత్ ను నిర్మించడానికి ఆశ, విశ్వాసం, సంకల్పంతో ముందుకు సాగుతున్నాం. “దేశంలోని పలు రంగాలలో తీసుకువచ్చిన మార్పుల వివరాలను వెల్లడిస్తూ, అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలు, 'వికాస్‌వాద్'ను ప్రధాన స్రవంతిలోకి మోడీ తీసుకువచ్చారని, ఇది రాజకీయ చర్చ, 2014లో భారత ప్రధానిగా నరేంద్ర మోడీ పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి, 'దేశం ఫస్ట్' తన ప్రతి విధానానికి మార్గదర్శకంగా ఉందని అన్నారు. ఎన్డీయే హయాంలో దేశంలోని 81 కోట్ల మందికి పైగా ప్రజలు ఉచితంగా ఆహార ధాన్యాలు (రేషన్ బియ్యం) పొందుతున్నారు. 15 కోట్ల ఇళ్లకు పైగా నల్లా నీటి కనెక్షన్లు వచ్చాయి. అర్హులైన నిరుపేదల కోసం 4 కోట్ల ఇళ్లు నిర్మించాం. దేశవ్యాప్తంగా 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మించాం. 68 లక్షల వీధి వ్యాపారులకు రుణాలు ఇచ్చాం. స్టార్టప్స్, చిన్న వ్యవస్థాపక సంస్థలకు ఏకంగా 52.5 కోట్ల రుణాలు ఇవ్వడంతో పాటు కరోనా సమయంలో 20 కోట్ల మంది మహిళలకు పలు పథకాల ద్వారా నగదు సహాయం అందించమని తెలిపారు.తదనంతరం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో చారిత్రాత్మక విజయాలతో మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకొని ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిన భారత్ అని రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం దృఢ సంకల్పంతో సాకారమైన అనేక లక్ష్యాలను గురించి, ఆయన నాయకత్వంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన పథకాలను ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంటుంది అన్ని దానికి అనుగుణంగా మున్సిపల్ లో ప్రతి బూత్ స్థాయి వరకు మోడీ కార్యక్రమాలను పథకాలను తీసుకువెళ్లాలని ఈ సమావేశంలో సూచన చేయడం జరిగింది. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థవంతమైన నిర్ణయాత్మక నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. వికసిత్ భారత్ లక్ష్యం సహకారం దిశగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుంది అని అన్నారు, ఎన్నో చారిత్రాత్మక విజయాలతో మోది ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది అని, ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకొని యావత్ దేశం ప్రధానమంత్రి అభినందనలు తెలుపుతుంది అని అన్నారు, అదేవిధంగా ఆపరేషన్ సీందూర్ చారిత్రాత్మక విజయం సాధించిన నేపథ్యంలో శక్తివంతమైన భారతదేశంలో చూసి యావద్దేశం గర్విస్తుందని కొనియాడారు, ఆపరేషన్ సిందూర్లో మన బలగాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు ప్రతి భారతీయుడికి గర్వకారణం, మన బలగాలు సరిహద్దు అవతల ఉన్న ఉగ్రవాద శిబిరాలను అత్యంత ఖచ్చితత్వంతో ధ్వంసం చేయడం అద్భుతం, ఉగ్రవాదంపై పోరుకు ఆపరేషన్ సింధూర్ ప్రపంచవ్యాప్తంగా కొత్త ఒరవడిని సృష్టించింది అని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు,జిల్ నాయకులు,మండల నాయకులు , పదాధికారులు, నర్సంపేట నియోజవర్గ మండలాల అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ మెంబర్స్,ప్రధాన కార్యదర్శులు,వివిధ మోర్చా అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు .

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdi and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

# మూగజీవులకు అందని ప్రభుత్వ వైద్యం

**- ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి**
**మార్చుకోవాలని బిజెపి డిమాండ్.**

తల్లాడ,( తెలంగాణ పత్రిక)జూన్-14తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం దాటిన పాడి పశువులకు మాత్రం ఎటువంటి వైద్య సౌకర్యాలు కల్పించలేని పరిస్థితిలో ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని బిజెపి పార్టీ ఆరోపించారు. పాడి పశువులకు వైద్యం అందించే ప్రక్రియలు గ్రామాలలో గోపాలమిత్ర ఏటువంటి వేతనాలు అందటం లేదని ప్రభుత్వ దృష్టికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం మాత్రం శూన్యంగా కనిపిస్తుంది. దీనిద్వారా గ్రామాలలో పాడి పశువులకు గోపాలమిత్రాలు సరైన మెడికల్ క్యాంపులు వైద్యం అందించలేకపోతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో పాడి పశువులకు నత్తల నివారణ మందులు క్యాల్షియం మందులు ఉచితంగా పంపిణీ చేసేవారని పశుగ్రాస విత్తనాలు కూడా అందించే వారని బిజెపి పార్టీ తెలిపారు. కొన్ని హాస్పటలలో పశు



వైద్య సిబ్బంది కూడా లేని పరిస్థితి ఏర్పడిందని మండల పరిధిలోని పెద్ద గ్రామాలలో కూడా వైద్య సిబ్బంది గోపాలమిత్రా సిబ్బంది లేరని తక్షణమే ప్రభుత్వం సిబ్బంది నీ నియమించి పశువులకు తగిన వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని తల్లాడ బిజెపి పార్టీ తరఫున డిమాండ్ చేశారు

# తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తి నేని వీరయ్య నీ ఘనంగా సన్మానించిన వికలాంగుల సంఘాలు

వరంగల్ జిల్లా జూన్ 14 (తెలంగాణ పత్రిక) తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ ల సంక్షేమ రాష్ట్ర కార్యాలయం లో ఎన్ పి ఆర్ డి ఇండియా వికలాంగుల సంఘాల ఆధ్వర్యంలో దేశ చరిత్రలో నే మొట్ట మొదటి సారిగా వికలాంగుల కి ఉచితంగా అందించే సహాయ ఉపకరణాలు వైకల్య శాతం నీ బెంచ్ మార్క్ వైకల్యం 40%కి అవకాశం ఇస్తూ జీవో నెంబర్ .89ఇవ్వడం పట్ల వికలాంగుల నీ వికలాంగులు పెండ్లి చేసుకుంటే కళ్యాణ లక్ష్మి తో పాటు అదనంగా మరో లక్ష రూపాయలు ప్రోత్సాహం ఇస్తూ జీవో నెంబర్ . ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నిరంతరం వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న చైర్మన్ ముత్తీ నేని వీరయ్య ని ఈ రోజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చొరవ తో, వారికి వికలాంగుల పట్ల ఉన్న ప్రేమాభిమానాల తో ఇది సాధ్యం అయింది అన్నారు త్వరలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలుతో వికలాంగుల జీవితాలను అభివృద్ధి వైపు నడిపిస్తామని తెలియ జేశారుఈ సందర్భంగా ఎన్ టి ఆర్ డి ఇండియా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు తుడుం రాజేందర్ మాట్లాడుతూ గత 10 ఏండ్లు వికలాంగుల కోసం అనేక ఉద్యమాలు చేసిన ఉద్యమ నాయకుడు వీరయ్య ముత్తీ నేని నే కార్పొరేషన్ చైర్మన్



గా నియమించడం వలన వికలాంగుల సంక్షేమం లో ఈ రోజు దేశంలో నే అగ్రస్థానం లో నిలిచేలా పాలన సాగిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో ఎన్ పీ ఆర్డీ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున్, వరంగల్ జిల్లా అధ్యక్షులు అడ్డ రాజు, వరంగల్ టౌన్ అధ్యక్షులు మత్తుర్తి రమేష్, దుగ్గొండి మండల్ అధ్యక్షులు చింత కుమార స్వామి, నల్లబెల్లి మండల్ ఉపధ్యక్షులు వైనాల శ్రీనివాస్, దామెర మండల్ అధ్యక్షులు జన్ను నర్సయ్య, నాయకులు రాజిరెడ్డి,సుమన్, పాషా, రమాదేవి,దేవిక వివిధ ముఖ్య వికలాంగుల నాయకులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ తోనే పేదల ఇంటి కల సహకారం అవుతుంది ... టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్

నర్సంపేట జూన్ 14 (తెలంగాణ పత్రిక) రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇల్లు లేని పేద ప్రజలకు సొంతింటి కల సహకారం అవుతుందని టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు 10 వార్డు ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు పేద ప్రజల సంక్షేమమే గేయంగా పనిచేసిన ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు ఈ కార్యక్రమంలో 10వ వార్డు నాయకులు,పార్టీ సభ్యులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు



# సేంద్రీయ వ్యవసాయంతో రైతులకు ఎంతో లాభం





**- వ్యవసాయ విస్తరణ అధికారి రాజు**

మునగాల – ప్రతినిధి, జూన్ 14, ( తెలంగాణ పత్రిక)సేంద్రీయ వ్యవసాయంతో రైతులకు ఎంతో లాభం అని మునగాల వ్యవసాయ అధికారి బుంగ రాజు అన్నారు. శనివారం ముకుందాపురం గ్రామంలో సేంద్రీయ వ్యవసాయం పై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహకం అందించి రైతులకు మద్దతుగా నిలుస్తున్నాయన్నారు. సేంద్రీయ వ్యవసాయం వల్ల రైతులకు పెట్టుబడి తగ్గి, లాభం ఎక్కువగా వస్తుందన్నారు. సేంద్రీయ వ్యవసాయం వల్ల వచ్చే పంట తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. భూమిలో రసాయనాలు వాడి భూమి సారవంతంగా లేకుండా పోతుందని, సేంద్రీయ వ్యవసాయం చేయడంవల్ల భూ సారం పెరుగుతుందన్నారు. సేంద్రీయ వ్యవసాయం చేసిన రైతులకు ప్రభుత్వం సర్టిఫిలెంట్ అందించి పంటను అమ్ముకొనే అవకాశం కల్పిస్తుందన్నారు. ఎవరైనా రైతులు సేంద్రీయ వ్యవసాయ చేయాలంటే క్లస్టర్ అధికారులకు తెలియజేసి పేరు నమోదు చేసుకోవాలని. ఈ కార్యక్రమంలో ఏఈఓ రేష్మ, కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు నర్రా శ్రీపాల్ రెడ్డి, అభ్యుదయ రైతులు మొలుగురి గోపి, బండారు వెంకటేశ్వర్లు, రైతులు నర్రా సత్యనారాయణ రెడ్డి, ఇంద్రశేకర్ రెడ్డి, ముస్కుల సైదిరెడ్డి కోటిరెడ్డి, తుమ్మల శ్రీను, దయాకర్ రెడ్డి, వీరారెడ్డి, లాజరు, అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ కు భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, జూన్, 14, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలో సుభాష్ నగర్ లో 11,50,000 రూపాయలతో సీసీ రోడు కు భూమి పూజ చేసిన వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్. జనహితమే ధ్యేయంగా వారి సంక్షేమమే లక్ష్యంగా అడుగులు వేసిన ప్రజా సేవకుడు, అని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి సుభాష్ నగర్ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట చిలక రమేష్, గుర్రం తిరుపతి, సిరిగిగి శ్రీకాత్, పోతారం రాము, పిట్టల గంగాధర్, ఎండి తాజోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



# కల్వర్టు మరమ్మత్తు పనులను పర్యవేక్షిస్తున్న ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్

కామారెడ్డి , జూన్ 14 (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారిపై వర్షాకాలంలో ఇబ్బందికరంగా మారిన డ్రైనేజీ వద్ద మరమ్మత్తు పనులను శనివారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ తో కలిసి పర్యవేక్షించారు. స్టేట్ బ్యాంక్ వద్ద ఉన్న పెద్ద డ్రైనేజీ కల్వర్టు లోపల పూడిక పెరుక పోవడంతో చిన్న వర్షానికి మోకాళ్ల లోతు నీరు నిలిచి ప్రయాణికులకు ఇబ్బందిగా మారుతుంది. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు స్టేట్ బ్యాంక్ వద్ద కల్వర్టు పూడిక తీసే పనులను ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ దగ్గర ఉండి పనులు చేపట్టారు.సుమారు 6 గంట ల పాటు ట్రాక్టర్ తో స్లాబ్ కొంత తొలగించారు. కల్వర్టు లోపల 5అడుగుల మేర పూడిక ఉండటం తో కల్వర్టు కు మధ్యలో, రెండు చివరల , డ్రిల్ చేసి పూడిక తీయడం ప్రారంభించారు. బాన్సువాడ పట్టణంలో ఎస్బిఐ బ్యాంకు వద్ద వర్షం వస్తె చెరువును తలపిస్తుంది.దీనికి శాశ్వత



పరిష్కారం చేయటానికి ప్రయత్నం చేస్తున్నామని ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు తెలిపారు.ఆయన తో పాటు స్థానిక నాయకులు మహమ్మద్ ఎజాజ్,బాబా , రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న పెద్దపల్లి ఏసిపి గజ్జికృష్ణ యాదవ్

పెద్దపల్లి జూన్ 14 (తెలంగాణ పత్రిక) ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ యాదవ్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా బెస్ట్ మోటివేటర్ అవార్డు అందుకున్నారు. పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ యాదవ్ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు రక్తదాతలను ప్రోత్సహించడం, ఆయన గతంలో చేసిన సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సిఫారసు మేరకు రాజ్ భవన్ వర్గాలు ఏసీపీ గజ్జి కృష్ణ యాదవ్ సేవలను గుర్తించి, బెస్ట్ మోటివేటర్ అవార్డుకు ఎంపిక చేశారు. ప్రజలకు విశేష సేవలు అందించిన పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ యాదవ్ శనివారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న



పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్ కు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**- తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త.**

శివంపేట/తెలంగాణ పత్రిక 14శివంపేట మండలం పోతుల బోగూడ గ్రామంలో పందుల శివకుమార్,అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త బాధిత కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సాయం నగదుఅ 5000.వేల అందజేశారు.ఈ కార్యక్రమంలో పత్రాల పెంట గౌడ్, యువ నాయకుడు పత్రాల ప్రశాంత్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, గద్దె శ్రీకాంత్, మెట్టు బాబు, భాను గౌడ్, అంజి గౌడ్, పోచయ్య, కుశం, లక్ష్మణ్, స్వామి గౌడ్, వెంకటేష్, స్వామి మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్లపై డ్రైనేజీ నీరు - ఇబ్బందులు పడుతున్నా ప్రజలు...

**- పారిశుధ్యం ను మెరుగు పరచాలి**
**- సిపిఎం నాయకులు పరిశీలన**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూన్ 14ప్రధాన మురికి కాలువ డ్రైనేజీ నిండి మురికి నీరు రోడ్లపై వచ్చి ప్రజలకు ఇబ్బందులు పెడుతుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా రోడ్లపై పారుతున్న డ్రైనేజీ నీరు, పొంగిపొర్లుతున్న డ్రైనేజీని సిపిఎం ఆధ్వర్యంలో పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్న మరుగుదొడ్ల నీరు ప్రధాన డ్రైనేజీ ద్వారా ప్రధాన మురికి కాలువలో కలిపారని డ్రైనేజీ నిండిపోవడంతో మురికి నీరు రోడ్లపైకి వచ్చి చేరుతుందన్నారు. గత వారం రోజులుగా రోడ్లపై మురికి నీరు ప్రవహిస్తున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అంబేద్కర్ చౌరస్తా కొబ్బరి బొండాల షాపు వద్ద నుండి మురికి నీరు రోడ్డు వెంట శరత్ బాబు హాస్పిటల్ వరకు వెళు తుందని రోడ్డుపై రోడ్డు కిరువైపులా మురికి కాలువల దర్శనమిస్తున్నాయని ఆరోపించారు. అటుగా వచ్చి వెళ్లే పాదాచారులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వాహనాలు వచ్చి వెళ్లే సమయంలో మురికి నీరు పాదాచారులపై పడుతుందని తెలిపారు. వారం రోజులుగా మురికి నీరు రోడ్డుపై ప్రవహిస్తున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు మున్సిపల్ అధికారుల పరిధిలో



పై పట్టణ ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డుపై ప్రవహిస్తున్న మురికి నీరును అరికట్టి డ్రైనేజీని శుభ్రపరిచి రోడ్లపై నీరు ప్రవహించకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, రేమిడాల పరుశు రాములు, అయూబ్, హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు,నాయకులు తేలు కుంట్ల పాపిరెడ్డి, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సేవా భారతి బ్లడ్ డొనేషన్ ట్రస్ట్ వ్యవస్థాపకుని కి సన్మానం

కథలాపూర్ తెలంగాణ పత్రిక జూన్ 14 ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా సేవా భారతి ట్రస్ట్ ను స్థాపించి జగిత్యాల జిల్లా ప్రజలందరికీ ప్రమాదాలు జరిగినప్పుడు మరియు డెలివరీ ఆపరేషన్ సమయంలో వారికి రక్త దాతల ద్వారా అందించడం మరియు రక్త దానాలు ఇచ్చే విధంగా యువతను ప్రోత్సహించడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమాజ సేవకుడు కోడిపెల్లి అనిల్ రెడ్డి అమ్మ చారిటబుల్ ట్రస్టు వారి ఆధ్వర్యంల, జగిత్యాల జిల్లా బ్లడ్ డోనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి మెమోంటోను మరియు ప్రశంస పత్రాన్ని అందించడం జరిగినది



# సైబర్ క్రైమ్ పట్ల ప్రజలు అప్రమత్తతతో వ్యవహరించాలి

**- సైబర్ క్రైమ్ లో అతి ముఖ్యమైనది గోల్డెన్ హావర్.**

సైబర్ క్రైమ్ బాధితులు వెంటనే 1930 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ను సంప్రదించాలి.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదిలాబాద్ జిల్లాలో వారం రోజులలో ఐదు ఫిర్యాదులు నమోదు. ప్రజలకు మరింత నూతనంగా అవగాహన కల్పిస్తూ చైతన్య పరచాలని సూచనరోజురోజుకు ఆధునిక సమాజంలో సైబర్ క్రైమ్ నేరస్తులు నూతన పద్ధతులను ఉపయోగిస్తూ అమాయకులను బురిడీ కొట్టిస్తున్న సమయంలో అవగాహన అప్రమత్తతతోనే వాటిని అరికట్టించవచ్చని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్ తెలియజేశారు. ఈ సందర్భంలో జిల్లా ఎస్పీ ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ, సైబర్ క్రైమ్ గురైన వెంటనే 19 30 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని తెలిపారు. సైబర్ క్రైమ్ బాధితులు డబ్బును పోగొట్టుకున్న ఎడల గోల్డెన్ హావర్ అనగా ఒక గంటలోపు సంప్రదించినట్లయితే ఎక్కువ మొత్తం డబ్బులను బ్యాంకుల నందు హెూల్డ్ చేసి వాటిని తిరిగి అందించే విధంగా కృషి చేయవచ్చని బాధితులు మోసపోయిన యెడల గంటలోపు ఫిర్యాదు చేస్తే మరింత ప్రయోజనం లభిస్తుందని తెలిపారు. సోషల్ మీడియా నందు వేధింపులకు గాని ఏపీకే ఫైల్స్, మొబైల్ హ్యాకింగ్, ఆన్లైన్ గేమ్స్ ఫ్రాడ్, బిజినెస్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్, క్రెడిట్ కార్డు ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్ అంటూ మార్కెట్లో సైబర్ నేరగాళ్లు వివిధ రకాల పద్ధతులను ఉపయోగిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ప్రజలు ఎంత అప్రమత్తతతో ఉంటే అంత జాగ్రత్తగా ఉంటూ తెలియని లింకులను అప్లికేషన్లను వాడకుండా ఉండటం మంచిదని సూచించారు. జిల్లాలో గతవారం ఐదు సైబర్ క్రైమ్ ఫిర్యాదులు అందయని తెలిపారు. వాటిలో కొన్ని వివరాలు పట్టణంలోని మహిళకు క్రెడిట్ కార్డు ద్వారా మహిళ అకౌంట్ నుండి తనకు తెలియకుండానే 15,460 రూపాయలను పోగొట్టుకోవడం జరిగిందని దానిపై సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయడం జరిగింది.ఉట్నూర్ కి చెందిన మెస్రం అశోక్ అనే వ్యక్తి ఆన్లైన్లో టాస్కుల మీద టాస్కులను కేటాయించిన సైబర్ నేరగాడు అధిక డబ్బును ఆశ చూపి తన వద్ద నుండి డబ్బులు లాగే ప్రయత్నం చేశాడని అశోక్ సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదు చేశారు



.ఆదిలాబాద్ పట్టణానికి చెందిన సిహెచ్ శివకుమార్ అనే వ్యక్తి టెలిగ్రామ్ నందు అధిక డబ్బు అత్యాశ చూపి ఆన్లైన్ నందు అధిక లాభాలు వస్తాయని అత్యాశ చూపి అతని వద్ద నుండి దాదాపు 5 లక్షల రూపాయలను తీసుకొని మోసం చేసిన ఘటనలో సైబర్ క్రైమ్ నందు ఫిర్యాదు చేశాడని తెలిపారు.

## హిందూ దేవాలయాల అభివృద్ధికి కృషి..



సత్తుపల్లి, జూన్ 14 (తెలంగాణ పత్రిక)విశ్వ హిందూ మహాసంఘ్ ఏలూరు జిల్లా అధ్యక్షులు రంగు మాధవ చారి అధ్యక్షతన శనివారం ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరు జిల్లా నూజివీడు టౌన్ లో నూజివీడు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీనివాస చార్యులు, జిల్లా ఉపాధ్యక్షులు భట్ట సత్యనారాయణ లతో కొన్ని విషయాలు చర్చించినట్లు విశ్వ హిందూ మహాసంఘ్ దక్షిణ భారత ఇంచార్జ్ మద్దిశెట్టి స్వామి తెలిపారు. త్వరలో మహారాష్ట్ర లోని ఆర్.ఎస్.ఎస్ కార్యాలయానికి విశ్వ హిందూ మహాసంఘ్ జాతీయ అధ్యక్షులు, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ని కలిసి ఆంధ్రప్రదేశ్ లోని హిందూ దేవాలయాల అభివృద్ధికి మెమొరాండం ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రంగు మాధవ చారి, తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ పలగాని శ్రీనివాసరావు గౌడ్, కూరం మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# చైల్డ్ పోర్న్ వీడియోలు చూసినా, సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసినా కఠిన చర్యలు తప్పవు....

**- ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై పోక్సో కేసు కూడా నమోదు చేయబడుతుంది.**

**- ఇలాంటి చర్యలను తెలంగాణ రాష్ట్ర సైబర్ టీం ద్వారా ప్రత్యేక దృష్టి.**

**- ఇచ్చోడా సీఐ బండారి రాజు.**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- జూన్ 14 :- ఆదిలాబాద్ జిల్లాలో చైల్డ్ పోర్న్ వీడియోలు చూసి సోషల్ మీడియాలో షేర్ చేసిన వ్యక్తిపై ఇచ్చోడ, నేరడిగొండ పోలీస్ స్టేషన్ ల 2 కేసులు నమోదు,ఇద్దరి అరెస్ట్, రిమాండ్.ప్రస్తుత ఆధునిక సమాజంలో సెల్ఫోన్ వాడకం ఇంటర్నెట్ వాడకం పెరిగిపోయిన సందర్భంగా యువకులు మంచి మార్గంలో కాకుండా చెడు మార్గంలో పయనిస్తూ వక్ర బుద్ధితో చెడు అలవాట్లను అలవర్చుకుంటున్నారని అందులో భాగంగానే చైల్డ్ పోర్న్ వీడియోలను ఇతరులకు పంపిస్తూ పైశాచిక ఆనందంలో మునిగి తేలుతున్నట్టు యువత సక్రమమైన మార్గంలో పయనించాలని ఇచ్చోడ సీఐ బండారి రాజు తెలిపారు. శనివారం రోజు ఇచ్చోడ సిఐ బండారి రాజు ఒక ప్రకటన విడుదల చేస్తే, ఇటీవలి కాలంలో కొందరు వ్యక్తులు చైల్డ్ పోర్న్ వీడియోలు చూడటం, వాటిని సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడం, వివిధ సోషల్ మీడియా ఖాతాలలో షేర్ చేయడం మరియు ఫార్వార్డ్ చేయడం వంటి చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు.ఇటువంటి చర్యలు చట్టరీత్యా నేరమని, వీటిని ఎంతమాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు.ముఖ్యంగా చైల్డ్ పోర్నోగ్రఫీ చూడటం లేదా గూగుల్‌లో వాటి కోసం వెతకడం వంటి చర్యలను జిల్లా పోలీస్ శాఖ తీవ్రంగా పరిగణిస్తుందని ఆయన స్పష్టం చేశారు. చైల్డ్ పోర్నోగ్రఫీ అనేది ఒక తీవ్రమైన నేరమని, దీనికి పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠినమైన పోక్సో కేసులు చేయబడతాయని హెచ్చరించారు.జిల్లాలో చైల్డ్ పోర్న్ వీడియోలను చూసి, సోషల్ మీడియాలో షేర్ చేసిన వ్యక్తిపై ఇచ్చోడ మరియు నేరడిగొండ పోలీస్ స్టేషన్ లలో 2 కేసులు నమోదు చేయడం జరిగింది. పోర్న్ వీడియోలు చూడటం, వాటిని తయారు చేయడం, పంపిణీ చేయడం మరియు ప్రచారం చేయడం వంటి కార్యకలాపాలు సమాజంలో అసభ్యతను వ్యాప్తి చేయడమే కాకుండా, మహిళలు మరియు పిల్లల గౌరవాన్ని దిగజారుస్తాయి. అంతేకాకుండా, ఇది సైబర్ నేరాల పరిధిలోకి వస్తుంది మరియు సంబంధిత చట్టాల ప్రకారం కఠినమైన శిక్షార్హమైన చర్యలకు దారితీస్తుంది.జిల్లాలో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై సైబర్ క్రైమ్ ద్వారా నిందితులను గుర్తించి, వారిపై తగిన కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. 13 వ తారీకున



సాయంత్రం 6 గంటలకు ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నందు ఒక వ్యక్తి నిందితుడు ఠాకూర్ సూర్య సింగ్ అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించడం జరిగిందని, అదేవిధంగా నేరేడుగొండ పోలీస్ స్టేషన్ నందు కుమారి గ్రామానికి చెందిన పోతగంటి రాకేష్ పై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందని తెలిపారు. ఇతను పిల్లల పై జరుగు అత్యాచార వీడియోలను సోషల్ మీడియా నందు అప్లోడ్ చేసిన కారణంగా అతనిపై హైదరాబాద్ చైల్డ్ టిప్ లైన్ వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని తెలిపారు.ప్రజలందరూ ఇటువంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా యువత సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగించాలి మరియు ఇటువంటి తప్పుదోవ పట్టించే విషయాల పట్ల అప్రమత్తంగా ఉండాలి" అని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల సోషల్ మీడియా వినియోగంపై నిఘా ఉంచాలని, వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఒకవేళ ఎవరైనా ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడినట్లు గుర్తిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీకి...సిద్దిపేటలో పూర్వవైభవం తెద్దాం!



**- వారానికి ఒకసారి సిద్దిపేటకు వస్తా.!**

**- రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 14 (తెలంగాణ పత్రిక):సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామని... వారానికి ఒకసారి సిద్దిపేట ప్రస్తానని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, పరిశ్రమలు, మైనింగ్ శాఖ మంత్రి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి అన్నారు. నూతనంగా నియమితులైన మెదక్ జిల్లా ఇంచార్జీ మంత్రిగా గడ్డం వివేక్ వెంకట స్వామి మొట్టమొదటి సారి శనివారం సిద్దిపేటకు విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని రాజీవ్ రహదారిలో రంగధాంపల్లి సర్కిల్ వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద మంత్రి మాట్లాడుతూ గతంలో తమ తండ్రి ఎంపీగా సేవలు అందించారని... ఇప్పుడు సిద్దిపేట ప్రజలకు సేవలు అందించే అవకాశం లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి తూంకుంట నర్సారెడ్డి, సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జీ పూజల హరికృష్ణ, సిన్సియర్ నాయకులు సాకి ఆనంద్ , దేవులపల్లి యాదగిరి, అత్తుఇమామ్, మీసం మహేందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లుతో పేద కల సహకారం అవుతుంది

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 14 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో శనివారం రోజున సముద్రలింగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజలు చేసి ముగ్గులు పోయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి,రాష్ట్ర బిసి సంక్షేమ అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు హాజరయ్యారుఈ సందర్భంగా మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం తెలంగాణ రాష్ట్రంలో ఇండ్లు లేని నిరుపేదలకు సొంత ఇంటి కల సాకారమైంది, గత 10 సంవత్సరాల నుండి ఇంత వరకు ఇండ్లు నిర్మించిన దాఖలాలు లేవు,గత కాంగ్రెస్ ప్రభుత్వం కీర్తిశేషులు శ్రీమతి ఇందిరాగాంధీ హయాంలో ప్రతి పేదవాడికి కూడు గూడు గుడ్డ కల్పించారు అనంతరం కీర్తిశేషులు వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఇల్లు లేని ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం జరిగింది,మళ్లీ ఇప్పుడు గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంచే గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లను నీడ లేని నిరుపేదలకు దశల వారిగా ఇండ్ల మంజూరు పత్రాలను ఇవ్వడం జరుగుతుందన్నారు, ఈ విషయంలో ఎవరు ఎన్ని తప్పుడు మాటలతో అపోహలకు గురి చేసిన ఎన్ని అసత్య ప్రచారాలు చెప్పినా ఎవరూ నమ్మవద్దని ప్రజలకు మరియు లబ్ధిదారులకు విజ్ఞప్తి చేశారు,ఈ ఇండ్ల నిర్మాణ పనులకు ఉచితంగా ఇసుక ఇవ్వడం, ఆర్థికంగా వెనుకబడిన వారికి మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణ సదుపాయం ఇవ్వడానికి కూడా ప్రభుత్వం ఆలోచన చేస్తుంది,నియోజకవర్గ ఇంచార్జి కే కే మహేందర్ రెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఈరోజు నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ఆర్థికంగా సహాయం అందిస్తు,మహిళా గ్రూపులో లబ్ధిదారుల పేరును చేర్పించి లక్ష రూపాయల లోన్ ఇప్పించుటకు అధికారులు చొరవ తీసుకోవాలని తెలిపారు ఈ సందర్భంగా వారికి మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుచున్నాము,ఎల్లారెడ్డి పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సద్ది లక్ష్మరెడ్డి, కో ఆఫ్ రేట్ డైరెక్టర్ రాగుల అంజిరెడ్డి(గోరంటాల) తోపాటు గ్రామ నాయకులు తమ వంతుగా ఆర్థికంగా సహాయం అందిస్తామని తెలియచేయడం సంతోషం వ్యక్తం చేస్తున్నాను ఈ



కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ శాఖ అధ్యక్షుడు కురెల్లి రామచంద్రం,మాజీ సర్పంచ్ పూజం భూమరాజు,మాజీ ఎంపీటిసి పర్సరాములు,ఎర్ర కిషన్ గౌడ్,వేణు,రమేశ్ నాయక్, యస్ రాజయ్య, సత్తయ్య, టి.తిరుపతిచారి,పాలోజి రాజు,కుడుకల తిరుపతి,సంపత్ చారి,బర్కుటి పెద్ద రాజయ్య, సుదర్శన్, వీరచారి, మహిళా సంఘం సభ్యులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ విజయం కోదాడ ఆధ్వర్యంలో సన్మాన, పంపిణీ కార్యక్రమాలు.




కోదాడ : జూన్ 14 ( తెలంగాణ పత్రిక ప్రతినిది) వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ విజయం కోదాడ వారు నిర్వహించిన కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా డాన్ టు దస్క్ ఇంచార్జ్ అంచూరి శ్రీనివాసరావు, ఐపిసి లక్ష్మీనారాయణ లు పాల్గొని సబ్ రిజిస్టర్ ఆఫీస్ వద్ద సిమెంట్ బెంచీలు, మరియు యద్రవరం శ్రీ బాల ఉగ్ర నరసింహ స్వామి క్షేత్రానికి గరుక స్తంభం, మరియు వాసవి మానో సేవ మానసిక వికలాంగుల ప్రారంభదశ కిట్టు, పేద విద్యార్థులకు నోట్ బుక్స్ ల పంపిణీ, రైతులకు, సైనికులకు ఘన సన్మాన పంపిణీ కార్యక్రమాలను వారి చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ విజయం కోదాడ వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నటువంటి అంచురి శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ లను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే యద్రవరం బాల ఉగ్ర నరసింహ స్వామి దివ్య క్షేత్రానికి గరుక స్తంభను సోమిశెట్టి కనకం జ్ఞాపకార్థకంగా దాతలు అయినటువంటి సోమిశెట్టి వెంకటేశ్వర్లు కు వాసవి క్లబ్ విజయం కోదాడ వారు ధన్యవాదాలు తెలియజేస్తూ ఇలా మరెన్నో కార్యక్రమాలు మీ సహకారంతో క్లబ్ ద్వారా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి. పైడిమర్రి సతీష్, జెడ్ సి. గుండా ప్రవీణ్ కుమార్, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ జల్లా జనార్ధన్ రావు, సెక్రటరీ సోమిశెట్టి సతీష్, కోశాధికారి కనుమర్లపూడి శ్రీహరి, ఆర్మీ జవాన్ నాగరాజు, రైతు సాయి శర్మ, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేసుల పరిష్కారానికి లోక్ దాలత్ చక్కని మార్గం...

కోదాడ : జూన్ 14 ( తెలంగాణ పత్రిక ప్రతినిది) దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ చక్కటి మార్గమని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. శనివారం కోదాడ కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. లోక్ అదాలత్ తో కక్షిదారులకు డబ్బు,సమయం ఆదా అవుతాయి అన్నారు.రాజీ మార్గమే రాజ మార్గమని కక్షలు, పట్టింపులకు పోయి కక్షి దారులు నష్ట పోవద్దని సూచించారు. ఈ సందర్భంగా సివిల్, క్రిమినల్ కేసులతోపాటు రాజీ పడదగిన అన్ని కేసులు పరిష్కారం చేసారు. కోదాడలోని అన్ని కోర్టులలో క్రిమినల్ కేసులు 354, సివిల్ కేసులు 5, నేరం ఒప్పుకున్న కేసులు 45, బ్యాంక్ కేసులు 65 ద్వారా 56 లక్షలు రూపాయలు ,జరిమాన ద్వారా 1లక్ష 90వేల రూపాయలు, ఎస్ టి సి కేసులు 764 ద్వారా 25వేల రూపాయలు వసూలు అయినట్లు తెలిపారు. ఇలా వివిధ రకాల కేసులు మొత్తం1233 కేసులు ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఉయ్యాల



నర్సయ్య, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు కోడూరు వెంకటేశ్వరరావు,యడ్లపల్లి వెంకటేశ్వర్లు, హుస్సేన్, కానుగు మురళి,ఏ పీ పీ సిలివేరు వెంకటేశ్వర్లు, లోక్ అదాలత్ సభ్యులు అర్వపల్లి పవన్ కుమార్, ఆవుల మల్లికార్జున రావు, సామ నవీన్ కుమార్, గంధం కోదండపాణి, న్యాయవాదులు తమ్మినేని హనుమంత రావు, గట్ల నరసింహారావు, ఈదుల కృష్ణయ్య, ఎంవిఎస్ శాస్త్రీ, దావీదు,బెల్లంకొండ గోవర్ధన్, శ్రీదేవి, ఎస్.కె రహీం, హేమలత,మంద వెంకటేశ్వర్లు, రియాజ్, పాషా,నాగుల్ మీరా,వివిధ బ్యాంక్ ల మేనేజర్లు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టులో తప్పిపోయిన బాలుడి అప్పగింత



కొండగట్టులో తప్పిపోయిన బాలుడిని తన తల్లిదండ్రులకు అప్పగించిన జర్నలిస్ట్ నగేష్ . కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి వచ్చిన దుబ్బాకకు చెందిన కుటుంబం వాహన పూజ వద్ద బాలుడిని (3)కింద దింపి మాట్లాడుతుండగా తప్పిపోయాడు. కూల్ డ్రింక్ షాప్ ఎదుట రోదిస్తూ కనపడిన బాలుడిని భక్తులు ఎవరు పట్టించుకోకపోవడంతో వార్త కవరేజ్ కి వెళ్ళిన రిపోర్టర్ నగేష్ బాలుడిని పోలీస్ చెక్పోస్ట్ వర్ధకు తీసుకువెళ్లి మైక్ లో అనౌన్స్మెంట్ చేయించి బాలుడి తల్లిదండ్రులకు అప్పజెప్పాడు. ఆ బాలుడు తల్లిదండ్రులు రిపోర్టర్ నగేష్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## గౌడ కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలి..



హుజూర్ నగర్,జూన్14,(తెలంగాణ పత్రిక) గౌడ కులస్తులు ఐకమత్యంగా ఉంటూ ..అన్ని రంగాల్లో రాణించాలని గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ రామ్మూర్తి అన్నారు. శనివారం హుజూర్నగర్ పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్లో హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ప్రభుత్వ ఉద్యోగం సాధించిన , పదవ తరగతి ,ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన గౌడ విద్యార్థులను గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం వారు మాట్లాడుతూ గౌడ విద్యార్థులు చిన్నతనం నుండే లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ నియోజకవర్గ గౌడ పెద్దలు దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ,కాంపాటి రాధాకృష్ణ , తుమ్మల శ్రీనివాస్ గౌడ్ మొక్కరమేష్ గౌడ్, పెండెం రాంబాబు గౌడ్, వెలుగూరి కిరణ్ గౌడ్, మేకపోతుల శ్రీనివాస్ గౌడ్, మైసయ్య గౌడ్,సత్యనారాయణా గౌడ్, యరగని శ్రీనివాస్ గౌడ్, యరగని సత్యనారాయణ గౌడ్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## కమ్యునిటీ మీడియేషన్ కేంద్రాలతో ఎంతో మేలు...




- హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి,జస్టిస్ సుజయ్ పాల్
- పాల్గొన్న సికింద్రాబాద్ 12వ ఏసీజే న్యాయమూర్తి,మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ షౌకత్ జహాన్ సిద్దిఖీ
- హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎస్.శశిధర్ రెడ్డి




సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్ 14 తెలంగాణ పత్రిక : కుటుంబకలహాలను పరిష్కరించి, వాటిని తిరిగి ఒక్కటి చేసేందు ఏర్పాటైన కమ్యునిటీ మీడియేషన్ కేంద్రాల వల్ల ఎంతో మేలు జరుగుతుందని రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి,జస్టిస్ సుజయ్ పాల్ అన్నారు.సికింద్రాబాద్ సిటీ సివిల్ కోర్టు ఆవరణలోమండల్ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలోనిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జస్టిస్ సుజయ్ పాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జస్టిస్ సుజయ్ పాల్ మాట్లాడుతూ మధ్యప్రదేశ్ లో ఏర్పాటు చేసిన కమ్యునిటీ మీడియేషన్ కేంద్రాల తరహాలోనే నిజామాబాద్,కామారెడ్డిలో సుశిక్షుతులైనవారితో తొలుత ఓ




కేంద్రాన్ని ఏర్పాటు చేయించామని జస్టిస్ తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో 11 కేంద్రాలను ఏర్పాటు చేశామని జస్టిస్ సుజయ్ పాల్ అన్నారు.ఇప్పుడు ఇలాంటి కేంద్రాలు నగర నలుమూలల్లో ఏర్పాటవుతుండడం శుభపరిణామమని జస్టిస్ సుజయ్ పాల్ తెలియజేశారు..అనంతరం సికింద్రాబాద్ సిటీ సివిల్ కోర్టులో పరిష్కారమైన కేసులకు సంబంధించిన బాధితులకు జస్టిస్ సుజయ్ పాల్ ధృవపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎస్.శశిధర్ రెడ్డి, సికింద్రాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి,సికింద్రాబాద్ 12 వ ఏసీజే న్యాయమూర్తి, మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ షౌకత్ జహాన్ సిద్ది

## రహ్మాత్ హుస్సేన్ కు శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్



కరీంనగర్ టౌన్, జూన్ 14(తెలంగాణ పత్రిక)పిసిసి ప్రధాన కార్యదర్శి గా నియమితులైన రహ్మాత్ హుస్సేన్ కు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శుభాంకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడుగా ఉన్న రహ్మాత్ హుస్సేన్ కు పిసిసి లో చోటు దక్కడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నానని భవిష్యత్తులో ఇంకా పార్టీ కోసం పని చేసిన వారందరికీ పదవులు రావాలని కోరుకుంటున్నానని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి తాజ్,శ్రవణ్ నాయక్,మిరాజ్,సుదర్శన్,కీర్తి కుమార్,ఆమీర్,ఇమ్రాన్,సంతోష్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు సమక్షంలో బిజెపి పార్టీలో చేరిక

శివంపేట/తెలంగాణ పత్రిక 14 శివ్వంపేట మండలంలోని పెద్ద గొట్టిముక్కుల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండల అధ్యక్షులు పెద్దపులి రవి, యువ నాయకులు అశోక్ సాదుల, జిల్లా నాయకులు ఎరుకల భిక్షపతి ఆధ్వర్యంలో మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ సమక్షంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు చేతుల మీదుగా కండువా వేసుకుని బిజెపి పార్టీలోకి మామిడి నర్సారెడ్డి , కురుమ నర్సింలు , అయ్యగారి షాదుల్లా , పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండల్ రావు, మాజీ సర్పంచులు కాశ ఆంజనేయులు చారి, బానోత్ గోప్యా నాయక్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ , ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ , సీనియర్ నాయకులు పెద్ద రమేష్ గౌడ్ , నారాయణ రెడ్డి , నర్సాపూర్ కౌన్సిలర్ సంఘసాని సురేష్ , ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గుండం శంకర్ అంజి గౌడ్, జిల్లా ఎస్టి మోర్చా రాములు నాయక్ , మాజీ సర్పంచ్ రాజేందర్ , శివంపేట మండల నాయకులు సుదర్శన్ , వినోద్ శ్రీనివాస్ గౌడ్ , రాజి రెడ్డి సీనియర్ నాయకులు సంజీవులు దుబ్బ శేఖర్ , మండల యువమోర్చా అధ్యక్షులు భాస్కర్ , మండల ఎస్టీ మోర్చా అధ్యక్షులు భాస్కర్ నాయక్ , విట్టల్ సుధాకర్, రత్నాకర్, సికిందర్, నాగరాజు, భీమ్ రావు, రమేష్, ప్రభు, బాల మల్లేష్, శివశంకర్, మల్లేష్, ఓంకార్, వర్షిత్ గౌడ్, నరసయ్య, ప్రవీణ్, గిరీష్ మరియు రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా నాయకులు,వివిధ మండలాల అధ్యక్షులు, వివిధ మోర్చా అధ్యక్షుడు ప్రధాన



కార్యదర్శులు బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## మంత్రి గడ్డం వివేక్ ను సన్మానించిన డిబిఎఫ్ నేత పి.శంకర్



దుబ్బాక ప్రతినిధి, జూన్14(తెలంగాణ పత్రిక):రాష్ట్ర గనుల, ఉపాధి, కార్మిక , పరిశ్రమల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రిని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ ఘనంగా సన్మానించారు. శనివారం తన నియోజకవర్గం చెన్నూరుకు వెళుతున్న క్రమంలో మంత్రి వివేక్ వెంకట స్వామి సిద్దిపేట రంగధాంపల్లి అమరుల స్థూపానికి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా డిబిఎఫ్ నేత శంకర్ మంత్రి వివేక్ వెంకటస్వామిని శాలువతో సన్మానుంచి శుభాకాంక్షలు తెలిపారు. అసంఘటిత రంగ కార్మికుల, దళితుల హక్కులు, చట్టాలు, సంక్షేమ పథకాల అమలుకు కృషి చేయాలని శంకర్ కోరారు. గృహ కార్మికుల సంక్షేమానికి చట్టం చేయాలని కోరారు.

## వాసవి క్లబ్ విజయం కోదాడ ఆధ్వర్యంలో సన్మాన, పంపిణీ కార్యక్రమాలు.

కోదాడ : జూన్ 14 ( తెలంగాణ పత్రిక ప్రతినిది) వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ విజయం కోదాడ వారు నిర్వహించిన కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా డాన్ టు దస్క్ ఇంచార్జ్ అంచూరి శ్రీనివాసరావు, ఐపిసి లక్ష్మీనారాయణ లు పాల్గొని సబ్ రిజిస్టర్ ఆఫీస్ వద్ద సిమెంట్ బెంచీలు, మరియు యర్రవరం శ్రీ బాల ఉగ్ర నరసింహ స్వామి క్షేత్రానికి గరుక స్తంభం, మరియు వాసవి మానో సేవ మానసిక వికలాంగుల ప్రారంభదశ కిట్టు, పేద విద్యార్థులకు నోట్ బుక్స్ ల పంపిణీ, రైతులకు, సైనికులకు ఘన సన్మాన పంపిణీ కార్యక్రమాలను వారి చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ విజయం కోదాడ వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నటువంటి అంచురి శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ లను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే యర్రవరం బాల ఉగ్ర నరసింహ స్వామి దివ్య క్షేత్రానికి గరుక స్తంభంను సోమిశెట్టి కనకం జ్ఞాపకార్థకంగా దాతలు అయినటువంటి సోమిశెట్టి వెంకటేశ్వర్లు కు వాసవి క్లబ్ విజయం




కోదాడ వారు ధన్యవాదాలు తెలియజేస్తూ ఇలా మరెన్నో కార్యక్రమాలు మీ సహకారంతో క్లబ్ ద్వారా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి. పైడిమర్రి సతీష్, జెడ్ సి. గుండా ప్రవీణ్ కుమార్, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ జల్లా జనార్దన్ రావు, సెక్రటరీ సోమిశెట్టి సతీష్, కోశాధికారి కనుమర్లపూడి శ్రీహరి, ఆర్మీ జవాన్ నాగరాజు, రైతు సాయి శర్మ, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డాన్ట్ డస్క్ప్రోగ్రాం.



హుజురాబాద్ జూన్ 14 (తెలంగాణ పత్రిక) వాసవి క్లబ్ జమ్మికుంట వారు డాన్ట్ డస్క్(ఉదయాస్తమాన సేవ) కార్యక్రమం స్థానిక గీతా మందిర్ లో రాధాకృష్ణ కళ్యాణ మండపంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గీతా మందిరం దగ్గర గరుకుస్తంభం వేయడం జరిగింది. రైతుకు సన్మానం చేసి హెడ్ లైట్ ఇవ్వడం జరిగింది. చెప్పులు కుట్టే వారికి సన్మానం చేసి గొడుగు వితరణ చేయడం జరిగింది.సిమెంట్ బెంచీలు మూడు ఒకటి బస్టాండ్ లో సంతోష్ మాత గుడి దగ్గర ఆంజనేయ స్వామి దేవస్థానంలో పై కార్యక్రమాలను దాతల సాయంతో చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా గెల్ల కృష్ణవేణి, ఏల్లంకి లచ్చయ్య ,ఐపిసి తంగళ్ళపల్లి రాజ భాస్కర్,ఆర్ సి అయిత రమాదేవి, జెర్సీ సుద్దాల శ్రీనివాసు, అధ్యక్షుడు అయితు రమేష్, ప్రధానకార్యదర్శి గుడివాడ వెంకట సతీష్, కోశాధికారి రేణికుంట రాజు, జిల్లా బాధ్యులు రావికంటి మధుబాబు, రావికంటి నీలకంఠం,గంప సురేందర్, యాంసాని రమేష్ బాబు, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొనడం జరిగింది.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు

మల్లాపూర్ జూన్ 14 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్మండలంలోని రాఘవపేట గ్రామంలో ఇటీవల ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు చెదలు ప్రవీణ్ మృతిచెందగా బాధిత కుటుంబీకులు బండి గంగ నరసయ్య, అలాగే బోయిని రాజమల్లు క్యాన్సర్ వ్యాధితో మరణించగా ఆమె కుమారుడు బోయిని గణేష్ ని పరామర్శించారు. డాక్టర్ రఘు తో పాటు బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు దేశెట్టి భూమేష్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి దేశెట్టి కిరణ్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి సూది దేవేందర్. దేశెట్టి రాజశేఖర్. ఎద్దుల పురం రాజేందర్. అడప గంగాధర్. జింజూరు శేషు తో పాటు పలువురు పాల్గొన్నారు.



## వాల్గొండ లో విద్యుత్ షాక్ తో జే.ఎల్.ఎం మృతి

మల్లాపూర్ జూన్ 14 2025 (తెలంగాణ పత్రిక)విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘట జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం వాల్గొండ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వాల్గొండ గ్రామంలో జె ఎల్ఎంగా దుంపేట రాజేశం పని చేస్తున్నాడు. ఉదయం తన పనిలో భాగంగా వ్యవసాయ క్షేత్రంలోకి వెళ్లే విద్యుత్ లైన్ ని ఆఫ్ చేసి తన పని నిర్వర్తిస్తుండగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కరెంట్ లైన్ ను ప్రారంభించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనికి సంబంధించి నిజ నిజాలు తెలియవలసి ఉంది. కాగా రాజేశం కోరుట్ల మండలం లోని మోహన్ రావు పేట గ్రామం స్వస్థలం.రాజేశం కు ఒక కుమారుడు కూతురు కలదు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే

చర్ల జూన్ 14(తెలంగాణ పత్రిక)చర్ల మండల పరిధిలో గల రాళ్ళగూడెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రతి ఇంట పేదవాడి కళ నెరవేరే ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు.తగెలమూడి శ్రీదేవికి ఇండ్లు మంజూరైన సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదగా భూమి పూజ చేసి, కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. అనంతరం శ్రీదేవి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకి పట్టు వస్త్రాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

